PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 190 | విజయవాడ, మంగళవారం 11 ఫిబ్రవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 11 February 2025 | Rs

కేరళతోపాటు దక్షిణాదిని విస్మరించారు

- పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్ష సభ్యుల నిలదీత
- గ్రామీణ భారతం నిర్లక్ష్యం : వి శివదాసన్

7

ఆదుకున్న రహానే

- భారీ ఆధిక్యత దిశగా ముంబయి
- హోరాహోరీగా రంజీట్రోఫీ క్వార్టర్‌ఫైనల్స్

8

ఢిల్లీలో వికలాంగుల ధర్నా

పెన్షన్ చట్టబద్ధమైన హక్కు

ఢిల్లీలో ఎన్‌పిఆర్‌డి మహాధర్నాలో నేతలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ రాజధాని హస్తినలో తమ సమస్యలను పరిష్కరించాలని వికలాంగులు గొంతెత్తారు. 'వికలాంగులు గౌరవంగా జీవించడానికి, వారి ప్రాథమిక అవసరాలను తీర్చడానికి కేంద్ర పెన్షన్ వాటాను రూ.5,000కు పెంచాలి. 2021 రాజస్థాన్ చట్టం ప్రకారం పార్లమెంటులో వికలాంగ పెన్షన్‌ను చట్టబద్ధమైన హక్కుగా హామీ ఇచ్చే చట్టాన్ని చేయాలి. 40 శాతం, అంతకంటే ఎక్కువ వైకల్యం వున్న వారందరికీ పెన్షన్ ఇవ్వాలి. ఇతర మినహాయింపు ప్రమాణాలను తొలగించాలి. ప్రతి వికలాంగునికీ అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ చట్టం జాబ్‌కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలి. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో 5 శాతం నిధులు కేటాయించాలి' తదితర డిమాండ్ల సాధన కోసం సోమవారం ఎన్‌పిఆర్‌డి ఆధ్వర్యాన పార్లమెంట్ మార్చ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గిరీష్ కీర్తి, మురళీధరన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ చట్టబద్ధమైన హక్కుగా మార్చాలని డిమాండ్ చేశారు. దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 2.68 కోట్ల మంది వికలాంగులున్నారని కేంద్ర ప్రభుత్వం చెబుతుందని, డబ్ల్యుహెచ్ఓ లెక్కల ప్రకారం 16 శాతం మంది వికలాంగులు ఉన్నారని పేర్కొన్నారు. వికలాంగుల జనాభాను గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. 2012 నుండి పెన్షన్లలో కేంద్రప్రభుత్వం వాటా నెలకు కేవలం రూ.300 చెల్లిస్తుందని, దీనితో వికలాంగులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. నిత్యావసర సరుకుల ధరలు 300 రెట్లు పెంచిన మోడీకి వికలాంగుల పెన్షన్స్ పెంచాలనే ఆలోచన ఎందుకు రావడం లేదన్నారు. ధరల పెరుగుదల సూచీకి పెన్షన్స్ అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం ఇస్తున్న ఇందిరాగాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకాన్ని వికలాంగులందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాజస్థాన్ రాష్ట్రం మాదిరి పెన్షన్ పొందడం వికలాంగుల హక్కుగా కేంద్రప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 2015 డిసెంబర్ 3న ఆర్భాటంగా ప్రధాని మోడీ ప్రారంభించిన సుగమ్య భారత్ అభియాన్ పథకం అమలుకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అసమర్ధత వల్ల 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం, 2017 మెంటల్ హెల్త్ కేర్ యాక్ట్, 2007 ఐక్యరాజ్య సమితి హక్కుల ఒప్పంద పత్రం, నేషనల్ పాలసీ, నేషనల్ ట్రస్ట్ వంటి కీలక చట్టాలు అమలు కావటం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసి వికలాంగులకు అమలవుతున్న రిజర్వేషన్లను రద్దు చేస్తారని తెలిపారు. కేంద్రప్రభుత్వ రంగ సంస్థల్లో మిగతా 7లో

అభ్యంతరాలుంటే, ఇన్నేళ్ల మౌనమేల?

- తమిళనాడు గవర్నర్‌ను ప్రశ్నించిన సుప్రీం కోర్టు
- కేసుపై తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ : తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులపై అభ్యంతరాలు వున్నపుడు ఇంత సుదీర్ఘకాలం ఎందుకు మౌనంగా వున్నారని ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవిని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 'బిల్లులను ఆమోదించకుండా మీరు నిలుపు చేయడానికి గల కారణాలను ప్రభుత్వానికి తెలియజేసివుంటే మీతో ప్రభుత్వం అంగీకరించి వుండేదేమో కదా!' అని జస్టిస్ పార్ధివాలా వ్యాఖ్యానించారు. రోజులు, నెలలు కాదు, ఏకంగా ఏళ్ల తరబడే ఇలా మౌనం పాటించడాన్ని ఆయన ప్రశ్నించారు. తొలుత మౌనం పాటించి, చివరకు పరిశీలన నిమిత్తం రాష్ట్రపతికి పది బిల్లులను నివేదించడంతో ఈ అంశం పరాకాష్టకు చేరుకుంది. ఈ బిల్లులను ఇలా తొక్కిపట్టి వుంచినపుడు గవర్నర్ మనసులో 'కచ్చితంగా ఏదో వుంది' అని జస్టిస్ పార్ధివాలా, గవర్నర్ తరపు వాదనలు వినిపిస్తున్న అటార్నీ జనరల్ వెంకటరమణిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఈ బిల్లుల విషయంలో తనకు అసంతృప్తిని కలిగించిన అంశం గురించి గవర్నర్ ప్రభుత్వానికి తెలియజేయలేదన్నారు. దాదాపు ఒకటి, రెండేళ్లు మాట్లాడకుండా కూర్చుని, అకస్మాత్తుగా రాష్ట్రపతికి నివేదించానని చెప్పారని పార్ధివాలా అన్నారు. రాష్ట్ర యూనివర్శిటీల్లో వైస్ ఛాన్సలర్ల నియామకాలకు సెర్చ్ కమ్ సెలక్షన్ కమిటీ ఏర్పాటుకు సంబంధించి తన అభ్యంతరాలను గవర్నర్ ఇంతకుముందే రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారని వెంకటరమణి చెప్పారు. ఈ కమిటీలో యుజిసి ఛైర్‌పర్సన్ నామినీని కూడా చేర్చాలని గవర్నర్ కోరారు. ఆ వెంటనే వైస్ ఛాన్సలర్ల నియామక ప్రక్రియ నుండి గవర్నర్‌ను తొలగించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం బిల్లులను ఆమోదించింది. అటువంటప్పుడు 2023 నవంబరు 18న ఆ పది బిల్లులను అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమై మళ్లీ ఆమోదించడమనేది కేవలం లాంఛనప్రాయం కాదని మిగతా 7లో

ఇక హార్టికల్చర్...!

వ్యవసాయం తీరుమారుతోంది • ప్రకృతి సాగు పెరుగుతోంది

విజన్2047లో బ్యాంకర్లు భాగస్వాములు కావాలి

ఎస్ఎల్‌బిసి సమావేశంలో చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వ్యవసాయం తీరు మారుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సోమవారం ఉదయం రాష్ట్ర సచివాలయంలో స్టేట్ లెవల్ బ్యాంకర్ల కమిటీ(ఎస్ఎల్‌బిసి) సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ అగ్రికల్చర్ స్థానంలో హార్టి కల్చర్ (ఉద్యానవన పంటల సాగు) వస్తోందని చెప్పారు. ఆర్థికంగా బలోపేతానికి తోడ్పడే వాణిజ్య పంటలను సాగు చేసే రైతులకూ సాయపడాలన్నారు. ప్రజల అలవాట్లు మారుతుండటంతో ప్రకృతి సాగు కూడా పెరగుతోందని అన్నారు. ఈ మార్పులను బ్యాంకర్లు గుర్తించి, విస్తృతంగా సహకరించాలని సూచించారు. 'బ్యాంకర్లు అంటే రుణాలు ఇవ్వడమే కాదు. సాగులో కొత్త విధానాలు ప్రోత్సహించేలా రైతులకు సహకరించాలి.' అని చెప్పారు. తద్వారా స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధనలో భాగస్వాములు కావాలని బ్యాంకర్లను కోరారు. 15 శాతం వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఎక్కువ వృద్ధి సాధించే అవకాశం ఉందని, దీనికి బ్యాంకుల నుంచి మద్దతు కావాలన్నారు. ప్రకృతి వ్యవసాయానికి మద్దతుగా నిలవాలని కోరారు. రైతులకు 15 నిముషాల్లోనే రుణం ఇచ్చేలా చూడాలన్నారు. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ ద్వారా పంటలకు గిట్టుబాటు ధర తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పంజాబ్ లాంటి రాష్ట్రాల్లో విపరీతంగా పురుగు మందులు వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకృతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలమని అన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యల మాటే వినిపించకూడదని చెప్పారు. చనిపోయిన తరువాత పరిహారం ఇచ్చే కంటే ఆత్మహత్యల నివారణకు ఏం చేయాలన్న దానిపై మేధోమథనం జరగాలన్నారు. 'ఒక కుటుంబం, ఒక పారిశ్రామికవేత్త' అనే లక్ష్యం సాకారం కావాలంటే చిరు వ్యాపారులకు రుణాలు సులభతరం కావాలని చెప్పారు. గత ప్రభుత్వంలో వేర్వేరు శాఖల్లో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ జరుపుతోందని, ఈ విచారణకు బ్యాంకులు సహకరించాలని సూచించారు. పిఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందించాలనే లక్ష్యం విధించుకున్నామని రెండు కిలోవాట్ల వరకూ ఎస్సి, ఎస్‌టిలకు ఉచితంగా సోలార్ పరికరాలు అందిస్తామని చెప్పారు.

ఎస్ఎల్‌బిసి సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

కౌలు రైతులకు రుణాలు : అచ్చెన్నాయుడు

కౌలు రైతులకు రుణాలు అందించడంలో గత ఏడాదితో పోలిస్తే మెరుగ్గా ఉందని, కొంత భూమిలో యజమానులకు రుణాలు ఇచ్చినందున మిగతా భూమికి కౌలు రైతులకు రుణం ఇవ్వడం సాధ్యం కాదని బ్యాంకర్లు నిరాకరిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వారికీ రుణాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి బ్యాంకర్లు సహకరించాలని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. ఎంఎస్ఎంఈ రంగంలో రుణాల కల్పనకు నూతన విధానాన్ని బ్యాంకులు అనుసరించాలని, ఔత్సాహికులకు తగిన తోడ్పాటును అందించాలని ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మిగతా 7లో

పిడిఎఫ్ ప్రజలపక్షం

కెఎస్ లక్ష్మణరావును గెలిపించండి

- సభలో వక్తల పిలుపు
- నామినేషన్ దాఖలు సందర్భంగా గుంటూరులో భారీ ర్యాలీ

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా, ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి ఈ నెల 27న జరగనున్న శాసన మండలి ఎన్నికలకు పిడిఎఫ్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నామినేషన్ సందర్భంగా స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన సభకు యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజా సమస్యలపై మండలిలో పోరాడే పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు విజయం చారిత్రక అవసరమని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత 14 ఏళ్ల కాలంలో 18 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలు పనిచేశారని, ఎక్కడా ఎవరిపైనా ఎటువంటి అవినీతి ఆరోపణలూ రాలేదన్నారు. నిజాయితీగా ప్రజల తరపున పోరాడడమే దృష్టి సారించారని తెలిపారు. 2007 నుంచి ఇప్పటివరకు ఎంతోమంది ముఖ్యమంత్రులు పనిచేశారని, ప్రజలకు మేలు చేస్తే అభినందించామని, మిగతా 7లో

నామినేషన్ వేయడానికి ర్యాలీగా వెళ్తున్న ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల, ప్రజాసంఘాల నాయకులు

24 నుంచి అసెంబ్లీ

- నోటిఫికేషన్ జారీచేసిన గవర్నర్

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు 24వ తేది నుండి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఈ మేరకు గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేశారు. ఉదయం 10 గంటలకు శాసనసభ, శాసనమండలి ఉమ్మడి భేటీ ప్రారంభమవుతుందని ప్రకటించారు. 16వ శాసనసభలో భాగంగా మూడో శాసనసభ సమావేశాలు, 47వ శాసనమండలి సమావేశాలు ప్రారంభం కానున్నట్లు గవర్నర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా తొలి రోజు ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారు. ఆ తరువాత రోజు గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం, చర్చలు ఉంటాయి. 24వ తేదీనే శాసనసభ, శాసనమండలి వ్యవహారాల కమిటీలు భేటీ అయి ఎన్ని రోజులు సమావేశాలు నిర్వహించాలి, ఏయే అంశాలపై చర్చించాలన్న కోణంలో నిర్ణయాలు తీసుకుంటారు.

ఏజెన్సీ బంద్‌కు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

1/70 చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండు చేస్తూ నేడు, రేపు జరుగుతున్న ఏజెన్సీ బంద్‌కు సిపిఎం మద్దతు తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 1/70 చట్టాన్ని సవరించాలన్న స్పీకర్ వ్యాఖ్యలపై గిరిజనుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు తన వైఖరిని స్పష్టం చేయకపోవడం వల్ల వారిలో ఆందోళన ఇంకా పెరుగుతోందని తెలిపారు. ఆదివాసీ భూములకు రక్షణ కల్పించే ఈ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండు చేశారు. బంద్‌ను భగ్నం చేయడానికి పోలీసులు నోటీసు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రశాంతంగా సాగే బంద్‌ను శాంతిభద్రతల సమస్యగా మార్చవద్దని, వెంటనే నోటీసులు ఉపసంహరించుకుని, బంద్ శాంతియుతంగా జరిపేందుకు సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతం రాజ్యాంగంలోని 5వ షెడ్యూలు కిందకు వస్తుందని, దీన్ని ధిక్కరించే అధికారం ప్రభుత్వానికీ లేదని తెలిపారు. ఇప్పటికే టూరిజం అభివృద్ధి పేరుతో పలు ఉల్లంఘనలు జరుగుతున్నాయని, వీటిని వెంటనే అరికట్టాలని కోరారు. ఇప్పుడు 1/70 చట్టం సవరిస్తే గిరిజనులకు భూమి దక్కకుండా పోతుందని, ఏజెన్సీలో లభించే సహజ వనరులను బడా కార్పొరేట్లకు కట్టబెట్టడానికి కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఎప్పటి నుండో పలు పథకాలు వేస్తోందని తెలిపారు. 1/70 చట్టాన్ని సవరించే ప్రయత్నాన్ని ప్రజాతంత్రవాదులు, మేధావులు అడ్డుకుని గిరిజనులకు అండగా నిలవాలని, బంద్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

నేడు, రేపు మన్యం బంద్

- 1/70 సహా గిరిజన చట్టాల జోలికొస్తే సహించేది లేదని హెచ్చరిక

2

స్టీల్, అల్యూమినియంపై ట్రంప్ గురి

- దిగుమతులపై 25 శాతం సుంకాలు విధింపు

న్యూఢిల్లీ: అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ పలు లోహాల దిగుమతులపై భారీగా సుంకం విధించారు. అమెరికాలోకి దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియంపై 25 శాతం సుంకాన్ని విధించాలని నిర్ణయించారు. ఆదివారం న్యూ ఓర్లీన్స్‌లోని ఎయిర్ ఫోర్స్ వన్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ సుంకాల పెంపు ప్రపంచంలోని అన్ని దేశాలకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. మంగళవారం నాటికి పరస్పర సుంకాలను ప్రకటిస్తామని.. ఆ తర్వాత అవి వెంటనే అమల్లోకి వస్తాయని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన కొన్ని రోజులకే, డోనాల్డ్ ట్రంప్, అమెరికాతో వ్యాపారం చేసే దేశాలతో ద్వైపాక్షిక ఒప్పందాలను సమీక్షిస్తానని తెలిపారు. అమెరికా విధానాలకు సహకరించని దేశాల దిగుమతులపై సుంకాలు పెంచుతానని స్పష్టం చేశారు. ఇటీవలే చైనా, కెనడా, మెక్సికో నుంచి వచ్చే దిగుమతులపై సుంకాలు పెంచి వేటు వేశారు.

ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కూడా ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై సుంకాలను విధించారు. అయితే.. కెనడా, మెక్సికో, బ్రెజిల్ సహా పలు వాణిజ్య భాగస్వామ్యలకు దీనినుంచి మినహాయింపు ఇచ్చారు. కాగా.. ప్రస్తుతం అమెరికా ఉక్కు దిగుమతుల్లో కెనడా, మెక్సికో, బ్రెజిల్ దేశాలు కీలక వాటా కలిగి ఉన్నాయి. 2024లోని మొదటి 11 నెలల్లో మొత్తం అల్యూమినియం దిగుమతుల్లో 79 శాతం కెనడా నుంచే వచ్చినవే కావడంతో ఆ దేశ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం పడనుంది. ట్రంప్ టారీఫ్ దూకుడు ప్రపంచ వ్యాపార సామ్రాజ్యాన్ని తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ట్రంప్ చర్యల పట్ల అనేక దేశాలు లోలోన మండిపడుతున్నాయి. తాజాగా లోహాల సుంకాలపై పలు ప్రధాన దేశాలు ప్రతీకార దాడికి దిగొచ్చని నిపుణులు భావిస్తున్నారు. అదే జరిగితే టారీఫ్ వాణిజ్య యుద్ధం మరింత ముదరనుంది. కాగా.. అమెరికా ఉక్కు దిగుమతులపై సుంకాల విధింపు భారత పరిశ్రమపై పెద్ద ప్రభావం చూపబోదని కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్ తెలిపారు.

సచివాలయంలో డ్రైవర్ రహిత వాహనం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు డ్రైవర్ రహిత వాహనం పరుగులు తీసింది. సందర్శకుల సౌకర్యార్థం ఈ తరహా వాహనాలను సచివాలయంలో వినియోగించాలని ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో ప్రయోగాత్మకంగా దీనిని సచివాలయానికి తీసుకువచ్చారు. సచివాలయం ప్రధాన గేటు నుంచి లోపలనున్న పలు భవనాలకు సందర్శకులు, ఉద్యోగులను తీసుకువెళ్లేందుకు ఈ తరహా వాహనాలను వినియోగించాలని భావిస్తున్నారు. గతంలోనే ఇందుకుగాను బ్యాటరీ వాహనాలను కొనుగోలు చేయగా, అందులో అనేక వాహనాలు ఇప్పుడు తుప్పుపట్టి మూలకు చేరుకున్నాయి. ఈ తరుణంలోనే కొత్త వాహనాలపై సిఆర్‌డిఎ దృష్టి సారించింది. డ్రైవర్ లేకుండానే ప్రత్యేక కంప్యూటర్ పరిజ్ఞానంతో నడిచే వాహనాలను సమీకరించాలని భావిస్తున్నారు. త్వరలోనే ఈ వాహనాల కొనుగోలుపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

సామాజిక బాధ్యత పేరుతో రూ.1000 కోట్లకు టోకరా

- సిఎస్ఆర్ ఇనీషియేటివ్ పేరుతో మోసం
- ప్రమోషన్ కార్యక్రమాలకు కేంద్ర మంత్రి, బిజెపి నేతలు హాజరు
- కేరళను కుదిపేస్తున్న వందల కేసులు, వేల ఫిర్యాదులు

తిరువనంతపురం : కార్పొరేట్ సామాజిక బాధ్యతా (సిఎస్ఆర్) ఇనీషియేటివ్ పేరుతో జరిగిన కుంభకోణం కేరళను కుదిపేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 200కు పైగా కేసులు నమోదయ్యాయి. వేలాదిగా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఈ కుంభకోణంలో వెయ్యి కోట్లకు పైగా అవినీతి జరిగిందని అంచనా వేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తోడ్పాటుతో చేపట్టే సిఎస్ఆర్ ఇనీషియేటివ్ ముసుగులో ద్విచక్ర వాహనాలు, ల్యాప్‌టాప్‌లు, గృహోపకరణాలు వంటివి రాయితీ ధరకు అందిస్తామనే హామీలతో బాధితులను లక్ష్యంగా చేసుకున్నారు. ఇడుక్కికి చెందిన 26ఏళ్ల ఆనందు కృష్ణన్ ఈ కుంభకోణానికి సూత్రధారిగా భావిస్తున్నారు. ఈ మోసం, అవినీతికి విస్తృతమైన పకడ్బందీ నెట్‌వర్క్ రూపొందించాడు. మార్కెట్ ధరలో సగానికే తాను ఈ ఉత్పత్తులను కొంటానని, మిగిలిన ఖర్చు సిఎస్ఆర్ నిధుల నుండి చెల్లిస్తామని చెబుతూ ఆనందు, బాధితులను ఆకర్షించాడు. తొలుత కొంతమంది బాధితులకు ఉత్పత్తులు కూడా ఇచ్చాడు. దాంతో ఈ పథకం పట్ల ప్రజల్లో విశ్వస నీయత పెరిగింది. ఈ ఆపరేషన్‌ను విస్తరిస్తున్న కొద్దీ, ఉత్పత్తులను డెలివరీ చేయడంలో జాప్యం జరుగుతూ వచ్చింది. చివరకు బాధితులకు మొండిచేయి చూపారు.

ఆనందు కృష్ణన్‌ను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

బిజెపి నేతల హస్తం?

ఈ కుంభకోణంలో రాజకీయ కోణాలు కూడా బయటపడడంతో ఆందోళన మరింత పెరిగింది. ముఖ్యంగా బిజెపికి చెందిన వారి హస్తం ఇందులో వుందని అనుమానిస్తున్నారు. మోసపూరితమైన ఈ పథకాన్ని ప్రమోట్ చేయడంలో పలువురు బిజెపి నేతలు కీలక పాత్ర పోషించడంతో ఈ పథకానికి ఒక చట్టబద్ధత వచ్చింది. ఎర్నాకులం మెరైన్ డ్రైవ్‌లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి శోభా కరందలాజె, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణన్ హాజరయ్యారు. సొసైటీ ఫర్ ఇంటిగ్రేటెడ్ గ్రోత్ ఆఫ్ ది నేషన్ (సైన్) సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం, పైగా బిజెపి నేతలు పెద్దగా పాల్గొనడం, సామాజిక మాధ్యమాల్లో ఫొటోలు వైరల్ కావడంతో ఇదొక అధికార కార్యక్రమమని, ప్రభుత్వమే చేపట్టిందనే తప్పుడు భావన ప్రజల్లోకి వెళ్లింది. దీనికి తోడు ప్రధానితో ఆనందు కృష్ణన్ ఫొటోలు కూడా వైరల్ అయ్యాయి. సీడ్ (సోషల్ ఎడ్యుకేషన్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ సొసైటీ) మిగతా 7లో

నేడు, రేపు మన్యం బంద్

1/70 సహా గిరిజన చట్టాల జోలికొస్తే సహించేది లేదని హెచ్చరిక

ప్రజాశక్తి- పాడేరు/పాడేరు టౌన్ (అల్లూరి జిల్లా)

గత నెల 27న విశాఖలో జరిగిన పర్యాటక పెట్టుబడిదారుల సదస్సులో శాసనసభ స్పీకర్ సిహెచ్.అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై మన్యం రగులుతోంది. ఏజెన్సీలో పర్యాటకాభివృద్ధికి 1/70 చట్టంలో సడలింపులు చేయాలన్న సభాపతి మాటలపై గిరిజనం భగ్గుమంటున్నారు. ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండిస్తూ ఈ నెల 11, 12 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్‌కు అఖిలపక్ష ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపునకు ఏజెన్సీ అంతటా విశేష స్పందన లభిస్తోంది. ఆదివాసీ గిరిజన సంఘం బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఇప్పటికే గిరిజన గూడేల్లో విస్తృత ప్రచారం చేపట్టింది. స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్-2047లో భాగంగా టూరిజం పాలసీని ముందుకుతెచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ప్రకృతి సిద్ధమైన ఏజెన్సీలోని పర్యాటక ప్రాంతాలను ప్రయివేటుకు అప్పగించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో ఇటీవల విశాఖలో పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు జరిగింది. ఇప్పటికే 1/70 సహా ఇతర గిరిజన చట్టాల ఉల్లంఘనలు జరుగుతున్నాయి. పాలకుల విధానాల ఫలితంగా గిరిజన సలహా మండలి (టిఎసి), పీసా చట్టం వంటి గిరిజన రక్షణ కవచాలు ఒక్కొక్కటీ నిర్వీర్య దిశగా వెళుతున్నాయి. ఆదివాసీ ప్రాంతంలో గిరిజనులకు శత శాతం ఉద్యోగ రిజర్వేషన్‌ను కల్పించే జిఒ 3 రద్దుతో అనేక మంది గిరిజనేతర ఉద్యోగులు ఏజెన్సీకి రావడంతో ఇక్కడి గిరిజన యువతకు ఉద్యోగాలు లేకుండాపోయాయి. ఈ విషయమై ఆదివాసీల్లో అసంతృప్తి నెలకొంది. ఈ క్రమంలో ఆదివాసీల హక్కులు, చట్టాల రక్షణకు కొన్నాళ్లుగా ఆందోళనలు, నిరసనలు జరుగుతున్నాయి. ఈ తరుణంలో అయ్యన్న వ్యాఖ్యలు అగ్నికి ఆజ్యం పోసేలా ఉన్నాయి. మరోవైపు

బంద్ జయప్రదానికి అరకులోయలో బైకు ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీ నేతలు

ప్రభుత్వం ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల కోసం ప్రయివేటు కంపెనీలకు అనుమతులు జారీ చేసిన వైనం పుండు మీద కారం చల్లినట్టు అయింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఎప్పటి నుంచో అదానీ వంటివారికి అడవిని అప్పగించాలని చూస్తోంది. ఆ ప్రయత్నాన్ని అయ్యన్న వ్యాఖ్యలు మరింత బలపరుస్తున్నాయి. 'మన్యం బంద్‌తో ప్రభుత్వానికి బలమైన హెచ్చరిక పంపనున్నాం' అని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర పేర్కొన్నారు. '1/70 చట్టంపై స్పీకర్ వ్యాఖ్యల పట్ల ప్రభుత్వం స్పందించి, స్పష్టమైన వైఖరిని ప్రకటించాలి' అని సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స డిమాండ్ చేశారు.

బంద్ జయప్రదానికి విస్తృత ప్రచారం

బంద్ ప్రచారం వారపు సంతల్లో, గిరిజన పల్లెల్లో కొన్ని రోజులుగా ఉధృతంగా సాగుతోంది. అందరి నుంచీ స్పందన దక్కుతోంది. ఈ క్రమంలోనే ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అరకులోయలోని డిగ్రీ కళాశాల నుండి అరకు వరకు అఖిలపక్ష ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సోమవారం బైకు ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ తదితరులు మాట్లాడారు. పాడేరు, రంపచోడవరం డివిజన్లలోని అన్ని మండలాల్లో ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు సాగాయి. పార్వతీపురం మన్యం జిల్లాలోనూ, ఏలూరు జిల్లా బుట్టాయగూడెం, కుక్కునూరు, వేలేడుపాడు, జీలుగుమల్లి, పోలవరం మండలాల్లోనూ బంద్ ప్రచారం హోరెత్తింది.

కాకినాడ సీ పోర్టు వాటాల బదిలీలో విక్రాంత్ రెడ్డిది కీలక పాత్ర

- కౌంటర్ పిటిషన్ దాఖలు చేసిన సిఐడి

ప్రజాశక్తి-అమరావతి

కాకినాడ సీ పోర్టు వాటాల బదిలీ వ్యవహారంలో వైవి విక్రాంత్ రెడ్డి కీలకపాత్ర పోషించారంటూ సిఐడి డిఎస్‌పి హైకోర్టులో కౌంటర్ పిటిషన్ దాఖలు చేశారు. వాటాలను అరబిందో రియాలిటీ అండ్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్‌కు బదిలీ చేయించేందుకు బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. కంపెనీ విలువను తగ్గించి చూపడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. 2020లో కాకినాడ సీ పోర్టుతో పాటు కాకినాడ సెజ్లకు సంబంధించిన వాటాలపై హక్కులను వదులుకోవాలని పోర్ట్ ప్రమోటర్ కెవి రావును తన ఇంటికి పిలిచి విక్రాంత్ బెదిరించారని చెప్పారు. ఫలితంగా కెవి రావుకు చెందిన కాకినాడ సీ పోర్టుకు రూ.3,666 కోట్లు, కాకినాడ సెజ్‌కు కూడా నష్టం చేకూర్చేలా చేశారన్నారు. తనను బెదిరించి కాకినాడ డీప్ వాటర్ పోర్టులో వాటాలను అరబిందో సంస్థ కొనుగోలు చేసిందంటూ పోర్టు ప్రమోటర్ కెవి రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐడి నమోదు చేసింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ విక్రాంత్‌రెడ్డి వేసిన పిటిషన్‌లో సిఐడి కౌంటర్ వేసింది.

ధీరజ్‌సింగ్ ఠాకూర్ దంపతులకు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేస్తున్న అదనపు ఇఒ

శ్రీవారి సేవలో ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారిని ఎపి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ సోమవారం దర్శించుకున్నారు. ఆలయం వద్ద టిటిడి అదనపు ఇఒ సి.హెచ్.వెంకయ్య చౌదరి ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపం వద్ద శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అదనపు ఇఒ అందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి డిఎల్‌ఒ వరప్రసాదరావు, డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ పాల్గొన్నారు.

తిరుపతి కలెక్టరేట్‌కు సమీపంలో దామినేడు వద్ద కోర్టు భవనం కోసం రెవెన్యూ అధికారులతో కలిసి స్థలాన్ని జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ పరిశీలించారు. చిత్తూరు ఉమ్మడి జిల్లా పోర్ట్‌ఫోలియో అడ్మినిస్ట్రేషన్ హైకోర్టు జడ్జి బి.కృష్ణమోహన్, జెసి శుభం బన్సల్, ఆర్‌డిఒ రామ్మోహన్ ఆయన వెంట ఉన్నారు.

మద్యం ధరలు పెంపు

- రూ.99 బాటిళ్లకు మినహాయింపు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మద్యం ధరలను 15 శాతం పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్సైజ్‌శాఖ ముఖ్యకార్యదర్శి ముకేష్ కుమార్ మీనా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెంచిన ధరలు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ఇండియన్ మేడ్ ఫారెన్ లిక్కర్, ఫారెన్ లిక్కర్, బీరు, వైన్, తాగడానికి సిద్ధంగా ఉన్న రకాలకు సంబంధించి ఇష్యూ ధరపై అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ (ఎఆర్‌ఇటి)పై అదనంగా 15 శాతం విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇండియన్ మేడ్ ఫారెన్ లిక్కర్‌కు, ఫారెన్ లిక్కర్ (స్పిరిట్), బీర్లపై, పరిమాణాన్ని బట్టి వివిధ శ్లాబ్‌లలో పన్నుల వివరాలను ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం రూ.99 క్వార్టర్ మద్యం మినహా మిగిలిన అన్ని మద్యం బాటిళ్లపై ధర పెరగనుంది.

ధర పెంపు రూ.10 : కమిషనర్

పెంచిన పన్నుల ప్రకారం పరిమాణంతో సంబంధం లేకుండా బాటిల్‌పై ధర రూ.10 పెరుగుతుందని ఎక్సైజ్‌శాఖ కమిషనర్ నిషాంత్ కుమార్ తెలిపారు. బాటిల్‌పై రూ.15 నుంచి రూ.20 వరకూ ధర పెరుగుతుందని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తాజా ధరల వివరాలు అన్ని షాపుల్లో ప్రదర్శించాలని ఆదేశించినట్లు చెప్పారు.

బ్యారక్స్‌లోకి చైతన్యరెడ్డి వచ్చాడా?

- మాజీ ఎమ్మెల్సీ రవిని ప్రశ్నించిన విచారణాధికారి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్ దస్తగిరికి బెదిరింపులపై సోమవారం టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి)ని ఆన్‌లైన్ ద్వారా విచారణ అధికారి రాహుల్ శ్రీరామ్ ప్రశ్నించారు. గతంలో కడప జైలులో దస్తగిరి, బిటెక్ రవి ఎదురెదురు బ్యారక్స్‌లో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే బిటెక్ రవిని విచారించారు. దస్తగిరి ఉన్న బ్యారక్స్‌లోకి చైతన్యరెడ్డి వెళ్లాడా? లేదా? అని ప్రశ్నించారు. దస్తగిరి బ్యారక్స్‌కు చైతన్యరెడ్డి వెళ్లడం తాను చూశానని సదరు అధికారికి రవి తెలిపినట్లు సమాచారం. చైతన్యరెడ్డి రావడంపై ఆ రోజు జైలు సిబ్బందిని ప్రశ్నించానన్నారు. ఇప్పటికే ఈ కేసులో చైతన్యరెడ్డి, జైలు సూపరింటెండెంట్ ప్రకాశ్, జైలు సిబ్బందిని ప్రశ్నించారు. దీనిపై పూర్తి నివేదికను త్వరలో ప్రభుత్వానికి విచారణాధికారి అందజేయనున్నట్లు సమాచారం.

పుస్తక ప్రదర్శనపై దాడిచేసిన మతోన్మాదులపై కేసు నమోదు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

పుస్తక ప్రదర్శనపై దాడికి పాల్పడిన మతోన్మాదులు కిరణ్‌కుమార్, సురేష్‌నాయక్, రమేష్‌బాబు, మరో పది మందిపై జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అలిపిరి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. పట్టణంలోని మేధావులు, ప్రజాసంఘాల నాయకులు సోమవారం ఎస్‌పిని కలిసి పుస్తక ప్రదర్శనపై జరిగిన దాడుల గురించి ఫిర్యాదు చేశారు. సంబంధిత వీడియోలను ఎస్‌పి పరిశీలించారు. సున్నితమైన ఇలాంటి ఘటనలను సహించబోమని, అప్పటికప్పుడే తిరుపతి ఈస్ట్ డిఎస్‌పికి కేసు నమోదు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. బాధితులైన విశాలాంధ్ర బుక్‌హౌస్ నిర్వాహకులు సి శంకరయ్యను ఎస్‌ఐ నాగార్జునరెడ్డి విచారించి కేసు నమోదు చేశారు. సమస్యపై వెంటనే స్పందించి చొరవ తీసుకుని కేసు నమోదు చేసిన ఎస్‌పికి ఐక్యవేదిక నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

'పుస్తకాన్ని బతికించుకుందాం... ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం' అని మంగళవారం జరగనున్న ప్రదర్శనలో ప్రజలు భాగస్వామ్యం కావాలని ఐక్యవేదిక నాయకులు పి అంజయ్య, రాఘవ, వాకా ప్రసాద్, పరమేశ్వర్, ఒ వెంకటరమణ, అజీమ్‌బాష, రామానాయుడు, వందవాసి నాగరాజు, విశ్వనాథం, హరీష్, సాయిలక్ష్మి, హేమలత, జయంతి, కె వెంకటాద్రి కోరారు.

స్టీల్‌ప్లాంట్‌ను పూర్తి సామర్థ్యంతో నడపాలి

- ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి పూర్తి సామర్థ్యంతో ప్రభుత్వం నడపాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు ఎన్.రామారావు, డిసిహెచ్.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1460వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ... ప్లాంట్‌ను లాభాల బాటలో నడిపేందుకు ప్రతి కార్మికుడూ చిత్తశుద్ధితో పనిచేస్తున్నప్పటికీ యాజమాన్యం, ప్రభుత్వ సహకారం కొరవడుతోందన్నారు. కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడం దారుణమని తెలిపారు. సుదీర్ఘకాలంగా జరుగుతున్న ఉక్కు పరిరక్షణ పోరాటం దేశవ్యాప్తంగా ఎంతో మందిని కదిలించినప్పటికీ మోడీ సర్కారులో చలనం లేకపోవడం శోచనీయమన్నారు. ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

తునిలో బాలుడి కిడ్నాప్ కలకలం

- తొమ్మిది గంటల్లోనే ఛేదించిన పోలీసులు

ప్రజాశక్తి - తుని(కాకినాడ జిల్లా)

కిడ్నాప్‌కు గురైన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

కాకినాడ జిల్లా తునిలో బాలుడి కిడ్నాప్ కలకలం రేపింది. అయితే బాలుడిని తొమ్మిది గంటల్లోనే క్షేమంగా తల్లి దండ్రులకు పోలీసులు అప్ప గించారు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. తుని పట్టణ పోలీస్ స్టేషన్‌లో పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరిరాజు ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. పట్టణంలోని భాష్యం విద్యాసంస్థల్లో తునికి చెందిన దాసెట్టి పరమేష్(7) ఒకటవ తరగతి చదువుతున్నాడు. ఎప్పటిలానే సోమవారం స్కూల్‌కి వెళ్లాడు. ఉదయం 10:30 గంటలకు అపరిచిత వ్యక్తి స్కూలుకి వచ్చి పరమేష్‌కు సిరప్ పట్టాలని ఒకసారి బయటికి పంపించాలని స్కూల్ వాచ్‌మెన్‌కు చెప్పారు. వాచ్‌మెన్ ఈ విషయాన్ని క్లాసు టీచర్ వద్దకు వెళ్లి చెప్పగా, ఆమె ఆరా తీశారు. తాను పరమేష్ బంధువునని, సిరప్ వేయాల్సి ఉందని ఆయన నమ్మబలికాడు. దీంతో టీచర్ పరమేష్‌ను అప్పగించారు. వెంటనే ఆయన బైక్‌పై పరమేష్‌ను ఎక్కించుకుని వెళ్లిపోయాడు. మధ్యాహ్నం 12 గంటలకు బాలుడు తల్లి నిర్మలాదేవి భోజనం తీసుకొని స్కూల్‌కు వచ్చారు. మీ పిల్లవాడిని బంధువులు తీసుకువెళ్లారని ఆమెతో టీచర్ చెప్పారు. వెంటనే బంధువులు, స్నేహితులను ఆమె వాకబు చేశారు. ఎంతకీ ఆచూకీ తెలియకపోవడతో తుని పట్టణ పోలీసులను ఆశ్రయించారు. తుని పట్టణ సిఐ ఎం.గీతావిశ్వనాథ్ వెంటనే ప్రత్యేక టీమ్‌తో గాలింపు చేపట్టారు. సాయంత్రం నాలుగు గంటలకు బాలుడు తండ్రికి కిడ్నాపర్ ఫోన్ చేశాడు. బాలుడు క్షేమంగా ఉన్నాడని, తుని సిఎంఆర్ వద్దకు పంపిస్తామని చెప్పారు. ఆటోలో తుని సిఎంఆర్ వద్ద బాలుడిని వదిలిపెట్టారు. వెంటనే పోలీసులు ఆటోడ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు. డి.పోలవరం వద్ద ఇద్దరు వ్యక్తులు కారులో నుంచి బాలుడిని ఆటోలో ఎక్కించి సిఎంఆర్ సెంటర్ వద్ద దింపాలని, కిరాయి రూ.200 ఇచ్చారని డ్రైవర్ పోలీసులకు తెలిపారు. బాలుడిని తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించామని, కిడ్నాపర్ల కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

సామాన్యుడిపై బలవంతుని పోటీ

- రాజశేఖరం కుటుంబ ఆస్తులు రూ.36.87 కోట్లు
- రాఘవులు కుటుంబ ఆస్తులు రూ.కోటీ 56 లక్షలు

రాజశేఖరం

రాఘవులు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల్లో ప్రధాన పోటీదారులుగా ఉన్న టిడిపి కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ఆర్థికంగా బలవంతుడు కాగా, పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థి డివి.రాఘవులు మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి కావడం విశేషం. ఇరువురు అభ్యర్థులు ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్న ఆస్తులు, అప్పుల వివరాలను పరిశీలిస్తే ఇది స్పష్టంగా తెలుస్తోంది. కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ సందర్భంగా పొందుపరిచిన అఫిడవిట్‌లో తన పేరు, తన భార్య పేరున రూ.36.50 కోట్లు స్థిర, చరాస్తులు ఉన్నట్లు తెలిపారు. వీటిలో రాజశేఖరానికి చరాస్తులు రూ.9,16,145, స్థిరాస్తులు రూ.22.85 కోట్లు. అప్పులు రూ.2,93,34,343గా పేర్కొన్నారు. ఆయన భార్య చరాస్తుల విలువ రూ.28,41,700 కాగా, స్థిరాస్తులు రూ.13.65 కోట్లుగా చూపారు. ఆమె పేరున అప్పులు రూ.కోటీ 25 లక్షలుగా పేర్కొన్నారు.

రాజశేఖరం, ఆయన భార్య పేరున మొత్తం స్థిర, చరాస్తులు రూ.36.87 కోట్లు వరకూ ఉండగా, అప్పులు రూ.4,18,34,343గా అఫిడవిట్‌లో తెలిపారు. పిడిఎఫ్ అభ్యర్థి డివి.రాఘవులు పేరున చరాస్తులు రూ.23.89 లక్షలు, స్థిరాస్తులు రూ.12 లక్షలు ఉన్నాయి. ఆయన భార్య కె.సుధా మానోంటోరి రాణి పేరున చరాస్తులు రూ.30.35 లక్షలు, స్థిరాస్తులు రూ.68 లక్షలు ఉన్నట్లు తెలిపారు, కుమార్తె డి.సుమ పేరున చరాస్తులు రూ.రెండు లక్షలు, స్థిరాస్తులు రూ.40 లక్షలు ఉన్నాయి. మొత్తంగా రాఘవులు కుటుంటానికి రూ.కోటీ 56 లక్షలు వరకూ స్థిర, చరాస్తులు ఉండగా, అప్పులు కుమార్తె పేరున రూ.40 లక్షలు, భార్య పేరున రూ.7.20 లక్షలు ఉన్నట్లు పేర్కొన్నారు. అప్పులుపోనూ రాఘవులు కుటుంబం ఆస్తులు రూ.కోటీ తొమ్మిది లక్షలు ఉన్నాయి. అప్పులుపోనూ పేరాబత్తుల రాజశేఖరం కుటుంబానికి రూ.32 కోట్లుపైగా ఆస్తులు ఉన్నాయి. దీంతో, పట్టభద్రుల ఎన్నికల్లో బడాబాబుపై, సాధారణ మధ్యతరగతి వ్యక్తి పోటీ పడుతున్నారనే చర్చ సర్వత్రా నడుస్తోంది. డివి.రాఘవులు విద్యార్హతలు రెండు ఎంఎలు, బిఇడి. పేరాబత్తుల రాజశేఖరం విద్యార్హతలను అఫిడవిట్‌లో పొందుపరచలేదు.

బుచ్చిరెడ్డిపాలెం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘాల నాయకులు

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

- రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యకాస నిరసన

ప్రజాశక్తి - నెల్లూరు

రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఆయా మండలాల్లో రైతు సంఘం, కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సోమవారం ఆందోళన చేపట్టారు. కోవూరు, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు, విడవలూరు, గుడ్లూరు, టిపి గూడూరు, నెల్లూరు రూరల్ తదితర మండలాల్లోని తహశీలార్ల కార్యాలయాల వద్ద నిరసన చేపట్టి తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం, కోవూరు మండలాల తహశీల్దార్ల కార్యాలయాల వద్ద ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పులి గండ్ల శ్రీరాములు, మూలె వెంగయ్య మాట్లాడారు. మద్దతు ధర రూ.19,720 ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లాలో వరి కోతలు మొదలైనప్పటికీ ఒక్క కొనుగోలు కేంద్రం కూడా ప్రారంభించలేదన్నారు. కలెక్టర్ వెంటనే చొరవ తీసుకొని జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. 22న నగరంలోని ఎబిఎం గ్రౌండ్ నుంచి కలెక్టరేట్ వరకు జరిగే ర్యాలీ, ఆందోళనకు జిల్లాలోని రైతు సంఘాలు, రైతు నాయకులు, రైతులందరూ వేలాదిగా తరలిరావాలని కోరారు. రైతు సంఘం, వ్యకాసం, కౌలు రైతు సంఘాల నాయకులు పాల్గొన్నారు. టిపి గూడూరులో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పుల్లయ్య పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని, మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

చిత్తూరులో నల్ల మందు బాంబు పేలుడు

- రోడ్డు పనుల్లో ఘటన
- అన్న మృతి.. తమ్ముడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

రోడ్డు పనుల్లో భాగంగా బండరాళ్లను పగలగొట్టేందుకు అమర్చిన నల్లమందు బాంబు పేలి ఓ వ్యక్తి మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన చిత్తూరు జిల్లా చిత్తూరు రూరల్ మండలం ఉయ్యాలచింత వద్ద సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... చిత్తూరు- తర్చూరు జాతీయ హై రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఉయ్యాలచింత వద్ద బండరాళ్లను పగలగొట్టేందుకు ఆదివారం రోడ్డు పనులు చేస్తున్న కార్మికులు నల్లమందు బాంబులను అమర్చారు. సోమవారం ఉదయం నల్లగొండ జిల్లా పుదిపట్ల గ్రామానికి చెందిన రోడ్డు పనుల కార్మికులు బండరాయిని తొలగించారు. దీంతో అక్కడే ఉన్న నల్లమందు బాంబు పేలింది. ఈ ఘటనలో నల్గొండ జిల్లా పుదిపట్లకు చెందిన అంజు (45) అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన తమ్ముడు తమ్ముడు యాదగిరి తీవ్రంగా గాయపడ్డారు. తోటి కార్మికులు వెంటనే యాదగిరిని 108 వాహనంలో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో తమిళనాడు రాణిపేట సిఎంసి ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అంజు మృతదేహాన్ని పంచానామా నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థి తల్లిదండ్రులు

మా స్కూల్‌ను తరలించొద్దు

- కలెక్టరేట్ ఎదుట పులిగెడ్డపేట గ్రామస్తుల నిరసన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

మా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను వేరే చోటకు తరలించి విద్యార్థులకు అన్యాయం చేయొద్దని విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం కొల్లాయివలస పంచాయతీ పులిగెడ్డపేట గ్రామస్తులు కోరారు. పాఠశాల తరలింపునకు వ్యతిరేకంగా కలెక్టరేట్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం నిరసన తెలిపారు. తమది మత్స్యకార గ్రామమని, గ్రామంలో 1985 నుంచి ప్రాథమిక పాఠశాల ఉందని తెలిపారు. తమ పాఠశాలను 4.3 కిలోమీటర్ల దూరంలో వున్న కొల్లాయివలస ప్రాథమిక పాఠశాలలో కలపాలని నిర్ణయం తీసుకోవడం అన్యాయమన్నారు. అదే జరిగితే గ్రామంలోని విద్యార్థులంతా చదువుకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో విద్యాభివృద్ధికి కృషి చేసి పాఠశాలను బేసిక్ ప్రైమరీ పాఠశాలగా కొనసాగించాలని కోరారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎం.అప్పయ్యమ్మ, చిట్టమ్మ, అఖిల, పోలమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

భూ ఆధార్ నమోదు నిలిపేయాలి

- ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య (భూ ఆధార్) నమోదును రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిలిపేయాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి సోమవారం ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య (భూ ఆధార్)ను నమోదు చేస్తుందని, భూ ఆధార్ నమోదు చేసుకున్న వారికి మాత్రమే పిఎం కిసాన్ సమ్మాన్ నిధి, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం, పంటల బీమా వంటి రైతు సంక్షేమ పథకాలు వర్తిస్తాయని భ్రమలు కల్పిస్తున్నారని, లేనిపక్షంలో పథకాలు వర్తించవని బెదిరింపులకు ప్రభుత్వం పాల్పడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ ఆధార్ నమోదు ప్రక్రియలో భూమి లేని లక్షలాది మంది కౌలు రైతులకు ఎలాంటి గుర్తింపు ఉండదని, రాష్ట్రంలో 35 లక్షల మంది కౌలు రైతులకు దీంతో ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కావని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న భూ ఆధార్ నమోదు రైతుల కోసమా? కార్పొరేట్ సంస్థల కోసమా? అని ప్రశ్నించారు. భూ ఆధార్ నమోదు పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసం తెచ్చిన రైతు వ్యతిరేక విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో అమలు చేస్తుందన్నారు. తక్షణమే ఈ ప్రక్రియను నిలిపేయాలని, దీని అమలు వల్ల రైతులకు జరిగే లాభ, నష్టాల గురించి అఖిలపక్ష, రైతు సంఘాలతో, రైతుల సమస్యలపై పనిచేస్తున్న వివిధ సంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు.

బిజెపిలో జనసేన విలీనమవుతుందోమో!

- మాజీమంత్రి అంబటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్‌లో కలిపినట్టే జనసేనను బిజెపిలో కలుపుతారా? అని మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. గుంటూరులోని తన నివాసంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ... ప్రజారాజ్యం రూపాంతరం చెంది జనసేన అయిందన్న కేంద్ర మాజీమంత్రి చిరంజీవి మాటలు వింటే ఇలాంటి సంకేతాలే వస్తున్నాయన్నారు. చిరంజీవి రాజకీయాలకు పనికి వచ్చే వ్యక్తి కాదన్నారు. అందువల్లే ఆయన పార్టీని నడపలేక కాంగ్రెస్‌లో విలీనం చేశారని చెప్పారు. తిరుపతి లడ్డూ వివాదంలో చంద్రబాబు చెప్పినవన్నీ అబద్ధాలేనని, తిరుమలలో నెయ్యి కల్తీ జరిగిందనడానికి ఇప్పటికీ ఆధారాలు లేవన్నారు. చంద్రబాబు పాలనలోనే నిబంధనలకు విరుద్ధంగా ఎఆర్ సంస్థ నెయ్యి సరఫరా చేసిందని ఆరోపించారు. లడ్డూ వ్యవహారంలో తాను చేసిన ఆరోపణల నుంచి బయటపడటానికి చంద్రబాబు నానా తంటాలు పడుతున్నారని, ఇందులో భాగంగానే ప్రస్తుతం సిబిఐ పలువురిని అరెస్టు చేసిందన్నారు.

అలా మాట్లాడకుండా ఉండాల్సింది

- చరణ్ నాకు కొడుకు లాంటి వాడు
- అల్లు అరవింద్ వివరణ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

"రామ్‌చరణ్ నాకు కొడుకులాంటివాడు. చరణ్‌తో నాకు మంచి అనుబంధం ఉంది. అతనిపై ఉద్దేశ పూర్వకంగా వ్యాఖ్యలు చేయలేదు... కేవలం పొరపాటున మాట్లాడాను. అలా మాట్లాడకుండా ఉండాల్సిందని తర్వాత అనిపించింది" అని సినీ నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు. తండేల్ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దిల్‌రాజును ఉద్దేశిస్తూ ఆయన చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. "ఆరోజు దిల్‌రాజును వేదికపైకి ఆహ్వానించే క్రమంలో.. ఒక సినిమాను (గేమ్ ఛేంజర్) కిందకు తీసుకెళ్లి, మరొక సినిమాను (సంక్రాంతికి వస్తున్నాం) పైకి తీసుకెళ్లి, ఇన్‌కమ్ ట్యాక్స్ పిలిచి, ఈ వారం రోజుల్లో రకరకాలు చేశాడు" అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకంగా చేయలేదని అరవింద్ చెప్పారు.

మరొక ఇంటర్వ్యూలో... రామ్‌చరణ్ 'చిరుత' యావరేజ్‌గా ఆడింది. తాను నిర్మించిన చరణ్ రెండో సినిమా 'మగధీర' బ్లాక్‌బస్టర్ హిట్టయిందని చెప్పా.. దానికి మెగా అభిమానులు చాలా బాధపడ్డారు. నన్ను విపరీతంగా ట్రోల్‌చేశారు. వారందరికీ ఒక విషయం చెబుతున్నా. చరణ్ నాకు కొడుకులాంటివాడు. నాకున్న ఏకైక మేనల్లుడు. అతడికి నేను ఏకైక మేనమామను. మమ్మల్ని వదిలేయండి. చరణ్‌తో నాకు మంచి అనుబంధం ఉంది" అని అల్లు అరవింద్ వివరించారు.

ఆదివాసులపై మారణకాండ

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖండన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అడవులను కార్పొరేట్లకు అప్పగించేందుకు కేంద్రం ఆదివాసులపై మారణకాండ జరుపుతోందని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధులు పి ప్రసాద్, చిట్టిపాటి వెంకటేశ్వర్లు సోమవారం ప్రకటన విడుదల చేశారు. బీజాపూర్ అడవుల్లో 31 మంది మావోయిస్టులను హత్య చేసి, ఎదురుకాల్పుల పేరిట కట్టుకథలు అల్లారని పేర్కొన్నారు. చనిపోయిన వారిలో మావోయిస్టులు ఎందరో, ఆదివాసులు ఎందరో స్పష్టత లేదని తెలిపారు. మోడీ ప్రభుత్వం ఖగార్ పేరుతో అడవులను అదాని, అంబాని వంటి కార్పొరేట్లకు అప్పగించే పథకం పన్నిందని విమర్శించారు. దీనికి అడ్డంకిగా ఉన్న ఆదివాసులపై యుద్ధం ప్రకటించిన మోడీ ప్రభుత్వం ఎంతటి హింసకైనా వెనుకాడటం లేదని అన్నారు. దీన్ని కేవలం ఆదివాసుల సమస్యగా చూడొద్దని కోరారు. భిన్నాభిప్రాయం తెలిపిన సంఘాల నాయకులకు అర్బన్ నక్సల్స్ అనే ముద్ర వేస్తోందని పేర్కొన్నారు. వీటికి వ్యతిరేకంగా నిరసనలకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే ఆదివాసులను అడవుల నుండి గెంటేసేందుకు 1/70 చట్టం, పీసా చట్టాన్ని నీరుగార్చే చర్యలకు దిగిందని తెలిపారు. ఈ ఘటనలపై సుప్రీంకోర్టు న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ముందస్తు బెయిల్ కోరుతూ మాజీ మంత్రి విడదల రజిని పిటిషన్

ప్రజాశక్తి-అమరావతి

చిలకలూరిపేట పట్టణ పోలీసులు పెట్టిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ వైసిపి నేత, మాజీ మంత్రి విడదల రజిని, ఆమె పిఎలు నాగశెట్టి జయ ఫణీంద్ర, రామకృష్ణ హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్లపై విచారణ పూర్తయ్యే వరకు మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కూడా కోరారు. చిలకలూరిపేట టిడిపి సోషల్ మీడియా ఇన్‌ఛార్జి పిల్లి కోటి చేసిన ఫిర్యాదు ఆధారంగా వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. బిఎన్ఎస్ సెక్షన్లతో పాటు ఎస్‌సి, ఎస్‌టి చట్టం కింద కూడా కేసు నమోదు చేశారు. రాజకీయ కారణాలతో కేసు పెట్టారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి చట్టం కింద కేసు చెల్లదని, బాహాటంగా కులం పేరుతో దూషిస్తేనే ఆ చట్టం వర్తిస్తుందన్నారు. ఘటన జరిగిన 5 ఏళ్లకు ఫిర్యాదు చేయడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు మంగళవారం విచారణ చేసే అవకాశముంది.

కిలోమీటర్ అలవెన్స్‌కు ఆదాయ పన్ను మినహాయింపు

- ఎఐఎల్ఆర్ఎస్ఎ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కిలోమీటర్ అలవెన్స్‌లో భాగంగా ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్‌ను ఏ విధంగా ఆదాయ పన్ను నుండి మినహాయింపునిచ్చారో అదే తరహాలో కిలోమీటర్ అలవెన్స్ కూడా ఆదాయ పన్ను మినహాయింపునివ్వాలని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఎఐఎల్ఆర్ఎస్ఎ) డిమాండ్ చేసింది. విజయవాడలోని రైల్వే క్రూ బుకింగ్ లాబీలో సోమవారం డివిజనల్ కన్వెన్షన్‌ను ఎం వెంకటేశ్వర్ అధ్యక్షతన జరిగింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎల్ఆర్ఎస్ఎ సెంట్రల్ జోన్ ప్రెసిడెంట్ టి హనుమయ్య మాట్లాడుతూ.. రన్నింగ్ సిబ్బందికి 16 గంటల ట్రిప్ విశ్రాంతి మినహా 30 గంటల కాలానుగుణ విశ్రాంతి అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ స్కీమ్ (ఎన్‌పిఎస్), యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్)ను ఉపసంహరించి పాత పెన్షన్ స్కీమ్ (ఒపిఎస్)ను పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎల్ఆర్ఎస్ఎ వర్కింగ్ డివిజనల్ ప్రెసిడెంట్ కె రామకృష్ణ, జోనల్ సెక్రటరీ ఎస్‌డి జిలాని బాషా, మోహన్‌దాస్, ఆర్‌వి రాము, సిఐటియు రాష్ట్ర నాయకులు వివిఎల్ నరసింహులు పాల్గొన్నారు.

అద్భుతాల నిలయంగా 'గుణదల'

- బిషప్ సగిలి ప్రకాష్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

గుణదల లూర్దుమాత నిలయం అద్భుతాల నిలయంగా విరాజిల్లుతోందని ఖమ్మం కతోలిక పీఠం బిషప్ సగిలి ప్రకాష్ అన్నారు. గుణదల లూర్దు మాత 101వ మహోత్సవాల్లో భాగంగా రెండోరోజు సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన యాత్రికులకు సందేశమిచ్చారు. స్వాతంత్ర్యం రాకపూర్వం నుంచే క్రైస్తవ మిషనరీలు తాడిత, పీడిత ప్రజలకు సేవలందిస్తూ ప్రజల విశ్వాసానికి దిక్సూచిగా నిలిచాయన్నారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పూజాపీఠంపై సగిలి ప్రకాష్, విజయవాడ పీఠాధిపతులు తెలగతోటి జోసఫ్ రాజారావు, మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, వికర్ జనరల్ ఫాదర్ మేశపాం గాబ్రియేలు, పుణ్యక్షేత్రం రెక్టర్ యేలేటి విలియం జయరాజ స్వామి తదితర డయోసిస్కు చెందిన 100 మందికి పైగా గురువులు 'సమిష్టి దివ్యపూజాబలి' సమర్పించారు. బిషప్ సగిలి ప్రకాష్‌ను రెక్టర్ యేలేటి జయరాజు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌సి డైరెక్టర్ ఫాదర్ తోట సునీల్ రాజు, డైరెక్టర్ ఫాదర్ కొలకాని మరియన్న, వికర్ జనరల్ యం. గాబ్రియేలు, ఫాదర్ యం. చిన్నప్ప, ఫాదర్ జి. మైఖేల్, ఫాదర్ వల్లె జోజిబాబు తదితర గురువులు, అశేష సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి కుటుంబం ఓ మాఫియా

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం ఓ మాఫియాలా తయారై ఆటవిక సామ్రాజ్యాన్ని నిర్మించుకుందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య విమర్శించారు. టిడిపి కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గనులు, ఖనిజం, ఇసుక, ప్రభుత్వ స్థలాలు, పేదలు, అటవీ భూములు, ఎర్రచందనం యథేచ్ఛగా దోచుకున్నారని విమర్శించారు. 238 ఎకరాల అటవీ భూమిని ఆక్రమించారని ఆరోపించారు. పెద్దిరెడ్డిపై ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని కోరారు. పెద్దిరెడ్డిపై తమ పార్టీ కార్యాలయానికి కూడా పెద్ద సంఖ్యలో ఫిర్యాదుదారులు వస్తున్నారని తెలిపారు.

గ్రీవెన్స్ నిర్వహించిన కంభంపాటి

టిడిపి సీనియర్ నేత, మాజీ ఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్సీ అశోక్ బాబు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రామ్‌ప్రసాద్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు.

2030 నాటికి బోధకాలు వ్యాధి వ్యాప్తి నివారణ

- మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 2030 నాటికి బోధకాలు వ్యాప్తిని నివారిస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. బోధకాలు వ్యాధి విస్తరణను అరికట్టే కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లోని 111 జిల్లాల్లో నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. వర్చువల్‌లో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. దోమకాటు ద్వారా వ్యాప్తి చెందే బోధకాలు నిర్మూలనకు ప్రతియేటా ఫిబ్రవరి, ఆగస్టు మాసాల్లో మందుల సరఫరా జరుగుతుందన్నారు. విజయనగరం జిల్లాలోని గుర్ల, పార్వతీపురం మన్యం జిల్లాలోని బలిజిపేట మండలాల్లో మందుల పంపిణీ చేశారు. అనంతరం బోధకాలు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాల్ని మంత్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు, కమిషనర్ జి వీరపాండియన్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి అభ్యర్థి నామినేషన్‌లో నిబంధనలకు నీళ్లు

- కలెక్టరేట్ లోపలికి మంత్రులు, ఎమ్మెల్యేలు, అనుచరులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కలెక్టరేట్ గేటు లోపలికి వెళ్లిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు

ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల టిడిపి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ ప్రక్రియలో నిబంధనలకు నీళ్లొదిలారు. 'అధికారంలో ఉన్నాం.. మమ్మల్ని అడ్డుకునేదెవరు' అంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి నాయకులు ఎన్నికల నిబంధనలకు పాతరేస్తూ వ్యవహరించిన తీరు అందరినీ విస్మయానికి గురిచేసింది. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టిడిపి కూటమి అభ్యర్థిగా సోమవారం పేరాబత్తుల రాజశేఖరం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా స్థానిక అమీనాపేటలోని టిడిపి కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకూ తెలుగు తమ్ముళ్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నామినేషన్ వేసే కలెక్టరేట్‌కు వంద మీటర్ల దూరం వరకు మాత్రమే నాయకులు, కార్యకర్తలకు అనుమతి ఉంటుంది. అక్కడి నుంచి అభ్యర్థితోపాటు మరో నలుగురిని మాత్రమే కలెక్టరేట్‌లోకి అనుమతిస్తారు. ఇప్పటి వరకూ నామినేషన్లు వేసిన అభ్యర్థులంతా ఇవే నిబంధనలు పాటించేలా పోలీసులు కట్టుదిట్టంగా వ్యవహరించారు. చివరి రోజు సోమవారం అధికారపక్ష అభ్యర్థి నామినేషన్ విషయంలో మాత్రం నేతలను అదుపు చేయకుండా పోలీసులు చేతులెత్తేశారు. వంద మీటర్ల వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు దాటి కలెక్టరేట్ గేటు వద్దకు సుమారు 500 మంది కార్యకర్తలు, నాయకులు చేరుకున్నారు. గేటు దాటి కలెక్టరేట్‌లోకి దాదాపు 22 మంది వరకూ వెళ్లారు.

నిబంధనలకు బేఖాతరు చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు

రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి)తోపాటు ఉభయగోదావరి జిల్లాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఎన్నికల నిబంధనలను ఏమాత్రమూ పట్టించుకోలేదు. ఏలూరు డిఎస్‌పి శ్రావణ్‌కుమార్ అక్కడ ఉండగానే కలెక్టరేట్ గేటు దాటి లోనికి 20 మందికి పైగా వెళ్లడం గమనార్హం. అలాగే నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ ఫొటోగ్రాఫర్లు కలెక్టరేట్ కాంపౌండ్‌లో డ్రోన్ కెమెరా ఎగురవేసినప్పటికీ పోలీసులు మౌనంగా ఉండిపోయారు. ఎఎస్‌పి, డిఎస్‌పి, పలువురు సిఐలు, ఎస్ఐలు ఉన్నప్పటికీ చోద్యం చూశారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాలు ఉపయోగించుకూడదనే నిబంధనల్లో ఉన్నప్పటికీ ఇండోర్ స్టేడియంలో సుమారు ఆరు వేల మందికి భోజన ఏర్పాట్లు చేశారు. జెడ్‌పి కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న భవనంలో మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి ఫొటోతో కూడిన ఫ్లెక్సీలు పెట్టి మరీ అల్పాహారం, భోజనం ఏర్పాట్లు చేయడం, అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. మూడురోజుల క్రితం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి.వి రాఘవులు నామినేషన్ కార్యక్రమంలో అనేక ప్రజాసంఘాల నాయకులు ర్యాలీగా తరలొచ్చినా ఐదుగురిని మాత్రమే కలెక్టర్లోకి పంపించారు. అధికార పార్టీ అభ్యర్థి విషయంలో ఆ నిబంధన ఎందుకు అమలు చేయలేకపోయారో అధికారులే చెప్పాలి.

'వెలిగొండ'కు నిధులు

- సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-మార్కాపురం (ప్రకాశం జిల్లా)

'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' నిర్మాణం పూర్తయ్యేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.రెండు వేల కోట్లు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులను ప్యాకేజీతో ఆదుకోవాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమ ప్రకాశంలోని వెలిగొండ పరిధిలోని 23 మండలాల్లోని సిపిఎం ప్రతినిధులతో వెలిగొండ కోసం సన్నాహక సమావేశం మార్కాపురంలోని ఎన్‌జిఒ హోమ్‌లో సోమవారం జరిగింది. ముఖ్యఅతిథి మాబు మాట్లాడుతూ.. పశ్చిమ ప్రకాశం తీవ్ర వెనుకబాటుకు గురైన విషయం పాలకులకు తెలియనిదేమీ కాదన్నారు. రక్షిత నీరు కూడా అందుబాటులో లేదని తెలిపారు. ఫ్లోరిన్ నీటి వినియోగంతో కిడ్నీ బాధితుల సంఖ్య నానాటికీ పెరుగుతోందన్నారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధికి... అన్ని తరగతుల ప్రజల సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం వెలిగొండ ప్రాజెక్టు మాత్రమేనని చెప్పారు. నిర్మాణంలో జాప్యానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. మొదటి సొరంగం పనులు 100 శాతం పూర్తి అయ్యాయని, నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వడంతో పాటు ఫీడర్ కెనాల్‌లో చిన్నపాటి పనులు పూర్తి చేస్తే నీటిని విడుదల చేసేందుకు అవకాశం లేకపోలేదన్నారు. వచ్చే వరదల సీజన్ నాటికి మొదటి సొరంగం ద్వారా నీటిని విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుపై జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు ఒత్తిడి చేయాలని, ఈ నెల 20న అన్ని మండల కేంద్రాల్లో తహశీల్దార్ కార్యాలయాల వద్ద ప్రజలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.సోమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, సయ్యద్ హనీఫ్ పాల్గొన్నారు.

ప్రధాన అర్చకులపై దాడి బాధాకరం : పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్‌పై దాడి బాధాకరమని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు దాడిని ఖండిస్తున్నట్లు సోమవారం ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పుకుని అక్కడకు వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలేమిటో పోలీసులు నిగ్గు తేల్చాలన్నారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ను పరామర్శించి అండగా ఉంటామనే భరోసా ఇవ్వాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగాన్ని కోరారు.

పశ్చిమ బైపాస్‌కు వంగవీటి పేరు పెట్టండి

- ముఖ్యమంత్రికి షర్మిల లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విజయవాడ పశ్చిమ బైపాస్‌కు మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల... ముఖ్యమంత్రి చంద్రబాబుకు సోమవారం లేఖ రాశారు. గుంటూరు జిల్లా కాజ టోల్ గేట్ నుంచి కృష్ణా జిల్లా చిన్నఅవుటుపల్లి వరకూ 47.8 కిలోమీటర్ల మేర బైపాస్ రహదారి నిర్మాణం పూర్తి కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ ఆరు వరుసల రహదారి వల్ల విజయవాడ వాసులకు ట్రాఫిక్ సమస్య చాలా వరకూ పరిష్కారమవుతుందన్నారు. వంగవీటి మోహన రంగా సేవలను గుర్తు చేసుకుంటూ పశ్చిమ బైపాస్‌కు 'వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారి'గా నామకరణం చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వాన్ని కోరారు.

నిత్యావసరాల ధరలపై ఐద్వా నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

విశాఖ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఐద్వా నాయకులు

రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలంటూ విశాఖపట్నం కలెక్టరేట్ ఎదుట ఐద్వా ఆధ్వర్యాన సోమవారం నిరసన తెలిపారు. ఆహార ధాన్యాలు, పప్పులు, నూనెలు, చక్కెర మొదలైన వాటితో సహా 14 నిత్యావసర వస్తువులను సబ్సిడీ ధరలపై అందివ్వాలని, కిరోసిన్‌ను రేషన్ డిపో ద్వారా సరఫరా చేయాలని కోరారు. ఐద్వా విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మ, వై.సత్యవతి మాట్లాడారు. ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. పెరిగిన ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. జీవనోపాధి అవకాశాలు తగ్గిపోవడం, ఆదాయాలు కోల్పోవడంతో ప్రజానీకం, ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఆహార భద్రతకు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గిపోతుండడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు తమ వైఖరి మార్చుకుని ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి, ఆహార భద్రత కోసం కేటాయింపులను పెంచాలని డిమాండ్ చేశారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల ధర తగ్గించాలని, ఏడాదికి 12 సబ్సిడీ సిలిండర్లు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పిడిఎస్‌లో బయోమెట్రిక్ విధానాన్ని నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు విమల, సంతోషం, శారద, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మోసపోయాను...న్యాయం చేయండి..!

- కిరణ్‌రాయల్‌పై ఎస్‌పికి లక్ష్మీరెడ్డి ఫిర్యాదు
- బాధితురాలిని అరెస్టు చేసిన జైపూర్ పోలీసులు

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

కిరణ్‌రాయల్‌తో లక్ష్మీరెడ్డి (ఫైల్‌ఫొటో)

'జనసేన నాయకుడు కిరణ్‌రాయల్ తనను మోసం చేశాడని, నమ్మి మోసపోయానని, తనకు న్యాయం చేయాలని కోరుతూ ఓ మహిళ సోమవారం ఎస్‌పికి ఫిర్యాదు చేశారు. అనంతరం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ముగించుకొని బయటకు వస్తుండగా రాజస్థాన్‌లోని జైపూర్ పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. బాధిత మహిళ లక్ష్మీరెడ్డి గ్రీవెన్స్‌లో ఎస్‌పికి ఫిర్యాదు చేసి అనంతరం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. డబ్బులు ఉన్నంత వరకూ కిరణ్‌రాయల్ తనను వాడుకున్నాడని, తన పిల్లల భవిష్యత్ కోసం పోరాడుతున్నాని తెలిపారు. అతని మాయమాటలు విని మోసపోయానని వాపోయారు. అతనిపై, తనపై కేసులు ఉన్నాయన్నారు. నిజం ఎప్పటికైనా బయట పడుతుందని తెలిపారు. తనకు న్యాయం చేయాలని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌ను వేడుకుంటున్నానన్నారు. కిరణ్ రాయల్ వాడుకునే ప్రతి పైసా తనదేనని, తనకు ఇవ్వాల్సిన రూ. కోటి 20 లక్షల ఇప్పించాలని ఆమె కోరారు.

లక్ష్మీరెడ్డిని అరెస్టు చేసిన జైపూర్ పోలీసులు

ప్రెస్ మీట్ హాల్ నుండి లక్ష్మీరెడ్డి కిందకు రాగానే అప్పటికే నిఘా ఉంచిన జైపూర్ పోలీసులు ఆమెను నిర్బంధించి వెంట తీసుకుపోయారు. యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆమెను సైబర్ క్రైమ్ కేసులో అదుపులోకి తీసుకున్నట్లు ఎపి పోలీసులకు తెలియజేశారు. జైపూర్ పోలీసులతో పాటు, స్థానిక పోలీసుల సాయంతో లక్ష్మీరెడ్డిని వైద్యపరీక్షల కోసం రుయా ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నట్లు సమాచారం.

కోడిపందేల శిబిరంపై పోలీసుల దాడి

- రూ.9,87 లక్షల నగదు స్వాధీనం
- 119 మంది అరెస్ట్

ప్రజాశక్తి - తాళ్లరేవు(కాకినాడ జిల్లా)

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం కోరంగి పోలీస్‌స్టేషన్ పరిధిలో కోడిపందేల శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. కోడిపందేలు ఆడుతున్న 119 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.9.87 లక్షల నగదు, 112 పందెం కోళ్లు, ఐదు కార్లు, 21 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కోరంగి పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మనీష్ దేవరాజ్ పాటిల్ ఈ వివరాలు వెల్లడించారు. తమకు అందిన సమాచారం మేరకు ఈ నెల తొమ్మిదవ తేదీ రాత్రి జి.వేమవరంలోని గండివారిపాలెం గ్రామంలో పెంకె రాంబాబు అలియాస్ చొల్లంగి రాంబాబుకు చెందిన మామిడి తోటల్లో నిర్వహిస్తున్న కోడి పందేల శిబిరంపై పోలీసులు దాడులు నిర్వహించామని చెప్పారు. నిర్వాహకుడు రాంబాబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వెంకటయ్యకు న్యాయం చేయాలి

- కెవిపిఎస్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుపతి జిల్లా, కెవివిపురం మండలం, మఠం పంచాయతీ మాజీ సర్పంచ్, దళితుడు కలపాటి వెంకటయ్యకు న్యాయం చేయాలని జాతీయ మానవహక్కుల కమిషన్, సాంఘిక సంక్షేమశాఖ కమిషనరు, ఎస్‌సి కమిషన్ చైర్మన్‌కు సోమవారం కెవిపిఎస్ లేఖ రాసింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ నల్లప్ప, అండ్ర మాల్యాద్రి ఒక ప్రకటన విడుదల చేశారు. వెంకటయ్య దంపతులపై దాడి చేసిన పెత్తందారులపై ఇంత వరకు స్థానిక పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేయలేదని, నిందితులను అరెస్టు చేయలేదని లేఖలో ప్రస్తావించారు. తిరుపతి జిల్లాలో ఈ ఘటన అంటరానితనానికి, కుల వివక్షకు నిలువెత్తు నిదర్శనమన్నారు. దళితుడైన వెంకటయ్యకు ప్రభుత్వం భూమిపై సర్వ హక్కులు కల్పించిందని, ఆ గ్రామ అగ్రకులానికి చెందిన గల్లా సురేంద్ర భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా కుటుంబంతో కలిసి వెంకటయ్యపై దాడి చేశారని పేర్కొన్నారు. వెంకటయ్యపై దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కెవిపిఎస్ నేతలు విజ్ఞప్తి చేశారు.

'కల్తీ నెయ్యి' కేసులో కదులుతున్న డొంక

- నలుగురి అరెస్టుతో టిటిడి బోర్డు మాజీ సభ్యులు, అధికారులు బెంబేలు
- 14న సిఎం దృష్టికి తీసుకెళ్లనున్న సిబిఐ

ప్రజాశక్తి - తిరుమల

టిటిడికి కల్తీ నెయ్యి సరఫరా అయ్యినట్లు నమోదైన కేసులో ఇప్పటికే నలుగురు ప్రధాన నిందితులను అరెస్టు కావడంతో మాజీ పాలకమండలి సభ్యులు, అధికారుల్లో కలకలం నెలకొంది. భోలే బాబా డెయిరీకి (రూర్కీ, ఉత్తరాఖండ్) నాడు డైరెక్టర్లుగా పనిచేసిన విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ (పూనంబాక) సిఇఒ అపూర్వ వినయ్ కాంత్ చావ్డా, ఎఆర్ డెయిరీ (దుండిగల్) ఎండి రాజు రాజశేఖరన్‌లను అరెస్టు చేసి తిరుపతి కోర్టులో హాజరు పరచగా కోరుట 12 రోజులు రిమాండ్ విధించింది. నెయ్యి సరఫరా పేరుతో అడుగడుగునా నిబంధనలను ఉల్లంఘనలు జరిగినట్లు సిబిఐ గుర్తించినట్లు తెలుస్తోంది. బయట రూ.355కు కొనుగోలు చేసి, రూ.320కు టిటిడికి ఇవ్వడం వెనుక గత బోర్డులో ఉన్న సభ్యుల, అధికారుల హస్తం ఉందన్న ఆరోపణల నేపథ్యంలో సిబిఐ అధికారులు వీరందరినీ పిలిచి విచారణ చేపట్టనున్నట్లు, దీంతో వారు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటి వరకూ చేసిన విచారణలో జరిగిన పరిణామాలను 14వ తేదీ సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సమాచారం.

సెల్ ఫోన్లు ధ్వంసం చేసి... ఆధారాలు దాచిపెట్టి

కల్తీ నెయ్యి కేసు విచారణలో సిట్ దర్యాప్తు వేగవంతం చేసింది. ఈ కేసులో అరెస్టు అయిన నలుగురు నిందితులకు సంబంధించిన రిమాండ్ రిపోర్టులో కీలక అంశాన్ని వెల్లడించింది. ఈ కేసులో ఆధారాలను చెరిపేసేందుకు నిందితులు తమ సెల్‌ఫోన్లు ధ్వంసం చేసి కొత్త ఫోన్లు తీసుకున్నట్లుగా రిమాండ్ రిపోర్టులో సిట్ పేర్కొంది. పైగా ఫోన్లు పోయాయని తప్పుడు సమాచారాన్ని ఇచ్చినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొంది. బోలే బాబా డెయిరీ ఉద్యోగులు అజ్ఞాతంలోకి వెళ్లినట్లు సిట్ గుర్తించినట్లు తెలిసింది. ఎఆర్, వైష్ణవి డెయిరీలు అక్రమాలకు పాల్పడినట్లు పేర్కొంది. నెయ్యి ఉత్పత్తి సామర్థ్యం లేకపోయినా ఈ రెండు డెయిరీలు టెండర్‌లో పాల్గొన్నాయని సిట్ రిమాండ్ రిపోర్టులో తెలిపింది. బోలె బాబా డెయిరీ నెయ్యి తన పేరు మీద టిటిడికి ఇచ్చిందని, కమిషన్ తీసుకొని బోలె బాబా అందించిన నెయ్యిను టిటిడికి సరఫరా చేశారని పేర్కొంది. నిందితులు విచారణకు సహకరించలేదని కూడా తెలిపింది. కీలక ఆధారాలతో మరి కొంతమందిని కూడా అరెస్ట్ చేయనున్నట్లు పేర్కొంది.

Bank of India
Relationship beyond banking

బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ జోనల్ ఆఫీస్
#31-23-1A, పివిఆర్ కాంప్లెక్స్, 1వ ఫ్లోర్, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ-520004, ఆంధ్రప్రదేశ్, ఫోన్: 0866-2467758 / 2467786

అనుబంధం-IV [రూల్-8(1) చూడండి] స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిగా ఉన్న దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజులలోగా దిగువ పేర్కొనబడిన బకాయిమొత్తము తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పేర్కొన ఋణగ్రహీతలను వారిని కోరుతూ దిగువ పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసు జారీచేశారు. ఋణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములు వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తులను క్రింది సంతకందారు **వ.నెం.1, 6 & 8 ఆస్తిని 05 ఫిబ్రవరి 2025 తేదీన, వ.నెం.2&3 ఆస్తులను 06 ఫిబ్రవరి 2025 తేదీన, వ.నెం.4, 5 & 7 ఆస్తులను 07 ఫిబ్రవరి 2025 తేదీన స్వాధీనం చేసుకున్నారని** ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
ఆస్తులతో ఎటువంటి వ్యవహారములు జరుపరాదని, ఆస్తులతో జరిపే ఏ వ్యవహారములైనా దిగువ పేర్కొన్న బకాయిసొమ్ము మరియు ఇతర ఛార్జీల కోసం **బ్యాంక్ ఆఫ్ ఇండియా** హక్కుకు లోబడి ఆ విధంగా చేయవచ్చునని ముఖ్యంగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది. సదరు చట్టం యొక్క సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతకు విన్నవించటమైనది.

పొన్నూరు బ్రాంచి

వ.నెం.1: ఋణగ్రహీత(లు) & సహ-ఋణగ్రహీత(లు) & హామీదారు(లు) యొక్క పేరు: మెస్సర్స్ శ్రీ శ్రీనివాస ట్రేడర్స్, పొన్నూరు, భాగస్వామ్య సంస్థ తరపున పార్టనర్స్: శ్రీ కనమర్లపూడి రాంబాబు, తండ్రి: సుబ్బారావు & శ్రీమతి కనమర్లపూడి పద్మజ, భర్త: శ్రీ కనమర్లపూడి రాంబాబు. డిమాండ్ నోటీసు తేది: 20-11-2024. బకాయిసొమ్ము: **రూ.60,58,981.86 (అక్షరాల అరవై లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై ఒకటి రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే)** + ది.21-10-2024 తేదీనుండి 11.85% పి.ఎ. చొప్పున జమకూడని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరములు: (ఎ) దస్తావేజు నెం.2871/2010 ప్రకారము శ్రీ కనమర్లపూడి రాంబాబు పేరునగల ఆస్తి.** గుంటూరు జిల్లా, తెనాలి రిజిష్ట్రేషన్ జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, పొన్నూరు మునిసిపల్ ఏరియా, సమీప డోర్ నెం.1-12-35JA, డివిజన్ నెం.390/2ఎ నందు య॥ 1.09 సెంట్లులో 326.90 చ॥గ॥ లేదా 273.33 చ॥మీ॥ విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు:** సర్కారు డొంక-38.6 అ॥; **దక్షిణం:** అయినంపూడి సుబ్బారావు మరియు ఇతరుల యొక్క స్థలము-76.6 అ॥; **పడమర:** 33 అ॥ వెడల్పుగల రోడ్డు-38.8 అ॥; **ఉత్తరం:** 12.6 అ॥ వెడల్పుగల రోడ్డు-76.0 అ॥. **(బి) దస్తావేజు నెం.1929/2012 ప్రకారము శ్రీమతి కనమర్లపూడి పద్మజ పేరునగల ఆస్తి.** గుంటూరు జిల్లా, తెనాలి రిజిష్ట్రేషన్ జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, పొన్నూరు మునిసిపల్ ఏరియా, సమీప డోర్ నెం.1-12-35, డివిజన్ నెం.390/2ఎ నందు య॥ 1.09 సెంట్లు మరియు డివిజన్ నెం.390/2బి నందు య॥ 1.16 సెంట్లు వెరశి మొత్తం య॥ 2.25 సెంట్లులో య॥ 0.13 సెంట్లు లేదా 629.20 చ॥గ॥ విస్తీర్ణముగల ఖాళీస్థలమునకు సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు:** డొంక; **దక్షిణం:** నాక నాగేశ్వరరావు మరియు ఇతరుల యొక్క స్థలము; **పడమర:** కనమర్లపూడి రాంబాబు యొక్క స్థలము; **ఉత్తరం:** కనికిచర్ల వెంకట అనిత యొక్క స్థలము.

అనంతపురం బ్రాంచి

వ.నెం.2: ఋణగ్రహీత(లు) & సహ-ఋణగ్రహీత(లు) & హామీదారు(లు) యొక్క పేరు: 1) శ్రీ కె.నారాయణస్వామి, తండ్రి: కె.లక్ష్మయ్య (ప్రిన్సిపల్ ఋణగ్రహీత). 2) శ్రీమతి కె.లత, భర్త: కె.నారాయణస్వామి (సహ-ఋణగ్రహీత), 3) శ్రీ సుబ్రమణ్యం, తండ్రి: హనుమంతప్ప కె (హామీదారు). డిమాండ్ నోటీసు తేది: 07-11-2024. బకాయిసొమ్ము: **రూ.26,88,800.20 (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల ఎనిమిది వందల రూపాయలు మరియు ఇరవై పైసలు మాత్రమే)** + ది.30-09-2024 తేదీనుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరములు: ఎ)** ఆంధ్రప్రదేశ్, అనంతపురం జిల్లా, రెసిడెన్షియల్ అనంతపురం, ఎ నారాయణపురం గ్రామపంచాయతీ, పాపంపేట గ్రామము ఫీల్డ్స్, డోర్ నెం.5-10ఎ & 5-10బి, సర్వే నెం.68 నందు 342.22 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.34 రెసిడెన్షియల్ ఆస్తికి సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: ఉత్తరం:** 30 అ॥ రోడ్డు; **దక్షిణం:** ప్లాట్ నెం.28; **తూర్పు:** 30 అ॥ రోడ్డు; **ఉత్తరం:** ప్లాట్ నెం.35.

హిందూపూర్ బ్రాంచి

వ.నెం.3: ఋణగ్రహీత(లు) & సహ-ఋణగ్రహీత(లు) & హామీదారు(లు) యొక్క పేరు: శ్రీ సయ్యద్ మునీర్ బాషా మరియు సహ-ఋణగ్రహీత: శ్రీ యస్.ఇర్ఫాన్ బాషా. డిమాండ్ నోటీసు తేది: 30-11-2024. బకాయిసొమ్ము: **రూ.59,19,976/- (అక్షరాల యాభై తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల తొమ్మిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)** + ది.30-10-2024 తేదీనుండి 11.35% చొప్పున జమకూడని వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరములు:** శ్రీ సత్య సాయి జిల్లా (పూర్వము అనంతపురం జిల్లా), హిందూపూర్ ఆర్.డి., హిందూపూర్ యస్.ఆర్.డి., హిందూపూర్ టౌన్, హిందూపూర్ మునిసిపల్ ఏరియా, కొట్నూరు గ్రామ ఫీల్డ్స్, వార్డు నెం.26, డోర్ నెం.26-4-1125/6-1, సర్వే నెం.411-1A, 411-2A, 406-2 నందు శ్రీ సయ్యద్ మునీర్ బాషా పేరునగల ప్లాట్ నెం.22 స్థలము మరియు అందులోని రెసిడెన్షియల్ భవనము (జి+2)కు సంబంధించిన యావదాస్తి. **కొలతలు: తూర్పు నుండి పడమర:** 48 అ॥ లేదా 14.630 మీ॥; **ఉత్తరం నుండి దక్షిణం:** 24 అ॥ లేదా 7.315 మీ॥; **సరిహద్దులు: తూర్పు:** 18 అ॥ వెడల్పుగల రోడ్డు; **పడమర:** యల్.హిదాయతుల్లాకు చెందిన ఖాళీ ప్రదేశము; **ఉత్తరం:** ప్లాట్ నెం.21 లోని ఖాళీ ప్రదేశము; **దక్షిణం:** ప్లాట్ నెం.23 లోని ఇల్లు. ఈ హద్దుల మధ్యలో ఒరిజినల్ డాక్యుమెంట్స్ ప్రకారము 128 చ॥గ॥ లేదా 106.95 చ॥మీ॥ స్థలము, వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారము 111.89 చ॥గ॥ లేదా 93.58 చ॥మీ॥ (మరియు మిగిలిన 16.11 చ॥గ॥ లేదా 13.37 చ॥మీ॥ విస్తీర్ణము రోడ్డు విస్తరణలో పోయినది) స్థలము మరియు గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనము అన్ని అనుషంగిక హక్కులతో సహా.

కందుకూరు బ్రాంచి

వ.నెం.4: ఋణగ్రహీత(లు) & సహ-ఋణగ్రహీత(లు) & హామీదారు(లు) యొక్క పేరు: మెస్సర్స్ శ్రీ బాలాజీ ఫ్లై యాష్ బ్రిక్స్ & యజమాని: శ్రీమతి కొమ్మి అనిత, భర్త: కొండలరావు కొమ్మి, డిమాండ్ నోటీసు తేది: 05-11-2024. బకాయిసొమ్ము: **రూ.12,44,179.54/- (అక్షరాల పన్నెండు లక్షల నలభై నాలుగు వేల నూట డెబ్బై తొమ్మిది రూపాయలు మరియు యాభై నాలుగు పైసలు మాత్రమే)** + ది.30-09-2024 తేదీనుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరములు: 28-03-2018 తేదీగల రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1442/2018 ప్రకారము శ్రీమతి కొమ్మి అనిత, భర్త: కొండలరావు కొమ్మి కి సొంతమైన ఆస్తి.** యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ జిల్లా, కందుకూరు టౌన్ & మునిసిపాలిటీ, 1వ బ్లాక్, 17వ వార్డు, సమీప డి.నెం.17-1-132 నందు సర్వే నెం.903/1 మరియు 905/1 నందు 274.7/9 చ॥గ॥ లేదా 229.749 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.9 స్థలమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** 18 అ॥ బజారు విస్తీర్ణము 35 అ॥; **దక్షిణం:** దివి వెంకటేశ్వర్లు యొక్క ప్లాట్ నెం.8 స్థలము, విస్తీర్ణము 71.3 అ॥; **పడమర:** బజారు, విస్తీర్ణము 34.8 అ॥; **ఉత్తరం:** పువ్వాడి చిన బ్రహ్మయ్య యొక్క ప్లాట్ నెం.10 స్థలము, విస్తీర్ణము 70.9 అ॥. ఈ హద్దుల మధ్యలో 274.7/9 చ॥గ॥ లేదా 229.749 చ॥మీ॥ ఖాళీస్థలము అందలి అన్ని యాక్సరీస్ మరియు అన్ని అనుషంగిక హక్కులతో సహా.

కందుకూరు బ్రాంచి

వ.నెం.5: ఋణగ్రహీత(లు) & సహ-ఋణగ్రహీత(లు) & హామీదారు(లు) యొక్క పేరు: శ్రీ దమ్ము గోపీకృష్ణ ప్రసాద్, తండ్రి: వెంకటయ్య, హామీదారులు: 1) శ్రీ కోవూరు మోహన్, తండ్రి: కృష్ణయ్య, 2) శ్రీ వలేటి వెంకట సుధాకరరావు, తండ్రి: వెంకటరావు, డిమాండ్ నోటీసు తేది: 30-11-2024. బకాయిసొమ్ము: **రూ.6,07,707.38/- (అక్షరాల ఆరు లక్షల ఏడు వేల ఏడు వందల ఏడు రూపాయలు మరియు ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే)** + ది.30-10-2024 తేదీనుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరములు: విక్రయ దస్తావేజు నెం.2974/2017 ప్రకారము శ్రీ దమ్ము గోపీకృష్ణ ప్రసాద్, తండ్రి: వెంకటయ్య పేరునగల ఆస్తి.** యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ జిల్లా, కందుకూరు మండలం, పాలూరు పంచాయతీ, దొండపాడు గ్రామము, సర్వే నెం.18/3 నందు 136.5/9 చ॥గ॥ స్థలము మరియు అందులోని గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** బజారు, విస్తీర్ణము 19.9 అ॥; **దక్షిణం:** పంచాయతీ బజారు, విస్తీర్ణము 62.8 అ॥; **పడమర:** పులిచెర్ల పిచ్చిరెడ్డి యొక్క స్థలము, విస్తీర్ణము 19.5 అ॥; **ఉత్తరం:** పెయ్యాల సుబ్బయ్య యొక్క ఇంటి స్థలము, విస్తీర్ణము 62.10 అ॥. ఈ పై హద్దుల మధ్యలో 136.5/9 చ॥గ॥ విస్తీర్ణముగల రెసిడెన్షియల్ స్థలము & అందులో నిర్మించిన భవనము యొక్క అన్ని యాక్సరీస్ మరియు అన్ని అనుషంగిక హక్కులతో సహా.

నాజర్‌పేట బ్రాంచి

వ.నెం.6: ఋణగ్రహీత(లు) & సహ-ఋణగ్రహీత(లు) & హామీదారు(లు) యొక్క పేరు: శ్రీ గంగనపల్లి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీరాములు (లేటు), డిమాండ్ నోటీసు తేది: 21-11-2024. బకాయిసొమ్ము: **రూ.7,00,710.33/- (అక్షరాల ఏడు లక్షల ఏడు వందల పది రూపాయలు మరియు ముప్పైమూడు పైసలు మాత్రమే)** + ది.30.09.2024 తేదీనుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరములు: డి-షెడ్యూలు యొక్క ఐటమ్ నెం.1 ఆస్తి : శ్రీ గంగనపల్లి శ్రీనివాసరావు పేరునగల స్థిరాస్తి.** గుంటూరు జిల్లా, తెనాలి సబ్ జిల్లా, తెనాలి మునిసిపల్ టౌన్ సర్వే, 8వ వార్డు, 10వ బ్లాక్, టి.యస్. నెం.514 వెలుపల య॥ 0.70 సెంట్లు స్థలములో డోర్ నెం.1-6-43 (పార్ట్) ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** డి షెడ్యూల్ యొక్క పార్టీషన్ డీడ్‌లోని 2వ అయిటమ్ ఆస్తి - 25.0 అ॥; **దక్షిణం:** మాణ్యం చంద్రారెడ్డి యొక్క ఆస్తి - 32.0 అ॥; **పడమర:** యస్.వి.సుబ్బారావు & ఇతరుల యొక్క ఆస్తి- 25.0 అ॥; **ఉత్తరం:** ఇ షెడ్యూల్ యొక్క పార్టీషన్ డీడ్‌లోని 1వ అయిటమ్ ఆస్తి - 34.6 అ॥; ఈ పై హద్దుల మధ్యలో డోర్ నెం. 1-6-43 (పార్ట్)తో ఒరిజినల్ దస్తావేజు ప్రకారము 92.5 చ॥అ॥ విస్తీర్ణము (77.34 చ॥మీ॥), వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారము 40.44 చ॥గ॥ రోడ్డు విస్తీర్ణములో పోగా మిగిలిన 51.69 చ॥గ॥లు మరియు అందులోని గ్రౌండ్‌ఫ్లోర్ మరియు సెమీఫినిష్డ్ ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనము మరియు అందులోని ఏదైనా స్ట్రక్చర్, అన్ని అనుషంగిక హక్కులతో సహా. **డి-షెడ్యూలు యొక్క ఐటమ్ నెం.2 ఆస్తి:** గుంటూరు జిల్లా, తెనాలి సబ్ జిల్లా, తెనాలి మునిసిపల్ టౌన్ సర్వే, 8వ వార్డు, 10వ బ్లాక్, టి.యస్. నెం.514 వెలుపల య॥ 0.70 సెంట్లు స్థలములో డోర్ నెం.1-6-43 ఆస్తి ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** జొన్నాదుల సౌభాగ్యమ్మ చేత అమ్మిన ఆస్తి నుండి కొంత విస్తీర్ణము మరియు- 4-0 అ॥ వెడల్పుగల గల్లీ 48.0 అ॥; **దక్షిణం:** మాణ్యం చంద్రారెడ్డి యొక్క ఆస్తి - 3.0 అ॥; **పడమర:** డి షెడ్యూలు లోని 1వ అయిటమ్ ఆస్తి నుండి కొంత విస్తీర్ణము మరియు ఇ షెడ్యూలు లోని 1వ అయిటమ్ ఆస్తి నుండి కొంత విస్తీర్ణము - 48.0 అ॥; **ఉత్తరం:** ఆరాధ్యుల నాగేశ్వరరావు యొక్క ఆస్తి-3.0అ॥. ఈ పై హద్దుల మధ్యలోని 8 చ॥గ॥ లేదా 6.68 చ॥మీ॥ విస్తీర్ణము, 16 చ॥గ॥ లేదా 13.38 చ॥మీ॥ గల్లీ కోసం వదిలివేయబడిన స్థలం అన్ని అనుషంగిక హక్కులతో సహా.

కందుకూరు బ్రాంచి

వ.నెం.7: ఋణగ్రహీత(లు) & సహ-ఋణగ్రహీత(లు) & హామీదారు(లు) యొక్క పేరు: శ్రీ కుమ్మర శ్రీనివాసులు, తండ్రి: కె.రమణయ్య, హామీదారు: శ్రీ చల్లా రమేష్, తండ్రి: కుమారస్వామి. డిమాండ్ నోటీసు తేది: 01-10-2024. బకాయిసొమ్ము: **రూ.3,91,044.47/- (అక్షరాల మూడు లక్షల తొంభై ఒక్క వేల నలభై నాలుగు రూపాయలు మరియు నలభై ఏడు పైసలు మాత్రమే)** + ది.29-05-2024 తేదీనుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరములు:** యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు సబ్ జిల్లా, కందుకూరు టౌన్ & మునిసిపాలిటీ, విక్కిరాలపేట రోడ్డు, సంతోష్‌నగర్, 11వ వార్డు, డి.నెం.11-1-51/7(7), సర్వే నెం.519/4 నందు **శ్రీ కుమ్మర శ్రీనివాసులు, తండ్రి: కె.రమణయ్య పేరునగల** 258.88 చ॥గ॥ స్థలము మరియు అందులోని రెసిడెన్షియల్ భవనమునకు సంబంధించిన యావదాస్తి **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** పొడపాటి వెంకటేశ్వర్లు మరియు ఇతరుల యొక్క స్థలము 32 అ॥; **దక్షిణం:** 18 అ॥ వెడల్పుగల బజారు, 30.75 అ॥; **పడమర:** 10 అ॥ వెడల్పుగల బజారు, 74.25 అ॥; **ఉత్తరం:** కుమ్మర రంగమ్మ యొక్క స్థలము 74.25 అ॥. ఈ పై హద్దుల మధ్యలో 258.88 చ॥గ॥ లేదా 216.47 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు రెసిడెన్షియల్ బిల్డింగ్, అందులోని అన్ని యాక్సరీస్ మరియు అన్ని అనుషంగిక హక్కులతో సహా.

నాజర్‌పేట బ్రాంచి

వ.నెం.8: ఋణగ్రహీత(లు) & సహ-ఋణగ్రహీత(లు) & హామీదారు(లు) యొక్క పేరు: శ్రీమతి పిల్లి రత్నకుమారి, భర్త: వెంకటేశ్వర్లు (లేటు), డిమాండ్ నోటీసు తేది: 29-11-2024. బకాయిసొమ్ము: **రూ.25,84,953.65/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల ఎనభై నాలుగు వేల తొమ్మిది వందల యాభై మూడు రూపాయలు మరియు అరవై ఐదు పైసలు మాత్రమే)** + ది.30.10.2024 తేదీనుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మరియు ఛార్జీలు. **స్థిరాస్తి యొక్క వివరములు: శ్రీమతి పిల్లి రత్నకుమారి పేరునగల స్థిరాస్తి.** గుంటూరు జిల్లా, తెనాలి రిజిష్ట్రేషన్ జిల్లా, అమర్తలూరు సబ్ జిల్లా, అమర్తలూరు మండలం, తురుమెళ్ళ గ్రామపంచాయతీ, తురుమెళ్ళ గ్రామము, డి.నెం.123-6, డోర్ నెం.2-25 ఈ దిగువ హద్దులలో: **తూర్పు:** 3 అ॥ వెడల్పుగల గల్లీ; **దక్షిణం:** పంచాయతీ రోడ్డు; **పడమర:** గల్లీ; **ఉత్తరం:** బేతల బాపమ్మ యొక్క ఆస్తి. ఈ పై హద్దుల మధ్యలోని 121 చ॥గ॥ (101.17 చ॥మీ॥) విస్తీర్ణముగల స్థలము మరియు అందులోని ప్రతి ఫ్లోర్ 552.41 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనము అన్ని అనుషంగిక హక్కులతో సహా.

తేది: 05-02-2025, 06-02-2025, 07-02-2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

సంపాదకీయం

ఢిల్లీ గుణపాఠం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపొంది దశాబ్దానికిపైగా అధికారంలో ఉన్న ఆమాద్మీ (ఆప్) నుంచి అధికార పీఠాన్ని చేజిక్కించుకుంది. దాదాపు 27 ఏళ్ల తర్వాత రాజధానిలో అధికారం ఆశ బిజెపి నెరవేర్చుకుంది. కాగా కర్ణుడి చావుకు ఎన్ని కారణాలున్నాయో ఆప్ ఓటమికి అంతకుమించిన కారణాలు కనిపిస్తాయి. ఆ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజా వ్యతిరేకత ఒకటి. పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా సహా పలువురు ప్రముఖుల ఓటమి ప్రజల్లో గూడు కట్టుకున్న ఆగ్రహాన్ని తెలుపుతుంది. గత రెండు ఎన్నికల్లో కంటే ఈ సారి పది శాతం ఓట్లను ఆప్ కోల్పోవడం ఆ పార్టీ పట్ల ప్రజల్లో వ్యతిరేకతను ప్రస్ఫుటిస్తుంది. ఆప్ సర్కారు తాను ప్రజలకు ఇచ్చిన పలు వాగ్దానాలను అమలు పర్చడంలో విఫలమైంది. కేజ్రీవాల్, సిసోడియా, జైన్ సహా పలువురిపై బిజెపి ప్రేరేపిత అవినీతి ఆరోపణలను సమర్ధవంతంగా తిప్పికొట్టడంలో వెనకబడింది. ఇ.డి, సిబిఐ వంటి కేంద్ర సంస్థలను ఉసిగొల్పిన బిజెపి రాజకీయ కక్ష సాధింపు చర్యలను ప్రజలకు వివరించే విషయంలో తొట్రుపాటుకు లోనైంది. ఇది బిజెపి ఎక్కుపెట్టిన 'అవినీతి' ప్రచారం ప్రజల్లోకెళ్లడానికి పనికొచ్చింది. ఎన్నికల్లో ఆప్‌కు పోటీగా బిజెపి ఇబ్బడిముబ్బడిగా పారించిన హామీలు, సరిగ్గా అదే సమయంలో బడ్జెట్ సందర్భంగా ఆదాయపన్నులో చేస్తామన్న సవరణలు ఢిల్లీలో ప్రధాన స్రవంతి ఓటర్లయిన మధ్యతరగతిని ఆకర్షించాయి. క్షేత్ర స్థాయికంటా సంఘ పరివారం చేసిన మెజార్టీ మత ఓటర్ల సమీకరణ, ప్రజల్లో చీలిక కోసం చేసిన ప్రచారం ఆప్‌ను ఓటమి వైపు నడిపించాయి.

కేజ్రీవాల్‌ను, ఆప్‌ను రాజకీయంగా బిజెపి ఎంతగా ఇబ్బందులపాల్జేసినా ఆప్ పట్ల ప్రజల మద్దతును అంతగా తగ్గించలేక పోయిందని ఓటింగ్ శాతాన్ని బట్టి అర్థమవుతుంది. మొత్తం 70 స్థానాలుండగా బిజెపికి 48, ఆప్‌కు 22 దక్కాయి. సీట్ల సంఖ్యలో వ్యత్యాసం ఉన్నా బిజెపికి, ఆప్‌కు మధ్య ఓట్ల శాతం 1.99 శాతం మాత్రమే. బిజెపికి 45.56 శాతం ఓట్లు రాగా ఆప్‌కు లభించిన ఓట్లు 43.57 శాతం. దీన్నిబట్టి ఢిల్లీలో వార్ వన్ సైడ్ కాదని, టగ్ ఆఫ్ వార్ నడిచిందని తెలుస్తుంది. హోరా హోరీ పోరు మూలంగానే కేజ్రీవాల్, సిసోడియా, పలువురు ఆప్ మంత్రులు స్వల్ప ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. మరో ముఖ్య విషయమేంటంటే.. బిజెపికి, ఆప్‌కు మధ్య ఉన్న ఓట్ల తేడా కంటే కాంగ్రెస్‌కు ఎక్కువ ఓట్లు రావడం. కాంగ్రెస్ మూడవ సారి కూడా ఢిల్లీలో ఖాతా తెరవలేదు. కానీ ఆ పార్టీకి 6.34 శాతం ఓట్లు వచ్చాయి. గత ఎన్నికల్లో కంటే 2.1 శాతం ఓట్లు ఆ పార్టీకి పెరిగాయి. ఆప్, కాంగ్రెస్ మధ్య అవగాహన ఉన్నట్లయితే బిజెపి గెలుపును నిలువరించొచ్చన్న అభిప్రాయం విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. కేజ్రీవాల్ 4 వేల ఓట్ల వ్యత్యాసంతో బిజెపి అభ్యర్థిపై ఓడిపోగా అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి అంతకంటే ఎక్కువ ఓట్లు వచ్చాయి. సిసోడియాపై బిజెపి 675 ఓట్ల తేడాతో గెలవగా, ఆ స్థానంలో కాంగ్రెస్‌కు 7 వేల ఓట్లు పోలయ్యాయి. ఈ విధంగా దాదాపు 14 స్థానాల్లో బిజెపి గెలిచింది. అంతే సీట్ల తేడాతో ఆప్ అధికారానికి దూరమైంది.

హిందూత్వ, కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్న బిజెపి దేశానికి ప్రమాదం. అటువంటి బిజెపిని రాజకీయంగా, సైద్ధాంతికంగా వెనక్కి కొట్టగలిగేది లౌకిక, ప్రజాతంత్ర శక్తుల ఉమ్మడి వేదిక. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇండియా బ్లాక్ రూపంలో అది ముందుకొచ్చింది. బ్లాక్‌లోని పార్టీల మధ్య కీచులాటలు అంతిమంగా బిజెపికి లాభిస్తున్నాయి. గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అదే జరిగింది. వాటి నుంచి గుణపాఠాలు నేర్వని కారణంగా ఢిల్లీలో సైతం అలాంటి అనుభవమే ఎదురైంది. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు వస్తుండగానే జమ్మూ కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా 'మీలో మీరు కొట్టుకుంటూ ఉండండి..' అన్న వాఖ్య అక్షరాలా నిజం. ఢిల్లీ విజయంతో చంద్రబాబు వంటి వారు ఇక దేశానికి కావాల్సింది మోడీ నమూనానేనంటున్నారు. జార్ఖండ్‌లో అది ఏమైందో ఆ అపర దార్శనికులు వెల్లడిస్తే బాగుంటుంది. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు లౌకిక, ప్రజాస్వామ్య శక్తులు ఎదుర్కొంటున్న సవాళ్లను మరోసారి ఆవిష్కరించాయి.

మహనీయుల మాట

స్నేహం కోసం ప్రాణమివ్వడం
కష్టమేమీ కాదు.
అంతటి త్యాగం చేసే
స్నేహితుణ్ణి పొందటమే కష్టం.
- అరిస్టాటిల్

ప్రజలను అవహేళన చేస్తున్న బడ్జెట్



ప్రభాత్ పట్నాయక్

2025 ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రవేశ పెట్టిన బడ్జెట్ మాదిరిగా శ్రామిక ప్రజా బాహుళ్యపు జీవితాల గురించి ఇంత బాహాటంగా అవహేళన చేసిన బడ్జెట్ స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో ఇంకొకటి రాలేదు. పన్నులను తగ్గించి మధ్య తరగతి వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు చురుకుదనం తీసుకురావడమే ఈ బడ్జెట్ వెనుక వ్యూహం అని ఆర్థిక మంత్రితో సహా ఆర్థిక పండితులందరూ ఒప్పుకుంటారు. అటువంటి వ్యూహం ఫలించాలంటే పన్నుల తగ్గింపు ద్వారా పెరిగే మధ్య తరగతి వినిమయం కాస్తా వేరే ఖాతాల్లో ప్రభుత్వ వ్యయానికి కోత పెట్టడం వలన తగ్గే వినిమయంతో చెల్లు అయిపోకుండా ఉండాలి. అప్పుడు పెరిగిన మధ్య తరగతి వినిమయం మొత్తంగా స్థూల డిమాండ్ స్థాయిని పెంచుతుంది. తద్వారా ఆర్థిక వ్యవస్థకు చురుకుదనం కలుగుతుంది. ఐతే ఇప్పుడు తగ్గించిన పన్నుల వలన ప్రభుత్వం కోల్పోతున్న ఆదాయాన్ని భర్తీ చేయడం కోసం ప్రభుత్వ వ్యయంలో కోత పెడుతున్నారు. 2024-2025తో (సవరించిన అంచనాల ప్రకారం) పోల్చితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ వ్యయం నామమాత్రపు ధరల ప్రాతిపదికన కేవలం 7.4 శాతం మాత్రమే పెరగనుంది. పెరిగే ధరలను పరిగణనలోకి తీసుకుంటే వాస్తవ పెరుగుదల ఏమీ లేనట్టే. అంతే కాదు, వాస్తవానికి దేశ జిడిపితో పోల్చితే తగ్గుతుంది.

ప్రభుత్వ వ్యయం ఎక్కడెక్కడ తగ్గనుందో చూద్దాం. ఆహార సబ్సిడీని నామమాత్రపు ధరల ప్రకారం 3 శాతం మాత్రమే పెంచారు. అంటే 2023-24 వాస్తవ ఖర్చుతో పోల్చితే తగ్గిపోయింది. గ్రామీణ ఉపాధిహామీ పథకానికి 2024-25లో సవరించిన అంచనాల ప్రకారం రూ.86,000 కోట్లు కేటాయించారు. ఇప్పుడూ అంతే కేటాయించారు. అంటే పెరుగుదల ఏమీ లేదన్నమాట. ఇక 2023-24లో వాస్తవంగా రూ.89,154 కోట్లు ఖర్చు చేశారు. ఆ ఏడాదితో పోల్చితే ఇప్పుడు కేటాయింపు పడిపోయింది. జనవరి 25 నాటికి ఉపాధి హామీ బకాయిలు రూ.6950 కోట్లు ఉన్నాయి. ఆ మొత్తాన్ని మినహాయించితే ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ పద్దుకు కోత పెట్టారని స్పష్టమౌతోంది.

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు 2024-25 బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం కన్నా నామమాత్రపు ధరల ప్రకారం 9.5 శాతం పెరుగుదల ఉన్నట్టు లెక్క. అయితే జిడిపితో పోల్చి చూస్తే ఈ పద్దుకు కేటాయింపు తగ్గింది. గత ఏడాది బడ్జెట్‌లో పాఠశాల విద్యకు రూ.73,000 కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.78,600 కోట్లు కేటాయించారు. ఇక్కడ కూడా జిడిపిలో గత ఏడాది కన్నా తక్కువ శాతమే పాఠశాల విద్యకు కేటాయింపు జరిగింది. సాక్ష్యం అంగన్‌వాడీ పోషణ్-2 (గతేడాది కన్నా నామమాత్రపు ధరల ప్రకారం 3.6 శాతమే పెరుగుదల), ప్రధానమంత్రి పోషణ్ (నామమాత్రపు ధరలతో పోల్చినా గతేడాది ఎంత కేటాయించారో ఇప్పుడూ అంతే కేటాయించారు). ఆ విధంగా సామాజిక రంగాలను మొత్తంగా చూసినప్పుడు కేటాయింపులు తగ్గాయి.

సామాజిక రంగానికి కేటాయింపులను తగ్గించడం ద్వారా, ఆహార సబ్సిడీకి, ఉపాధి హామీకి తగ్గించడం ద్వారా మధ్య తరగతి జీతగాళ్ళకు పన్నులలో తగ్గింపులు ఇవ్వడం అంటే సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాలు పొందే పేద, శ్రామిక ప్రజా బాహుళ్యపు కొనుగోలు శక్తికి కోత పెట్టి దానిని మధ్య తరగతిలోని ఒక భాగానికి బదలాయించడమే. ఆ విధంగా చూస్తే 2025-26 బడ్జెట్ మొత్తం ఆర్థిక వ్యవస్థకు ఎటువంటి చురుకుదనాన్నీ తీసుకురాలేకపోగా శ్రామిక వర్గపు పేద జనాన్ని బలిపెట్టి మధ్యతరగతి జీతగాళ్ళకు రాయితీలు ఇచ్చింది. సంపన్న వర్గాలను ఏ మాత్రమూ అంటుకోకుండా పేద శ్రామికుల నుండి కొనుగోలు శక్తిని మధ్యతరగతికి పున:పంపిణీ చేస్తూ, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిని సంతృప్తి పరిచేలా ద్రవ్యలోటును ఏమీ మార్చకుండా కొనసాగించారు. దీనర్ధం మధ్యతరగతి జీతగాళ్ళకు ఏ విధమైన పన్ను రాయితీలూ ఇవ్వకూడదని కాదు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో వారికి రాయితీలు ఇవ్వాలి. ఐతే అందుకోసం నిరుపేద శ్రామికవర్గాన్ని బలి చేయకూడదు కదా. కాని 2025-26 బడ్జెట్ అనుసరించినది ఇదే వ్యూహం. ఈ వ్యూహం వలన ఆర్థిక వ్యవస్థ మందకొడితనాన్ని అధిగమించలేకపోతున్నది కాని ఇందులో మూడు లక్షణాలు ఈ బడ్జెట్‌ను ఎన్‌డిఏ కూటమికి ఆకర్షణీయంగా చేస్తున్నాయి.

మొదటిది: శ్రామిక పేదల కొనుగోలు శక్తిని కుదించడం వలన వారు సాధారణంగా కొనుగోలు చేసే సరుకులకు డిమాండ్ తగ్గిపోతుంది. మామూలుగా ఇటువంటి సరుకులు ఎక్కువగా చిన్న చిన్న ఉత్పత్తిదారుల వద్ద తయారౌతాయి. మధ్య తరగతి కొనుగోల శక్తి పెంచినందువలన వారు కొనుగోలు చేసే సరుకులకు డిమాండ్ పెరుగుతుంది. వీరు కొనుగోలు చేసే సరుకులు ఎక్కువగా సంఘటిత రంగంలో గుత్తాధిపత్య సంస్థలు ఉత్పత్తి చేస్తాయి. అంటే ఈ వ్యూహం వలన గుత్త పెట్టుబడి ప్రయోజనాలు బాగా నెరవేరుతాయి. ఇది మార్క్స్ చెప్పిన "పెట్టుబడి కేంద్రీకరణ" క్రమాన్ని వేగవంతం చేస్తుంది. ఈ క్రమంలో చిన్న పెట్టుబడులను దెబ్బ తీయడం ద్వారా పెద్ద పెట్టుబడి పెరుగుతుంది. నేటి భారతదేశ రాజకీయ రంగంలో కార్పొరేట్-హిందూత్వ కూటమి ఆధిపత్యాన్ని చెలాయిస్తోంది. ఆ కూటమిలోని ఒక స్తంభంగా ఉన్న కార్పొరేట్ల ప్రయోజనాలను ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఈ విధంగా నెరవేరుస్తోంది.

రెండవది: అధికారిక గణాంకాల్లో అసంఘటిత రంగంలో (చిన్న స్థాయి ఉత్పత్తి రంగం) పడిపోతున్న డిమాండ్‌ను, దాని ఫలితంగా తగ్గుతున్న ఉత్పత్తిని సక్రమంగా లెక్కించడం లేదు. ఇక స్వల్పకాలిక అంచనాల దగ్గరకొస్తే కార్పొరేట్ రంగంలో జరిగేదాన్నే మొత్తం ఆర్థిక వ్యవస్థకంతటికీ వర్తింపజేయడం ఒక అలవాటు అయిపోయింది. ఈ విధంగా చేయడం వలన ఆర్థిక వ్యవస్థ చాలా బాగా ఉన్నట్టు లెక్కలు చూపిస్తాయి. కార్పొరేట్లకు మంచి ఫలితాలు వస్తే మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థకంతటికీ మంచి ఫలితాలు వచ్చినట్టే లెక్క. ఈ లెక్కలు చూపించి ఒక పక్కన కార్పొరేట్లను సంతోషపెడుతూనే, ప్రభుత్వం కూడా తాను ఆర్థిక వ్యవస్థను వేగంగా ముందుకు నడిపిస్తున్నట్టు గొప్పలు చెప్పుకోవచ్చు.

మూడవది: మధ్య తరగతికి పన్ను రాయితీలు ఇచ్చినది చాలా స్పష్టంగా కనిపిస్తుంది. కాని, అందుకోసం ఎవరు మూల్యం చెల్లించవలసి వస్తోంది అన్నది మాత్రం బడ్జెట్‌లో స్పష్టంగా కనిపించదు. అందుచేత ఏ పేదల కొనుగోలు శక్తినైతే తాను దెబ్బ తీస్తోందో ఆ పేదల మద్దతును కోల్పోకుండానే మధ్యతరగతి నుండి అదనంగా మద్దతును పొందగలుగుతానని ప్రభుత్వం భావిస్తోంది. పేదల దారిద్ర్యానికి రకరకాల కారణాలను చూపించవచ్చు. తద్వారా బడ్జెట్‌లో అనుసరించిన వ్యూహం గురించి ఆ పేదలు పట్టించుకోకుండా చూసుకోవచ్చు. పైగా, శ్రామిక ప్రజల్లో తన మద్దతు గనుక తగ్గే పరిస్థితి ఉంటే హిందూత్వ వ్యూహాన్ని ఎటుదిరిగీ ముందుకు తేవచ్చు. తద్వారా వారిని తప్పుదోవ పట్టించనూవచ్చు.

బడ్జెట్‌లో అనుసరించిన 'వ్యూహం' గురించి మరీ మనం ఎక్కువగా ఊహించుకుంటున్నామా అని సందేహం రావచ్చు. కాని ఈ మధ్య ఎన్‌డిఏ ప్రభుత్వం తరచూ మధ్యతరగతిని పొగడ్తలతో ముంచెత్తడం చూస్తే అటువంటి అనుమానాలు తొలగిపోతాయి. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో దేశాధ్యక్షులు ద్రౌపది ముర్ము ప్రసంగంలో వర్తమాన అంశాలపై ప్రభుత్వ దృక్పథాన్ని వివరిస్తూ ఆ క్రమంలో మధ్యతరగతిని ఆకాశానికెత్తేశారు. ఆర్థికమంత్రి పదే పదే మధ్య తరగతిని ప్రశంసిస్తూ ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపచేసే శక్తి ఆ తరగతికే ఉందని ప్రకటించారు. ఇవన్నీ పరిశీలించినప్పుడు ఈ బడ్జెట్ ఏదో హడావుడిగా పైపైన యాదృచ్ఛికంగా రూపొందించిన విధానాలను బట్టి తయారైంది కాదని, మధ్య తరగతికి, శ్రామికవర్గ ప్రజానీకానికి మధ్య ఒక చీలికను సృష్టించడం ద్వారా కార్పొరేట్-హిందూత్వ కూటమికి కొంత అదనపు మద్దతును సమీకరించే ఉద్దేశంతో తయారైనదని అర్థమౌతుంది. అదే సమయంలో అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిని కూడా ఇది సంతుష్ట పరుస్తుంది. నయా ఉదారవాద సాంప్రదాయానికి అనుగుణంగా ఈ బడ్జెట్‌లో సంపన్నులపై అదనపు పన్నులేమీ వేయలేదు. ద్రవ్య లోటును కూడా ఏమీ పెంచలేదు.

ఇక్కడే ప్రభుత్వపు దృష్టి బైట పడుతోంది. శ్రామిక ప్రజల ప్రయోజనాలను బలిపెట్టి మధ్య తరగతిలో తన మద్దతును పెంచుకోడానికి ప్రభుత్వం సిద్ధపడుతోంది. అంకెల్లో తన పాలన మెరుగైనదిగా చూపించుకోవడం కోసం అది శ్రామిక ప్రజానీకాన్ని నష్టపరుస్తోంది. పెట్టుబడిదారీ సమాజంలో ఇది తరచూ జరిగేదే. కాని భారతదేశంలో మాత్రం ఇది కొత్తగా జరుగుతోంది. మన దేశంలోని పాలక వర్గాలు ఎప్పుడూ తాము పేద శ్రమజీవుల కోసమే పాటు పడుతున్నట్టు చెప్పుకుంటారు. కాని ఇప్పుడు ప్రభుత్వం తన ప్రాధాన్యతలను బాహాటంగా వెల్లడిస్తోంది. మధ్య తరగతికి ప్రాధాన్యతనిచ్చి శ్రామిక పేదలను శిక్షిస్తోంది.

ఈ "వ్యూహాత్మక నవ్యత్వం" మినహా 2025-26 బడ్జెట్ పాత నయా ఉదారవాద బడ్జెట్ల మాదిరిగానే అదే రోసిపోయిన విధానాన్ని అనుసరించింది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు తగిన ధరను కల్పించాలన్న రైతాంగపు డిమాండ్‌ను అది పట్టించుకోలేదు. ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ కంపెనీలకు 100 శాతం యాజమాన్య వాటాలు కలిగివుండేందుకు అనుమతులిస్తూ వాటికి ఎర్రతివాచీ పరిచి స్వాగతిస్తోంది. తమ వేటాడే "జంతు ప్రవృత్తి"ని ప్రదర్శించమని, భారీగా పెట్టుబడులు పెట్టమని స్వదేశీ గుత్త పెట్టుబడి సంస్థలకు ఉద్బోధలు చేసింది (ఆర్థిక సర్వే మాత్రం వినిమయ వస్తువుల డిమాండ్ చాలా నిరుత్సాహంగా ఉన్నందువల్ల పెట్టుబడులు రావడం లేదని, వేతనాలలో పెరుగుదల లేకుండా, లాభాల వాటా మాత్రం చాలా ఎక్కువగా పెరిగిపోయినందువలన ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయని, అందువల్లే డిమాండ్ మందకొడిగా ఉందని స్పష్టంగానే చెప్పింది).

విదేశీ మదుపుదారులను పొగడ్తలతో ముంచెత్తితే దానివల్ల ఏ ప్రయోజనమూ ఉండదు. కాని అటువంటి పొగడ్తలతో విదేశీ పెట్టుబడులు వస్తాయని, రూపాయి విలువ పతనం ఆగుతుందని ప్రభుత్వం ఆశించివుండొచ్చు. అయితే ఆ ఆశ అడియాసేనని బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రెండు రోజులకే తేలిపోయింది. రూపాయి పతనం ఆగలేదు సరికదా ఫిబ్రవరి 3న అది కోలుకోలేనంతగా దిగజారింది. ఒక డాలరుకు రూ.87 చొప్పున మారకపు రేటు ఆ రోజున పడిపోయింది. ప్రజలలో ఒక సమూహాన్ని అవహేళనా పూర్వకంగా మోసగిస్తూ మరొక సమూహాన్ని ఆకర్షించడానికి, తనను తాను గొప్పగా చిత్రీకరించుకోడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే అది ఆర్థిక సంక్షోభాన్ని ఏమాత్రమూ పరిష్కరించలేదు.

(స్వేచ్ఛానుసరణ)

> **ఇక్కడే ప్రభుత్వపు దృష్టి బైట పడుతోంది. శ్రామిక ప్రజల ప్రయోజనాలను బలిపెట్టి మధ్య తరగతిలో తన మద్దతును పెంచుకోడానికి ప్రభుత్వం సిద్ధపడుతోంది. అంకెల్లో తన పాలన మెరుగైనదిగా చూపించుకోవడం కోసం అది శ్రామిక ప్రజానీకాన్ని నష్టపరుస్తోంది. పెట్టుబడిదారీ సమాజంలో ఇది తరచూ జరిగేదే. కాని భారతదేశంలో మాత్రం ఇది కొత్తగా జరుగుతోంది. మన దేశంలోని పాలక వర్గాలు ఎప్పుడూ తాము పేద శ్రమజీవుల కోసమే పాటు పడుతున్నట్టు చెప్పుకుంటారు. కాని ఇప్పుడు ప్రభుత్వం తన ప్రాధాన్యతలను బాహాటంగా వెల్లడిస్తోంది. మధ్య తరగతికి ప్రాధాన్యతనిచ్చి శ్రామిక పేదలను శిక్షిస్తోంది.**

> **విదేశీ మదుపుదారులను పొగడ్తలతో ముంచెత్తితే దానివల్ల ఏ ప్రయోజనమూ ఉండదు. కాని అటువంటి పొగడ్తలతో విదేశీ పెట్టుబడులు వస్తాయని, రూపాయి విలువ పతనం ఆగుతుందని ప్రభుత్వం ఆశించివుండొచ్చు. అయితే ఆ ఆశ అడియాసేనని బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రెండు రోజులకే తేలిపోయింది. రూపాయి పతనం ఆగలేదు సరికదా ఫిబ్రవరి 3న అది కోలుకోలేనంతగా దిగజారింది. ఒక డాలరుకు రూ.87 చొప్పున మారకపు రేటు ఆ రోజున పడిపోయింది. ప్రజలలో ఒక సమూహాన్ని అవహేళనా పూర్వకంగా మోసగిస్తూ మరొక సమూహాన్ని ఆకర్షించడానికి, తనను తాను గొప్పగా చిత్రీకరించుకోడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే అది ఆర్థిక సంక్షోభాన్ని ఏమాత్రమూ పరిష్కరించలేదు.**

సందర్భం

ఆవిష్కర్తలకే ఆది గురువు

నేడు ఎడిసన్ జయంతి

"మేధావి అంటే ఒక శాతం ప్రేరణ, తొంభై శాతం పరిశ్రమ" అనే నానుడికి నిలువెత్తు రూపం ఎడిసన్ మహాశయుడు. పరాజయాలను సైతం తరవాత కాలంలో విజయాలుగా మలుచుకున్న ఘనత ఆయనకే దక్కింది.

థామస్ అల్వా ఎడిసన్ 1847 ఫిబ్రవరి 11న జన్మించాడు. మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించాడు. ఆయన 1000 పేటెంట్లకు హక్కులు కలిగి ఉన్నాడు. 1889లో పారిస్‌లో గొప్ప వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. అందులో ప్రదర్శించిన వస్తువుల్లో తొంభై శాతానికి పైగా థామస్ ఎడిసన్‌కు చెందినవే. ఎడిసన్ అమెరికా లోని ఓహియో రాష్ట్రానికి చెందిన మిలన్ అనే ప్రాంతంలో జన్మించి మిషిగాన్ రాష్ట్రంలోని పోర్టుహ్యూరాన్ అనే ప్రదేశంలో పెరిగారు. తండ్రి శామ్యూల్ ఆగ్డెన్ ఎడిసన్ జూనియర్ , తల్లి నాన్సీ మాథ్యూస్ ఎడిసన్ లకు ఏడవ, చివరి సంతానం. ఇతని కుటుంబం డచ్ మూలాలు కలిగినది. పదేళ్ళ వయస్సు నాటికి ఆయన సొంతంగా లాబొరేటరీని ఏర్పాటు చేసుకున్నాడు. ఆర్థికంగా నిలదొక్కుకోవటం కోసం రైళ్ళలో న్యూస్ పేపర్లు, స్వీట్లు అమ్మేవాడు. అతి చిన్న వయస్సు లోనే టెలిగ్రాఫ్ నమూనా యంత్రాన్ని తయారు చేశాడు. 1861లో సివిల్ వార్ ప్రబలినప్పుడు ఎడిసన్ "గ్రాండ్ ట్రంక్ హెరాల్డ్" అనే ఓ మోస్తరు న్యూస్ పేపర్ నడిపాడు. ఈ సమయంలోనే ఆయనకు ప్రమాద వశాత్తు చెవుడు వచ్చింది. రైల్వే బోగీలోనే లాబొరేటరీ పెట్టి కొన్ని రోజులు ప్రయోగాలు చేశాడు. పొరపాటుగా అగ్ని ప్రమాదం జరగడంతో రైల్వే అధికారులు ఆయనను దూరంగా ఉంచివేశారు.

1862లో ఎడిసన్ ఒక స్టేషను మాస్టర్ బిడ్డను ప్రమాదం నుంచి రక్షించి అందుకు ప్రతిఫలంగా ఆయన నుంచి టెలిగ్రఫీని నేర్చుకున్నాడు. 1868లో టెలిగ్రాఫ్ పేటెంట్‌ను పొందగలిగారు. బతుకు తెరువు కోసం స్టాక్ ఎక్స్ఛేంజీ టెలిగ్రాఫ్ ఏజన్సీలో పనికి కుదిరాడు. అయితే అవసరార్థం తన టెలిగ్రాఫ్ పరికరాన్ని అమ్ముకున్నాడు. ఏ కొద్ది మొత్తమో లభిస్తుందని అనుకున్న ఎడిసన్ కి నలబై వేల డాలర్లు ముట్టడంతో ఆశ్చర్యపోయాడు. అంతే, అప్పటి నుండి ఆయన ఆవిష్కరణలకు అంతం లేకుండా పోయింది. 1878లో ఎలక్ట్రిక్ బల్బ్‌ను రూపొందించాడు. అది ఆర్థికంగా ఆయనకు మరింత ఎత్తుకు తీసుకెళ్ళింది. థర్మో అయానిక్ ఎమిషన్ గురించి కూడా అదే సమయంలో ఎడిసన్ వెల్లడించాడు. 1887-1889 మధ్య కాలంలో టైప్ రైటర్, ఎలక్ట్రిక్ పెన్, గ్రామ్ ఫోన్, మోషన్ పిక్చర్ కెమేరా...అలాగ ఎన్నింటినో ఆయన రూపొందించాడు. 1931న చనిపోయే నాటి వరకు సరికొత్త ఆవిష్కరణలు కోసం అనుక్షణం ఆరాట పడ్డాడు.

ఎడిసన్ 1877లో ఫోనోగ్రాఫ్‌ను కనిపెట్టాడు. ఈ పరికరాన్ని కనిపెట్టినపుడు ప్రజలు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. ఆయనకు మెన్లో పార్క్ మాంత్రిడు అనే పేరు పెట్టారు.

మనం ప్రయత్నం చేసినంత కాలం విరామం వుంటుంది. కానీ, పరాజయం వుండదు అంటాడు ఎడిసన్. అంగ వైకల్యం, పేదరికం ఇవేవీ మన విజయాలను అడ్డుకోలేవని ఆయన అంటాడు. ఆయన ఆధునిక కాలంలో అనేక ఆవిష్కరణలు చేశాడు. అందుకే ఎడిసన్‌ను ఆవిష్కర్తలకే ఆదిగురువు అని పిలుస్తారు.

- యం.రాం ప్రదీప్,
సెల్ : 9492712836

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

అభిప్రాయం

ఆర్థికావసరాలే ఆసరాగా అవయవ మార్పిడి దందా



హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఇటీవల 'కిడ్నీ రాకెట్' వెలుగు చూడడం రాష్ట్రంలో కలకలం రేపింది. ఇంకెన్ని ఆస్పత్రుల్లో ఇలాంటి దందా నడుస్తున్నదనే అనుమానం వ్యక్తమవుతున్నది. అనేక సార్లు ఇలా అక్రమ అవయవ మార్పిడి ఘటనలు బయట పడుతున్నా...ఈ దందాకు అడ్డుకట్ట పడడం లేదు. అయితే వీటికి పేదలే సమిధలు అవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో కిడ్నీలు ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. తీరా కిడ్నీ తీసుకున్నాక సదరు ముఠాలు వారిని మోసం చేస్తున్నాయి. డబ్బులు చెల్లించకపోవడంతోనో, పోలీసులకు ఫిర్యాదు చేయడంతోనో అవయవ మార్పిడి ఘటనలు అనేకం వెలుగు చూశాయి.

తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ.. ఇలా ప్రతి రాష్ట్రంలోనూ ఇలాంటి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. అనేక సార్లు ముఠాలు పట్టుబడుతున్నాయి. అంతేకాకుండా కిడ్నీ మార్పిళ్ల కోసం పలువురిని విదేశాలకు పంపిన ఘటనలు సైతం వెలుగు చూశాయి. అవయవాలు అవసరమున్న వారు, దానం చేయాలనుకునే వారు ముందుగా జీవన్ దాన్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉంటుంది. అయితే ఇక్కడ అవసరమైనవారు ఎక్కువ, దాతలు తక్కువగా ఉంటున్నారు. అవయవాలకు డిమాండ్ పెరగడంతో డబ్బుల ఆశ చూపి అక్రమ మార్గంలో వాటిని పొందేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో కొందరు ముఠాలుగా ఏర్పడి పేదల ఆర్థిక ఇబ్బందులను ఆసరాగా చేసుకొని.. వారికి డబ్బుల ఆశ చూపి అవయవ దానానికి ఒప్పిస్తున్నారు. అయితే కిడ్నీ వ్యాధిగ్రస్తుడు కుటుంబ సభ్యులు, సమీప బంధువుల నుంచి కిడ్నీని పొందొచ్చు. అయితే ముఠాలు ఎలాంటి బంధుత్వం లేకున్నా వారిని బంధువులుగా చూపించేలా ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసి కిడ్నీ మార్పిడి సర్జరీలు చేయిస్తున్నాయి. గతంలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స కోసం నకిలీ పత్రాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తుండగా.. విజయవాడలోని భవానీపురం తహశీల్దార్ గుర్తించి ఆ దరఖాస్తును తిరస్కరించి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. నకిలీ పత్రాలతో ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మధ్యప్రదేశ్, గుజరాత్‌లో కిడ్నీ మార్పిడి సర్జరీలు చేయిస్తున్న ముఠాను గతంలో ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే అవయవ మార్పిడిలో కిడ్నీ సర్జరీలే ఎక్కువగా ఉండడం గమనార్హం. సోషల్ మీడియా ద్వారానూ కొన్ని ముఠాలు అక్రమ అవయవ వ్యాపారం చేస్తున్నట్లు తెలుస్తున్నది. మానవ అవయవాలను విక్రయించేందుకు ఓ ప్రముఖ ఆస్పత్రి వెబ్‌సైట్‌ను పోలి ఉన్న ఓ నకిలీ వెబ్‌సైట్‌ను కొందరు రూపొందించినట్లు 2023లో అధికారులు గుర్తించారు. ఈ ఘటనలో ఇద్దరు ఆఫ్రికన్ పౌరులతో సహా ఐదుగురిని చెన్నై పోలీసులు బెంగళూరులో అరెస్టు చేశారు.

లక్షల మంది ఎదురు చూపులు

అవయవ మార్పిడి కోసం దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఎదురు చూస్తున్నారు. ఇందులో కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న వారే సుమారు పది లక్షల వరకు ఉంటారని అంచనా. అయితే ఎవరైనా బ్రెయిన్ డెడ్ అయితే...వారి బంధువుల అనుమతితో అవయవ దానం చేయవచ్చు. దేశంలో వివిధ ప్రమాదాల్లో రెండు నుంచి మూడు లక్షల మంది వరకు మరణిస్తున్నారు. అయితే అవయవ దానంపై సరైన అవగాహన లేకపోవడంతో ప్రమాదాల్లో మరణించిన, బ్రెయిన్ డెడ్ అయిన వారి కుటుంబ సభ్యులు ముందుకు రావడం లేదు. దీంతో మృతుల అవయవాలు ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి.

నిబంధనలకు విరుద్ధంగా కిడ్నీ ఇచ్చిన వారు, అమర్చుకున్న వారు, సర్జరీ చేసిన వైద్యులు, అవకాశమిచ్చిన ఆస్పత్రి, మధ్యవర్తులు ఇలా ప్రతి ఒక్కరూ నేరం చేసినట్టేనని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే విచారణ, నేర నిరూపణలో అధికారులు, పోలీసులు విఫలమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వాలు పట్టుబడిన ఆస్పత్రులను సీజ్ చేయడంతో తమ పని అయిపోయినట్టుగా భావించకుండా.. నిరంతరంగా ప్రైవేటు ఆస్పత్రుల్లో తనిఖీలు చేపట్టి, నేరస్తులపై తగు చర్యలు తీసుకోవాలి.

- మహమ్మద్ ఆరిఫ్,
సెల్ : 7013147990

22, 23 తేదీల్లో శిక్షణా తరగతులకు రండి

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు అసెంబ్లీ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఆహ్వానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించే ఎమ్మెల్యేల శిక్షణ తరగతులకు రావాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడును అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఆహ్వానించారు. సోమవారం నాడిక్కడ ఎపి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయ్యన్నపాత్రుడు, రఘురామ కృష్ణరాజు మాట్లాడారు. ఈ నెల 24 నుంచి ఎపిలో బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈలోపు ఎమ్మెల్యేలకు విజయవాడలో ఒక ట్రైనింగ్ క్యాంప్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రాష్ట్రంలో 174 మందిలో 84 మంది మొదటిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని, వారందరికీ చట్టసభల్లో ఎలా వ్యవహరించాలన్న దానిపై శిక్షణ ఇస్తే బాగుంటుందని లోక్‌సభ స్పీకర్‌కు తెలిపామని అన్నారు. అందుకు స్పీకర్ ఓం బిర్లా సానుకూలంగా స్పందించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 61 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరిగాయని, కనీసం ఏడాదికి 75 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు జరపాలని, అప్పుడే సభ్యులు ప్రజా సమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని అన్నారు. వైఎస్ జగన్ మొదట నుంచి అసెంబ్లీకి రాలేదని, కోరినా, ఆయన సమావేశాలకు రావడం లేదని అన్నారు. ఆయన ప్రతిపక్ష నాయకుడు కాదని, ఆయనకు ప్రజలు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని పేర్కొన్నారు. జగన్ కూడా ఎమ్మెల్యేల అవగాహన సదస్సులో పాల్గొనాలన్నారు. సభను హుందాగా జరిపేందుకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. అన్ని పార్టీల శాసన సభాపక్ష నేతలు అవగాహన కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.

KVB Karur Vysya Bank Smart way to bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్ | సత్యనారాయణపురం బ్రాంచ్

డోర్ నెం.23-22-60, శివాలయం వీధి, సత్యనారాయణపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520011. ఫోన్ నెం.0866-2530849, సెల్: 7331136217

బంగారు నగల వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ఈ దిగువ ఉదహరించిన వ్యక్తి మా బ్యాంకు నందు బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణమును తిరిగి చెల్లించలేదు. సదరు వ్యక్తులకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్నాము. సదరు నోటీసులు పంపినప్పటికీ ఖాతరు చేయనందున / నోటీసు వారికి చేరక వాపసు వచ్చినందున / నగలు విడిపించుకోలేక పోయినందున వారి బకాయిలను రాబట్టుకొనుటకు బ్యాంకు నిబంధనలను అనుసరించి **తేది.18-02-2025 మంగళవారం మ॥ 03.00 గం॥లకు** బ్యాంకు ఆవరణములో బహిరంగముగా వేలము వేయుటకు నిర్ణయించడమైనది. **షరతులు:** 1) నోటీసులు చేరనివారు ఇదే ఆఖరు నోటీసుగా భావించవలెను. 2) ఈ ప్రకటన ఖర్చు ఇందులో ఉదహరించిన వారే భరించవలెను. 3) ఎటువంటి కారణము తెలుపకనే వేలము నిలుపుదల చేయుటకు గాని పూర్తి /పాక్షికంగా రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) వేలములో పాల్గొనువారు **రూ.15,000/-** ధరావత్తు చెల్లించవలెను. 5) వేలము పొందినవారు వెంటనే పూర్తి సొమ్ము చెల్లించి నగలు స్వాధీనం చేసుకోవలెను. లేని యెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. 6) బిడ్ మొత్తంపై పన్నును చెల్లించాలి. 7) ఆన్‌లైన్ బిడ్డింగ్ కలదు.

ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	తూకం గ్రా॥ లో
4857952000031677	**మొహమ్మద్ ఇర్ఫాన్ బాషా,** 20-3/2-21/2ఎ, అయోధ్య నగర్ 2వ లేన్, అయోధ్య నగర్, గాంధీ నగర్, విజయవాడ (అర్బన్)	30.00

తేది.10-02-2025 సం/-బ్రాంచి మేనేజర్, సత్యనారాయణపురం శాఖ

Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచి ఆఫీస్: నెం. 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్, హరిహర మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007, ఫోన్ నెం. 0863-233064, మొబైల్: 762507916, ఇ-మెయిల్: guntur@canfinhomes.com, CIN:L85110KA1987PLC008699

స్వాధీనత నోటీసు [రూల్ 8(1)] [స్థిరాస్తి కొరకు]

ఏదైతే, దిగువ సంతకందారుడు అయిన కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ **02-12-2024 తేదీన డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. పిలువబడిన రుణగ్రహీతలు **శ్రీ జడ్డా జ్యోతి రాజు మరియు శ్రీమతి జడ్డా నాగమ్మ** లు నోటీసులో పేర్కొన్న మొత్తం **రూ.20,72,416/- (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల పదహారు మాత్రమే)** రియలైజేషన్ తేది వరకు ఒప్పందం రేటు వద్ద తదుపరి వడ్డీతో సదరు నోటీసు తేదీ నుండి **60 రోజులలోపు** మొత్తాన్ని తిరిగి చెల్లించాలని తెలపడమైనది.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనారు, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా అధీకృత అధికారి అతనికి అందించిన అధికారాలను అధ్యయనం చేస్తూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన ఆస్తిని **07 ఫిబ్రవరి 2025వ తేదీన** దిగువ సంతకందారుడు **స్వాధీనపరుచుకున్నాడు.**

రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు రూ.20,72,416/- (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల పదహారు మాత్రమే)** దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.

తనఖా పెట్టిన ఆస్తి యొక్క షెడ్యూల్:

గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-జిల్లా, పేరెచెర్ల గ్రామ పంచాయితీ ఏరియా, పేరెచెర్ల గ్రామం వద్ద డోర్ నెం. 229, అసెస్సమెంట్ నెం. 552, డోర్ నెం. 5-52, విస్తీర్ణం 217 చ.గ.ల విస్తీర్ణంతో సేల్ డీడ్ నెం. 4676/2015 యావదాస్తి మరియు సరిహద్దులు: **తూర్పు:** జంధ్రాసుపల్లి సాంబ్రాజ్యం మరియు ఇతరులు - 37'-00", **దక్షిణం:** జంధ్రాసుపల్లి యేసు దాస్ ఆస్తి - 53'-00", **పడమర:** బజార్ - 37'-00 ", **ఉత్తరం:** గల్లీ బజార్-53'-00".

తేది: 10-02-2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

మధునగర్ బ్రాంచ్ (1620)
అను కాంప్లెక్స్, మధునగర్, మొగల్‌రాజపురం, విజయవాడ-520010. ఫోన్: 0866-2475015.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) M/s **మెక్వెల్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ పరుచూరి ప్రసాద్ రావు,** ప్లాట్ నెం: 510, సర్వీస్ రోడ్, శ్రీ రామ నిలయం, SN బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008. **(2). శ్రీమతి ఏపూరి విజయలక్ష్మీ, భర్త: ఎ.వి.వి. నారాయణ,** హెచ్ నెం. 7-1-99, సహకార్ నగర్, ఖానాపురం హవేలీ, ఖమ్మం, తెలంగాణ-507002, **(3). శ్రీ ఎ.వి.వి. నారాయణ, తండ్రి: ఏపూరి గోపయ్య,** హెచ్ నెం.7-1-99, సహకార్ నగర్, ఖానాపురం హవేలీ, ఖమ్మం, తెలంగాణ-507002, **(4). శ్రీమతి పి విజయ రత్నం (డైరెక్టర్), భర్త: పి. ప్రసాదరావు,** ప్లాట్. 510, శ్రీ రామ నిలయం, సర్వీస్ రోడ్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008. **(5). శ్రీ పి శివ రామ్, తండ్రి: పి.ప్రసాద్ రావు,** ప్లాట్. 510, శ్రీ రామ నిలయం, సర్వీస్ రోడ్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008, **(6). శ్రీ పి. ప్రసాద రావు, తండ్రి: పరుచూరి రామయ్య,** ప్లాట్. 510, శ్రీ రామ నిలయం, సర్వీస్ రోడ్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008. **(7). శ్రీ మాసినేని శిల్పా శ్రీహర్ష, తండ్రి: పరుచూరి ప్రసాద రావు,** సర్వీస్ రోడ్, శ్రీరామ నిలయం, SN బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008, **(8). శ్రీ కట్టా శ్రీనివాసరావు, తండ్రి: కె. కృష్ణ మూర్తి,** ప్లాట్. 510, శ్రీరామ నిలయం, సర్వీస్ రోడ్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008, **(9).** M/s **గాయత్రి ఇంజనీర్స్, ప్రొప్రయిటర్: కట్టా శ్రీనివాస రావు,** సర్వే నెం. 42 & 43, ప్లాట్ నెం. 13, ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ ఏరియా, కొండపల్లి ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521228, **(10). శ్రీ వెంకట్ గ్రానైట్స్, ప్రొప్రయిటర్: ఎ. విజయ లక్ష్మి, భర్త: ఎ.వి.వి. నారాయణ,** సర్వే నెం. 284/E, కైకొండాయిగూడెం, మల్లెమడుగు మండలం, ఖమ్మం రూరల్, ఖమ్మం జిల్లా-507002.

డియర్ సర్/మేడమ్

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ 30 రోజుల ప్రకటన.

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గౌరవనీయ హైకోర్టు, హైదరాబాద్ న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా అమ్మకపు నోటీసు ప్రచురణ తేదికి ముందుగా, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి తనఖాదారునికి 30 రోజుల ప్రత్యేక నోటీసు జారీచేయబడుచున్నది.

లోను అకౌంట్ M/s **మెక్వెల్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్** వారిని బకాయి **అకౌంట్ నెం. 0775256010219** క్రింద **రూ. 26,69,46,269.55 (అక్షరాల ఇరవై ఆరు కోట్ల అరవై తొమ్మిది లక్షల నలభై ఆరు వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయలు మరియు యాభై పైసలు), అకౌంట్ నెం.1620755000026** క్రింద **రూ. 50,88,197.94 (అక్షరాల యాభై లక్షల ఎనభై ఎనిమిది వేల నూట తొంభై ఏడు రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు) మరియు అకౌంట్ నెం. 170003231792** క్రింద **రూ. 2,26,19,856.33 (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఆరు లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయలు మరియు ముప్పై మూడు పైసలు)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్, మధునగర్ బ్రాంచ్** అధీకృత అధికారి **తేది 02.04.2024న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 04.07.2024** న మీ సెక్యూర్డ్ ఆస్తులను **లాంఛనాత్మక/భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ప్రజాశక్తి (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.08.07.2024 న ప్రచురించడమైనది.**

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు **డిమాండ్ నోటీసు తేది. 02.04.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి అకౌంట్ నెం. 0775256010219 క్రింద రూ. 26,69,46,269.55 (అక్షరాల ఇరవై ఆరు కోట్ల అరవై తొమ్మిది లక్షల నలభై ఆరు వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయలు మరియు యాభై పైసలు), అకౌంట్ నెం.1620755000026 క్రింద రూ. 50,88,197.94 (అక్షరాల యాభై లక్షల ఎనభై ఎనిమిది వేల నూట తొంభై ఏడు రూపాయలు మరియు తొంభై నాలుగు పైసలు) మరియు అకౌంట్ నెం. 170003231792 క్రింద రూ. 2,26,19,856.33 (అక్షరాల రెండు కోట్ల ఇరవై ఆరు లక్షల పంతొమ్మిది వేల ఎనిమిది వందల యాభై ఆరు రూపాయలు మరియు ముప్పై మూడు పైసలు)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తేది:01.02.2025, ప్రదేశం:విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఉన్నత విద్యా సంస్థల జిఇఆర్‌లో

తమిళనాడు, హిమాచల్, ఉత్తరాఖండ్, కేరళ టాప్

న్యూఢిల్లీ : ఉన్నత విద్యా సంస్థల్లో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జిఇఆర్)లో 2021-22 సంవత్సరానికి గాను తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, కేరళ ఉత్తమ ప్రదర్శన కనబర్చాయి. ఈ విషయాన్ని సోమవారం విడుదల చేసిన నీతి ఆయోగ్ నివేదిక వెల్లడించింది. 'రాష్ట్రాలు, రాష్ట్ర ప్రభుత్వ విశ్వ విద్యాలయాల ద్వారా నాణ్యమైన ఉన్నత విద్యను విస్తరించడం' పేరుతో ఈ నివేదికను విడుదల చేశారు. ఉన్నత విద్యా సంస్థల్లో (జిఇఆర్) సాధనలో ఛత్తీస్‌గఢ్, నాగాలాండ్, జార్ఖండ్, బీహార్ వెనకబడ్డాయని నివేదిక తెలిపింది. ఫ్రంట్ రన్నర్స్ కేటగిరిలో సిక్కిం, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, కర్ణాటకలను నివేదిక చేర్చింది. ఈ నివేదికను నీతి ఆయోగ్ వైస్-చైర్మన్ సుమన్ బేరీ విడుదల చేశారు. ఈ నివేదిక ప్రకారం తమిళనాడు, గోవా, కర్ణాటకల్లో విశ్వ విద్యాలయాల్లో విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి అతి తక్కువగా ఉండగా, జార్ఖండ్, బీహార్‌ల్లో ఈ నిష్పత్తి అతి ఎక్కువగా ఉంది. దేశంలో అతి తక్కువగా బీహార్ తన జిఎస్‌డిపిలో కేవలం 1.56 శాతాన్నే ఉన్నత విద్యపై ఖర్చు చేసింది. ఇక, కళాశాల సాంద్రత (ఒక లక్ష అర్హత కలిగిన జనాభాకు కళాశాల సంఖ్య)లో 66తో కర్ణాటక మొదటి స్థానంలో ఉంది. ఇది జాతీయ సగటు కంటే రెండు రెట్లు ఎక్కువ కావడం విశేషం. ఈ జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, కేరళ ఉన్నాయి. ఈ జాబితాలో మణిపూర్ చివరి స్థానంలో ఉంది. దేశంలో మొత్తంగా 1,168 విశ్వవిద్యాలయాలు ఉండగా, వీటిల్లో 495 రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు (ఎస్‌పియు) ఉన్నాయి. కర్ణాటకలో అత్యధికంగా 43 ఎస్‌పియులు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వ అప్పుల కుప్ప

- రూ.200.16 లక్షల కోట్ల అప్పు
- జిడిపిలో 56.1 శాతం అప్పు
- లోక్‌సభలో కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ అప్పులు కుప్పగా రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. 2025-26 బడ్జెట్ అంచనాల ప్రకారం రూ.200.16 లక్షల కోట్లకు అప్పు పెరగనుంది. ఇది జిడిపిలో 56.1 శాతంగా నమోదైంది. సోమవారం లోక్‌సభలో సిపిఐ ఎంపి కె సుబ్బరాయన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ అప్పులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 2018-19లో రూ.93.26 లక్షల కోట్ల ఉన్న కేంద్ర ప్రభుత్వ అప్పు, 2025-26 నాటికి రూ.200.16 లక్షల కోట్లకు పెరగనుందని పేర్కొన్నారు.

ఏడాది	అప్పు (రూ.లక్షల కోట్లు)
2018-19	రూ. 93.26
2019-20	రూ. 105.07
2020-21	రూ. 121.86
2021-22	రూ. 138.66
2022-23	రూ. 156.02
2023-24	రూ. 171.70
2024-25	రూ. 185.11
2025-26	రూ. 200.16

పెరుగుతున్న కుటుంబ అప్పు.. తగ్గుతున్న పొదుపు

దేశంలో కుటుంబాల అప్పు పెరుగుతుంది. మరోవైపు కుటుంబాల పొదుపు తగ్గుతుంది. లోక్‌సభలో ఎంపి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. తలసరి ఒక కుటుంబ అప్పు 2019లో రూ.46,898 ఉండగా, 2024 నాటికి రూ.86,713 పెరిగింది. ప్రతియేడాది కుటుంబాల అప్పులు పెరుగుతూనే ఉన్నాయి. మరోవైపు కుటుంబాల పొదుపు 2020-21లో జిడిపిలో 22.7 శాతం కాగా, 2022-23 నాటికి 18.4 శాతానికి తగ్గింది.

ఏడాది	తలసరి కుటుంబ అప్పు	జిడిపిలో వాటా (శాతం)
2019	రూ. 46,898	32.9
2020	రూ. 52,090	34.7
2021	రూ. 57,306	39.1
2022	రూ. 63,000	36.5
2023	రూ. 73,887	37.9
2024	రూ. 86,713	41.0

ఏడాది	కుటుంబాల పొదుపు (జిడిపిలో శాతం)
2020-21	22.7
2021-22	20.1
2022-23	18.4

బ్యాంకుల్లో క్లర్క్, సబ్ స్టాఫ్ పోస్టుల కుదింపు

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో క్లర్క్, సబ్‌స్టాఫ్ పోస్టులు కుదించారు. లోక్‌సభలో కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో వివరాలు వెల్లడించారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు (పిఎస్‌బి)ల్లో 2017లో క్లర్క్ పోస్టులు 2,69,271 ఉండగా, 2025 జనవరి 1 నాటికి 2,48,173 పోస్టులకు తగ్గాయి. అంటే, 21,098 పోస్టులను కుదించారు. అలాగే సబ్‌స్టాఫ్ పోస్టులు 2017లో 1,19,288 ఉండగా, 2025 జనవరి ఒకటి నాటికి 88,851 పోస్టులకు తగ్గాయి. అంటే, 30,437 పోస్టులు కుదించారు.

పెరిగిన అన్ని రాష్ట్రాల అప్పులు

అన్ని రాష్ట్రాల అప్పులు పెరుగుతున్నాయి. లోక్‌సభలో కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అప్పులు 2016లో జిడిపిలో 23.7 శాతం కాగా, 2025 నాటికి 28.8 శాతానికి పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో అప్పు 2016లో జిఎస్‌డిపిలో 24.5 శాతం కాగా, 2025 నాటికి జిఎస్‌డిపిలో 34.7 శాతానికి పెరిగింది. అలాగే తెలంగాణ అప్పు 2016లో జిఎస్‌డిపిలో 15.7 శాతం కాగా, 2025 నాటికి జిఎస్‌డిపిలో 26.2 శాతానికి పెరిగింది.

ఏడాది	జిఎస్‌డిపిలో ఎపి అప్పు శాతం
2016	24.5
2017	37.2
2018	29.2
2019	30.3
2020	33.2
2021	36.1
2022	33.1
2023	33.1
2024	34.3
2025	34.7

నామినేటెడ్ పోస్టుల వర్గీకరణకు సవరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్లు, బోర్డులు, సంస్థల ఛైర్మన్‌లు, డైరెక్టర్ల (నామినేటెడ్ పోస్టులు)కు చెల్లించే వేతనాలు, అలవెన్సులకు సంబంధించి గత నెలలో ఇచ్చిన ఉత్తర్వులకు ప్రభుత్వం సవరణలు చేసింది. ఈ మేరకు జిఎడి ముఖ్యకార్యదర్శి ముకేష్ కుమార్ మీనా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్లు, బోర్డులు, సంస్థలను ప్రభుత్వం ఎ, బి కేటగిరీలుగా విభజించింది. గతంలో ఎ కేటగిరిలో ఉన్న ఎపి పద్మాశాలీ సంక్షేమ అభివృద్ధి సంస్థ, ఎపి యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థలను ప్రస్తుతం బి కేటగిరిలోకి చేర్చగా, గతంలో బి కేటగిరిలో ఉన్న ఎపి బయోడైవర్సిటీ బోర్డు, ఎపి స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్, ఎపి టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్, ఎపి ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్, ఎపి ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీలను ప్రస్తుతం ఎ కేటగిరిలో చేర్చారు. వీటితోపాటు ఎ కేటగిరిలో కొత్తగా ఎపిఎంఎస్ఐడిసి, ఎపి కల్చరల్ మిషన్, ఎపి గ్రంథాలయ పరిషత్, ఎపి నాటక అకాడమి, ఎపి పోలీస్ హౌసింగ్ బోర్డును చేర్చగా, బి కేటగిరిలో ఎపి కొప్పుల వెలమ, రజక, కాపు, మాల, అగ్నికుల క్షత్రియ, నాయీ బ్రాహ్మణ, వాల్మీకి బోయ సంక్షేమ అభివృద్ధి సంస్థలు, అన్నమయ్య, రాజమండ్రి, అనంతపూర్ - హిందూపురం, కాకినాడ, మచిలీపట్నం, శ్రీకాకుళం, విశాఖపట్నం మెట్రో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను చేర్చారు. వీరికి చెల్లించే వేతనాలు, ఇతర అలవెన్సులు యథాతథంగా ఉన్నాయి. ఎ కేటగిరిలో ఉన్న సంస్థల ఛైర్మన్‌లకు వేతనం, అలవెన్సులు కలిపి మొత్తం రూ.2,77,500, బి కేటగిరిలోని సంస్థల ఛైర్మన్‌లకు రూ.1,93,500 చెల్లించనున్నారు.

ఫ్రాన్స్‌కు చేరుకున్న మోడీ

పారిస్ : రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఫ్రాన్స్‌కు చేరుకున్నారు. పారిస్ విమానాశ్రయంలో మోడీకి అధికారులు ఘన స్వాగతం పలికారు. ఫ్రాన్స్ కాలమానం ప్రకారం సోమవారం జరిగే కీలకమైన ఎఐ సమ్మిట్‌లో మోడీ పాల్గొననున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షులు ఎమ్యూనల్ మాక్రాన్‌తో ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు. ఎలైసీ ప్యాలస్‌లో జరిగే విందుకు కూడా హాజరవుతారు. ఈ విందులో ఫ్రాన్స్ అధికారులతో పాటు ప్రముఖ టెక్ సంస్థల సిఇఒలు కూడా పాల్గొం టా రు. మోడీకి ఇది ప్రధానిగా 6వ ఫ్రాన్స్ పర్యటన.

దాడి చేసిన వారిపై కఠిన చర్యలు

- రంగరాజన్‌ను ఫోన్లో సిఎం రేవంత్ పరామర్శ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రామరాజ్య స్థాపనకు సహకరించలేనన్న చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధానార్చకుడు రంగరాజన్‌పై రామరాజ్యం ప్రతినిధుల దాడిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. బాధితునికి సోమవారం ఆయన ఫోన్ చేసి ఘటనపై ఆరాపై ఆరా తీశారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. బిఆర్‌ఎస్ పార్టీ నేతలు కెటిఆర్, సబితా ఇంద్రారెడ్డి తదితరులు సోమవారం రంగరాజన్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. రంగరాజన్‌పై దాడిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఖండించారు.

ఆరుగురు అరెస్టు

రంగరాజన్‌పై దాడి చేసిన ప్రధాన నిందితుడు వీరరాఘవరెడ్డి, ఇద్దరు మహిళలు సహా మొత్తం ఆరుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు రాజేంద్రనగర్ డిసిపి సీహెచ్.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీర రాఘవరెడ్డి తూర్పుగోదావరి జిల్లా కొప్పవరం గ్రామానికి, మిగిలిన నిందితులు ఖమ్మం, నిజామాబాద్‌కు చెందినవారని పేర్కొన్నారు. తమకు ఆర్థికంగా సాయం చేయాలని, రామరాజ్యంలో సభ్యులను చేర్పించాలని రంగరాజన్‌ను వారు డిమాండ్ చేశారని, ఇందుకు నిరాకరించడంతో ఆయనపై దాడి చేశారని డిసిపి వివరించారు.

2024 లోక్‌సభ ఎన్నికల కోసమే ఇండియా బ్లాక్

- కాంగ్రెస్ నాయకులు మాణిక్యం ఠాగూర్



న్యూఢిల్లీ : 2024 లోక్‌సభ ఎన్నికల కోసమే ఇండియా బ్లాక్ ఏర్పాటైందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాణిక్యం ఠాగూర్ స్పష్టం చేశారు. తాజాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి, బిజెపి గెలుపునకు కాంగ్రెస్సే కారణమన్న విమర్శల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌ను ఇతర పార్టీలు తప్పుగా విమర్శిస్తున్నాయని, నిజానికి ఇండియా బ్లాక్‌ను విచ్ఛిన్నం చేసిన పార్టీపై ఈ విమర్శలు చేయాలని ఠాగూర్ సూచించారు. ఎన్నికల్లో ఆప్ ఒంటరిగా పోటీ చేస్తుందని గత ఏడాది డిసెంబర్ 1నే కేజ్రీవాల్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, మోడీ వ్యతిరేక శక్తులను ఏకం చేయడానికి ఇండియా బ్లాక్‌ను ఏర్పాటైందని మాణిక్యం ఠాగూర్ తెలిపారు. ఇండియా బ్లాక్‌కు కాంగ్రెస్ మద్దతుగానే ఉందని పేర్కొన్నారు. లోక్‌సభలో రాహుల్ ఇటీవల మాట్లాడుతూ ప్రత్యామ్నాయ విధానాల గురించి మాట్లాడారని, అయితే దాన్ని కాంగ్రెస్ విధానం అని పేర్కొనలేదని, ఇండియా బ్లాక్ విధానంగానే చెప్పారని గుర్తు చేశారు. 2024 లోక్‌సభ ఎన్నికల కోసం ఇండియా బ్లాక్ ఏర్పాటైనా, ఆ ఎన్నికల్లో కూడా ఇండియా బ్లాక్ ఎన్నికల వ్యూహం అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా లేదని వెల్లడించారు. ఢిల్లీలో ఆప్‌కు, కాంగ్రెస్‌కు మధ్య అవగాహన ఉన్నా.. పంజాబ్‌లో ఆ విధంగా లేదని చెప్పారు.

kotak

కోటక్ మహీంద్రా ప్రైమ్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీస్: 27బికెసి, సి-27, జి-బ్లాక్, బాంద్రా కుర్ల కాంప్లెక్స్, బాంద్రా(ఇ), ముంబయి-400051.
బ్రాంచ్ ఆఫీస్: నెం.6-3-11-7-301, 3వ అంతస్తు, బిఆర్‌ఆర్ కాంప్లెక్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

స్వాధీనతా ప్రకటన ((రూల్ 8(1))

ఏదైతే, క్రింది సంతకందారుడు **కోటక్ మహీంద్రా ప్రైమ్ లిమిటెడ్ (కెఎంపిఎల్)** (ఇకమీదట "కెఎంపిఎల్/ కంపెనీ"గా పేర్కొనబడును) తేది.03 జూలై, 2024నాటి బోర్డు రిజల్యూషన్ ఆధారంగా దీని రిజిష్టర్డు ఆఫీస్:27 బికెసి, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం.సి-27, 'జి'బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా ఈస్ట్, ముంబయి-400051 మరియు దాని బ్రాంచ్ ఆఫీస్‌లో ఒకటి:నెం.6-3-11-7 301, 3వ అంతస్తు, బిఆర్‌ఆర్ కాంప్లెక్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ,హైదరాబాద్-500082 యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3)తో చదువగల సెక్షన్స్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తం **13 నవంబర్, 2024** నాటికి **రూ.1,55,65,163.17/-(రూపాయలు ఒకకోటి యాభైఐదు లక్షల అరవైఐదువేల ఒకవంద అరవైమూడు & పదిహేడు పైసలు మాత్రమే)** (ఈ మొత్తంలో 13 నవంబర్, 2024 వరకు వర్తించు వడ్డీతో కలిపి ఉంది) తిరిగి చెల్లించమని రుణగ్రహీతలు **శ్రీ కె.వెంకట కిషోర్ తండ్రి నరసింహారావు (రుణగ్రహీత),** 4-29-21ఏ, మున్నంగి సుబ్బారావు వీధి, ఈటి కాలనీ, ఈతానగర్, తెనాలి, గుంటూరు, గుంటూరు-522201. **శ్రీమతి కన్నెగంటి కృష్ణ లత భర్త కె.వెంకట కిషోర్ (సహ-రుణగ్రహీత),** 4-29-21ఏ, మున్నంగి సుబ్బారావు వీధి, ఈటికాలనీ, ఈతానగర్, తెనాలి, గుంటూరు, గుంటూరు-522201 వారిని కోరుతూ **20.11.2024 తేదినాటి డిమాండ్ నోటీసు** జారీచేయడమైనది.

రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవ గల చట్టంలోని సెక్షన్ 13 యొక ఉప-సెక్షన్(4) క్రింద అతనికి సంక్ర మించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **06 ఫిబ్రవరి, 2025న స్వాధీనంలోకి తీసుకోవడమైనది.**

ప్రత్యేకంగా రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో లావాదేవీలను జరపదలచిన వారు కెఎంపిఎల్ వారికి **13 నవంబర్, 2024** నాటికి **రూ.1,55,65,163.17/-(రూపాయలు ఒకకోటి యాభైఐదు లక్షల అరవైఐదువేల ఒకవంద అరవైమూడు & పదిహేడు పైసలు మాత్రమే)** (ఈ మొత్తంలో 13 నవంబర్, 2024 వరకు వర్తించు వడ్డీతో కలిపి ఉంది) మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది. సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ (8) నియమాల క్రింద రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

స్థిరాస్తికి సంబంధించిన వివరణ:

మున్సిపల్ ఏరియా, తెనాలి, తెనాలి సబ్-రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా పరిధిలోని వార్డ్ నెం.12, బ్లాక్ నెం.8, టిఎస్ నెం.483, 482, అసెస్మెంట్ నెం.1028035227, డోర్ నెం.4-29-21ఏ కలిగియున్న ఆర్‌సిసి బిల్డింగ్‌తోపాటుగా సైట్ యొక్క 212.33చ.గ.లు లేదా 187.47 చ.మీ.ల విస్తీర్ణం కలిగియున్న స్థలం మొత్తం భాగం. సరిహద్దులు: సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: **తూర్పు:** ప్లాట్ నెం.10కు 30 అ.లు, **పడమర:** 15 అ.ల వెడల్పు జాయింట్ బజార్ 30.8అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.7కు 63 అ.లు, **దక్షిణం:** తుమ్మల ప్రమీల ఆస్తి- 63 అ.లు

తేది:06-02-2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ కోటక్ మహీంద్రా ప్రైమ్ లిమిటెడ్

స్వాధీనతా ప్రకటన **డిసిబి బ్యాంక్**

ఏదైతే, దిగువ సంతకందారు అయిన డిసిబి బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ సదరు నోటీసు రసీదు తేది నుండి 60 రోజులలోగా క్రింద పేర్కొన్న పట్టికలోని మొత్తాన్ని దానిపై తదుపరి వడ్డీతో తిరిగి చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు (రుణగ్రహీతలు మరియు సహ రుణగ్రహీతలు) కోరుతూ డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది.

రుణగ్రహీత మరియు సహ రుణగ్రహత పేర్కొన్న మొత్తమును తిరిగి చెల్లించడంలో విఫలమయినందున, రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ రూల్స్ 2002 యొక్క సెక్షన్ 14(1)తో చదువుతూ రూల్ 8తో కూడా చదువుతూ సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద దిగువసంతకాదారు తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్థి (స్థిరాస్తి వివరణ) తో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు డిసిబి బ్యాంక్ లిమిటెడ్‌కు మొత్తం మరియు దానిపై వడ్డీ, ఖర్చులు చెల్లించి జరుపవచ్చు.

రుణగ్రహీతలు జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

1	లాంఛనప్రాయ స్వాధీనతా తేది 04 ఫిబ్రవరి, 2025
డిమాండ్ నోటీసు తేది	31-07-2024
రుణగ్రహీత(లు) మరియు (సహ రుణగ్రహీతలు) పేరు	శ్రీ. షేక్ అతావుల్లా, మెసెర్స్.తముసుమ్ గోల్ కవరింగ్ వర్క్స్, ప్రొప్రైటర్ శ్రీ.అతావుల్లా మరియు శ్రీమతి. ఖాజా షేక్ ద్వారా ప్రాతినిధ్యం
లోన్ అకౌంట్ నం.:	DRBLVIA00461927/DRBLVIA00519245
బకాయి మొత్తం	31 జులై, 2024 నాటికి రూ.30,36,199.60/- (ముప్పై లక్షల ముప్పై ఆరు వేల ఒక వందా తొంభై తొమ్మిది రూపాయల అరవై పైసలు మాత్రమే)
స్థిరాస్తి వివరణ	కృష్ణాజిల్లా, మచిలీపట్నంలో కలిగి ఉన్న మచిలీపట్నం హౌసింగ్ బోర్డు ఆర్.ఎస్.నం.206, 207 మరియు 208, ప్లాట్ నం.22, డో.నం.15/546-ఎమ్ఐజి-192-1 దానిపై ఆర్.సి.సి. భవనం స్థలం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కొలత 158.44 చ.గ.లు. మరియు హద్దులు : తూర్పు : ప్లాట్ నం.23 ఆస్తి, పడమర : ప్రైవేటు స్థలం మరియు రోడ్డు, దక్షిణం : 20' వెడల్పు రోడ్డు, ఉత్తరం : ఇతరుల ఆస్తి (సెక్యూర్డ్ అసెట్స్)
2	లాంఛనప్రాయ స్వాధీనతా తేది 04 ఫిబ్రవరి, 2025
డిమాండ్ నోటీసు తేది	09-10-2024
రుణగ్రహీత(లు) మరియు (సహ రుణగ్రహీతలు) పేరు	శ్రీ.జమీర్ సయ్యద్ మరియు శ్రీమతి. రేష్మా సయ్యద్
లోన్ అకౌంట్ నం.:	DRHLVIA00550637
బకాయి మొత్తం	09 అక్టోబరు, 2024 నాటికి రూ.28,06,103/- (ఇరవై ఎనిమిది లక్షల ఆరు వేల ఒక వందా మూడు రూపాయలు మాత్రమే)
స్థిరాస్తి వివరణ	కృష్ణాజిల్లా, పెదన గ్రామం వద్ద ఉన్న వార్డు నం.5, మూల్యాంకనం నం.1072001470, ఆర్.ఎస్.నం.598/1ఎ డో.నం.5-216 మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ కొలత 151 చ.గ.లు. మరియు హద్దులు : తూర్పు : మహమ్మద్ యూసఫ్ ఆస్తి, దక్షిణం : షేక్ అబ్దుల్లా ఆస్తి, పడమర : ఉమ్మడి మార్గం, ఉత్తరం : ఇతరుల ఆస్తి (సెక్యూర్డ్ అసెట్స్)

తేది:11.02.2025 డిసిబి బ్యాంక్ లిమిటెడ్ తరపున
ప్రదేశం : కృష్ణ అధీకృత అధికారి

సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 (ది యాక్ట్) మరియు ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ లోని సెక్షన్ 13 (2) కింద నోటీసు

వ. సంఖ్య	రుణగ్రహీత(ల) పేరు (ఎ)	తాకట్టు ఆస్తి వివరాలు (బి)	ఎన్‌పిఎ తేదీ (సి)	బకాయివున్న మొత్తం (రూ.) (డి)
1.	రుణ ఖాతా నం. HLAPHYD00314247 1. విజయ రత్నం పర్చూరి అలియాస్ పర్చూరి విజయ రత్నం 2. మెక్‌వెల్ కన్‌స్ట్రక్షన్స్ (దాని భాగస్వాముల ద్వారా) 3. ప్రసాద రావు పర్చూరి	గుణదల మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, ఆర్. ఎస్ నం. 392/1బి, 392/1, కృష్ణా జిల్లా, విజయవాడ - 520008, ఆంధ్రప్రదేశ్ చిరునామాలోని డోర్ నం. 54-14-21లో తరువాత నిర్మించిన భవనంతో కలిపి 641.3 చదరపు గజాలు లేదా 536.21 చదరపు మీటర్ల విస్తీర్ణం.	31.10.2024	23.01.2025 నాటికి రూ. 2,65,78,283.63/- (రెండు కోట్ల అరవై అయిదు లక్షల డెబ్బై ఎనిమిది వేల రెండు వందల ఎనభై మూడు రూపాయలు మరియు అరవై మూడు పైసలు మాత్రమే)

పైన పేర్లు ఇవ్వబడిన రుణ గ్రహీత(లు) రుణ ఖాతా(ల)లో ఆర్థిక క్రమశిక్షణను పాటించడంలో విఫలమయ్యారు మరియు కంపెనీ నిర్వహించే మామూలు వ్యాపార నిర్వహణలో తేలిందేమిటంటే నిర్వహించబడే ఖాతాల పుస్తకాల ప్రకారం, బకాయివున్న మొత్తాన్ని కాలమ్ డి సూచిస్తోంది.

రుణ గ్రహీత(లు) అప్పు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో పదేపదే విఫలమవుతున్న కారణంగా, రెగ్యులేటరి అథారిటి జారీచేసిన ఆస్తుల వర్గీకరణకు సంబంధించిన మార్గదర్శకాల లోపల సదరు రుణ ఖాతాను కంపెనీ నిరర్థక ఆస్తిగా వర్గీ కరించడమైనది (కాలమ్ సిలో తేదీ నాటికి ఉన్నట్లుగా). అనంతరం, ప్రతి రుణగ్రహీతకు చట్టంలోని సెక్షన్ 13 (2) ప్రకారం నోటీసులు కూడా జారీచేయడమైనది.

పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుంచి 60 రోజుల లోపల అప్పటి వరకు అయినవడ్డీ, ఖర్చులు మరియు చార్జీలతో సహా, పైన కాలమ్ డి లో సూచించబడిన చెల్లించవలసిన బకాయిలు మొత్తాన్నీ చెల్లించడం ద్వారా కంపెనీ పట్ల ఉన్న అతని/ఆమె బాధ్యతలను పూర్తిగా నెరవేర్చవలసిందిగా పై రుణగ్రహీత(లు)ను కంపెనీ కోరుతోంది, అలా చెల్లించని పక్షంలో, పైన కాలమ్ బిలో తెలియజేసిన తనఖాఆస్తిని స్వాధీనం చేసుకునేందుకు కంపెనీకి హక్కువుంది మరియు చట్టంలో కంపెనీకి లభించే ఎలాంటి ఇతర చర్యలను కూడా తీసుకుంటుంది.

సర్ఫేయిసి చట్టం సెక్షన్ 13 లోని ఉప-సెక్షన్ (8) నిబంధనల ప్రకారం, ''బహిరంగ వేలం ద్వారా, ప్రజల నుంచి కొటేషన్స్, టెండర్ పిలవడం ద్వారా లేదా ప్రైవేట్ ట్రీటీ ద్వారా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విక్రయించేందుకు నోటీసు ప్రచురితమైన తేదీ వరకు సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే అయిన వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో పాటు అవుట్‌స్టాండింగ్ బకాయిల పూర్తి మొత్తాన్ని రుణగ్రహీత సమర్పించవచ్చు. పైన తెలియజేసిన చట్టబద్ధంగా ప్రిస్క్రయిబ్ చేసిన కాల వ్యవధి లోపు సెక్యూర్డ్ ఆస్తిని రిడీమ్ చేసుకోవడంలో రుణగ్రహీత విఫలమైతే, ఆస్తిని రిడీమ్ చేసుకునేందుకు రుణగ్రహీతకు హక్కు లేదని కూడా గమనించాలి.''

సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13లోని ఉప-సెక్షన్ (13) నిబంధనల ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ నుంచి ముందుగా రాతపూర్వక సమ్మతి లేకుండా, నోటీసులో ప్రస్తావించిన సెక్యూర్డ్ ఆస్తులు వేటినైనా విక్రయం, లీజు లేదా ఇతరత్రా (తన వ్యాపారం యొక్క సాధారణ కోర్సులో కాకుండా ఇతరత్రా) బదిలీచేయకుండా మిమ్మల్ని ఇందుమూలంగా నిషేధించడమైనది.

సమ్మాన్ క్యాపిటల్ లిమిటెడ్ కోసం
(గతంలో ఇండియాబుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)
స్థలం : విజయవాడ అధీకృత అధికారి

AXIS BANK LIMITED

రీటైల్ లెండింగ్ మరియు చెల్లింపు గ్రూపు (లోకల్ ఆఫీస్/శాఖ) :
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిపిసి-నెల్లూరు/ 22/1223/ఎ-1, 1వ అంతస్తు/జి టి రోడ్డు/ నెల్లూరు-524003.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ (3)తో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద)

ఏదైతే, మీ అభ్యర్థన పై దిగువ పేర్కొన్న వ్యక్తి(లు) బ్యాంకు పేరున ఇంటరెస్ట్ చూపి దాని ద్వారా వివిధ ఆస్తుల పై ఆర్థిక సహాయం రూపేన సమయానుసారం వివిధ రుణ సదుపాయాలు మంజూరు పొందినారు. బ్యాంకు పేరునా సెక్యూరిటీ ఇంటరెస్ట్ చూపి టైటిల్ డీడ్స్ డిపాజిట్ రూపంలో తాకట్టు పెట్టిన ఆస్తు(లు) వివరాలు క్రింద వివరించబడినవి. బ్యాంకు వారికి బాకీ మొత్తంను తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు నాన్-పర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. సంబందిత ఖాతాలలో పేర్కొనబడిన డిమాండ్ నోటీసుల తేదీల ప్రకారం బ్యాంకుకు బాకీపడిన మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రిజిష్టర్ పోస్ట్ ద్వారా పంపబడిన కాని తపాలా శాఖ చేత వెనుకకు పంపించబడినది, కావున ఈ నోటీసు జారీచేయబడుతుంది.

క్ర సం.	దరఖాస్తుదారులు/సహ దరఖాస్తుదారులు/ హామీదారులు పేర్లు/అకౌంట్ నం.	బకాయి మొత్తం రూ.లో	తనఖాకు సమానంగా అందించే ఆస్తులు
2	1. మెసెర్స్.ధూళిపాళ్ల ఝాన్సీ, భర్త. ధూళిపాళ్ల లక్ష్మణరావు, హౌ.నం.6-1138/2, హైదరాబాద్ రోడ్డు, ఆర్‌టిసి బస్టాండు ఎదురు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా-521175. 2. **శ్రీ.ధూళిపాళ్ల లక్ష్మణరావు,** తండ్రి. సత్యనారాయణ, హౌ.నం.6-1138/2, హైదరాబాద్ రోడ్డు, ఆర్‌టిసి బస్టాండ్ రోడ్డు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా-521175. **రుణ ఖాతా సంఖ్య : 585010300000602 డిమాండ్ నోటీసు తేది : 24-01-2025 ఎన్‌పిఎ తేది : 16-11-2021**	**16-11-2021 నాటికి రూ.1,78,098/-** (ఒక లక్షా డెభై ఎనిమిది వేల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) 17-11-2021 నుండి తదుపరి వడ్డీతో కలిపి అగ్రిమెంట్ ముగిసే సమయానికి ఈ మొత్తంలో 16-11-2021 వరకు వడ్డీ మరియు అపరాధ రుసుము.	కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రీ, జగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు గ్రామ పంచాయతీ పరిధి వద్ద ఉన్న తొర్రగుంట పాలెం గ్రామం వద్ద తేది : 17.11.2001 ఎస్ఆర్ఓ జగ్గయ్యపేట దగ్గర శ్రీ.ధూళిపాళ్ల లక్ష్మణరావు పేరు మీద ఉన్న వైడ్ డాక్.నం.2569/2001 రెసిడెన్షియల్ ఖాళీ సైట్ మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ప్లాట్ నం.21 విస్తీర్ణం 9 సెంట్లు. 850 లిం.లు. మరియు ప్లాట్ నం.22 విస్తీర్ణం 10 సెంట్లు 250 లిం.లు. మరియు ఆర్.ఎస్.నం.28లో బయట ఎ.లు. 10-46 సెంట్లు. (సైట్ కలిగి ఉన్న సింగిల్ ప్లాట్ ఎ.లు. 0-20 సెంట్లు. 100 చ.లిం.లు.) **హద్దులు : సరిహద్దులు : తూర్పు :** జగ్గయ్యపేట నుండి తిరుమలగిరి రోడ్డు, **పడమర :** ప్లాట్ నం.20, **ఉత్తరం :** మార్గం, **దక్షిణం :** ప్లాట్ నం.8 మరియు 9
3	1. **ధూళిపాళ్ల లక్ష్మణరావు,** తండ్రి. సత్యనారాయణ, హౌ.నం.6-1138/2, హైదరాబాద్ రోడ్డు, ఆర్‌టిసి బస్టాండు ఎదురు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా-521175. 2. **శ్రీమతి. ధూళిపాళ్ల ఝాన్సీ,** భర్త. ధూళిపాళ్ల లక్ష్మణరావు, హౌ.నం.6-1138/2, హైదరాబాద్ రోడ్డు, ఆర్‌టిసి బస్టాండు ఎదురు, జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా-521175. **రుణ ఖాతా సంఖ్య : 585010300000596 డిమాండ్ నోటీసు తేది : 24-01-2025 ఎన్‌పిఎ తేది : 01-09-2021**	**01-09-2021 నాటికి రూ.9,58,871/-** (తొమ్మిది లక్షల యాభై ఎనిమిది వేల ఎనిమిది వందల డెభై ఒక్క రూపాయలు మాత్రమే) 02-09-2021 నుండి తదుపరి వడ్డీతో కలిపి అగ్రిమెంట్ ముగిసే సమయానికి ఈ మొత్తంలో 01-09-2021 వరకు వడ్డీ మరియు అపరాధ రుసుము.	కృష్ణాజిల్లా, జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రీ, జగ్గయ్యపేట మండలం, చిలకల్లు గ్రామ పంచాయతీ పరిధి, తొర్రగుంట పాలెం గ్రామంలో తేది : 17.11.2001న ఎస్ఆర్ఓ జగ్గయ్యపేట వద్ద శ్రీ.ధూళిపాళ్ల లక్ష్మణరావు పేరు మీద ఉన్న వైడ్ డాక్.నం.2569/2001 రెసిడెన్షియల్ ఖాళీ సైట్ ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ ప్లాట్ నం.21 విస్తీర్ణం 9 సెంట్లు. 850 లిం.లు. మరియు ప్లాట్ నం.22 విస్తీర్ణం 10 సెంట్లు. 250 లిం.లు. మరియు ఆర్.ఎస్.నం.28 లో బయట ఎ.లు. 10-46 సెంట్లు. (సైట్ కలిగి ఉన్న సింగిల్ ప్లాట్ ఎ.లు. 0-20 సెంట్లు. 100 చ.లిం.లు.) **హద్దులు : తూర్పు :** జగ్గయ్యపేట నుండి తిరుమలగిరి రోడ్డు, **పడమర :** ప్లాట్ నం.20, **ఉత్తరం :** మార్గం, **దక్షిణం :** ప్లాట్ నం.8 మరియు 9.

పైన పేర్కొన్న వ్యక్తులైన మీరు చట్టం యొక్క విభాగము 13(2) క్రింద ఈ నోటీసులోని నియమాలలో పై పేర్కొన్నట్లుగా తదుపరి వడ్డీ మరియు ఇన్సిడెన్షియల్ ఖర్చులు, ఖర్చులతో పాటు మీరు పైన పేర్కొనిన మొత్తంను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలం చెందినచో, SARFAESI చట్టం యొక్క విభాగము 13(4) క్రింద వివరించిన అన్ని హక్కుల ద్వారా బ్యాంకు తదుపరి చర్యలు తీసుకొనును. SARFAESI చట్టం క్రింద ఏదేని అవసరమైన సదరు ఇతర చర్యలు లేదా చట్టపరమైన ప్రక్రియలు ఇతర చర్యలు ప్రారంభించుటకు బ్యాంకు అధికారులతో ఈ నోటీసు ఇవ్వడమైనది.

తేది : 11.02.2025, ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఏటా 10 లక్షల ఉద్యోగాల కోసం

- ఫౌండ్ ఇట్‌తో కేంద్ర కార్మిక శాఖ ఒప్పందం

న్యూఢిల్లీ : యువ అభ్యర్థులకు ఏటా 10 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రముఖ ఉద్యోగ పోర్టల్ ఫౌండ్ ఇట్‌తో కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవీయ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకాలు జరిగాయి. నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సిఎస్) పోర్టల్‌లో నమోదు చేసుకున్న ఉద్యోగార్థులకు అంతర్జాతీయ, దేశీయ ఉపాధి కల్పించడమే ఒప్పందం లక్ష్యమని మంత్రిత్వ శాఖ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ఈ ఒప్పందం సందర్భంగా మంత్రి మాండవీయ మాట్లాడుతూ ఎన్‌సిఎస్ పోర్టల్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుబాటులో ఉన్న అనేక కెరీర్ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ వద్ద నమోదు చేసుకున్న 500 కంటే ఎక్కువ క్రియాశీల నియామక ఏజెన్సీలను ఎన్‌సిఎస్ పోర్టల్‌తో అనుసంధానం చేసినట్లు మంత్రి తెలిపారు. ఎన్‌సిఎస్‌తో మైభారత్, ఎస్ఐడిహెచ్ పోర్టల్లను కూడా అనుసంధానం చేశామని చెప్పారు.

ఉమ్మడి గోదావరి పట్టభద్రుల ఎమ్మెల్సీ

నామినేషన్లకు ముగిసిన గడువు

- మొత్తం 49 మంది అభ్యర్థులు, 72 నామినేషన్లు
- నేడు నామినేషన్ల పరిశీలన.. 13 వరకూ ఉపసంహరణకు గడువు
- 27న ఎన్నికలు, 3న కౌంటింగ్
- పిడిఎఫ్, టిడిపి అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల పర్వం సోమవారంతో ముగిసింది. జనవరి 29న ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి మూడో తేదీన ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. అదేరోజు నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. పదోతేదీ సోమవారం సాయంత్రం నామినేషన్ల స్వీకరణ ముగిసింది. ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి నామినేషన్లను స్వీకరించారు. నామినేషన్ల గడువు ముగిసేసరికి మొత్తం 49 మంది అభ్యర్థులు 72 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కొంతమంది అభ్యర్థులు రెండేసి చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. ఏడో తేదీ శుక్రవారం, చివరిరోజు సోమవారం అత్యధిక నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల స్వీకరణ ముగియడంతో 11వ తేదీ మంగళవారం నామినేషన్ల పరిశీలన జరగనుంది. నామినేషన్ల ఉపసంహరణకు 13వ తేదీతో గడువు ముగియనుంది. ఉపసంహరణల గడువు ముగిసిన తర్వాత బరిలో ఎంతమంది నిలిచారో అభ్యర్థుల జాబితా తేలనుంది. ఈ నెల 27వ తేదీ ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ పోలింగ్ జరగనుంది. మార్చి మూడో తేదీన కౌంటింగ్ ప్రక్రియ ఏలూరులో నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 3,15,261 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. మొత్తం 440 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. అవసరాన్ని బట్టి పోలింగ్ కేంద్రాల పెంపునకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

పిడిఎఫ్, టిడిపి అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ

తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ బలపరిచిన అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు, టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మధ్యే ప్రధాన పోటీ ఉండనుంది. నిరుద్యోగులు, ఉద్యోగ, కార్మికులంతా పిడిఎఫ్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నారు. టిడిపి తన అధికార బలాన్ని ఉపయోగించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందాలని చూస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నాయకులంతా తమ సర్వశక్తులు ఒడ్డుతున్న పరిస్థితి ఉంది. టిడిపి అభ్యర్థి నామినేషన్ రోజున నిబంధనలు లెక్కచేయకుండా ముందుకు సాగడంతో ఎన్నికలు దగ్గర పడే కొద్ది పరిస్థితి ఎలా ఉంటుందోననే చర్చ సర్వత్రా సాగుతోంది. ఏదేమైనా ఎంఎల్‌సి ఎన్నికలు రసవత్తరంగా సాగే పరిస్థితి కన్పిస్తోంది.

నెట్‌జెరిమ్ కారిడార్ నుండి ఇజ్రాయిల్ దళాలు ఉపసంహరణ

గాజా నగరం: గాజాపై దాడి చేసిన ఇజ్రాయిల్ దళాలు నెట్‌జెరిమ్ కారిడార్ నుండి వైదొలిగాయి. హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా కీలకమైన ప్రాంతం నుంచి ఉపసంహరించుకున్నాయి. ఇజ్రాయిల్ సైన్యం ఆరు కిలోమీటర్ల నెట్‌జెరిమ్ కారిడార్‌ను నియంత్రించడం ద్వారా గాజా ప్రాంతాలను దక్షిణం నుండి ఉత్తరం వరకు వేరు చేసింది. కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత, ఇజ్రాయిల్ సైన్యం పాలస్తీనియన్ పౌరులను తనిఖీలు లేకుండా నెట్‌జెరిమ్ గుండా వెళ్లడానికి అనుమతించింది. దీనితో వేలాది మంది ఉత్తర గాజాలోకి ప్రవేశించారు. అదే సమయంలో ఇజ్రాయిల్, ఈజిప్ట్‌తో సరిహద్దును పంచుకునే గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయిల్ దళాలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. మరికొంతమంది బందీలను విడుదల చేయడానికి రెండో దశ చర్చలు కొనసాగుతున్నాయి. జనవరి 19 ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం ఇప్పటివరకు 21 మంది బందీలు, 566 మంది పాలస్తీనియన్ ఖైదీలను విడుదల చేశారు. మూడు వారాల్లో కాల్పుల విరమణ ఒప్పందం మొదటి దశ ముగిసే సమయానికి 33 మంది బందీలు, 1,900 మంది ఖైదీలు విడుదలవుతారని భావిస్తున్నారు. గాజాలో ఇజ్రాయిల్ దాడిలో ఇప్పటివరకు 48,189 మంది మరణించారని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ధ్రువీకరించింది.

ఏటా 10 లక్షల ఉద్యోగాల కోసం ఫౌండ్ ఇట్‌తో కేంద్ర కార్మిక శాఖ ఒప్పందం

న్యూఢిల్లీ : యువ అభ్యర్థులకు ఏటా 10 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రముఖ ఉద్యోగ పోర్టల్ ఫౌండ్ ఇట్‌తో కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రి మన్సుఖ్ మాండవీయ సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకాలు జరిగాయి. నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సిఎస్) పోర్టల్‌లో నమోదు చేసుకున్న ఉద్యోగార్థులకు అంతర్జాతీయ, దేశీయ ఉపాధి కల్పించడమే ఒప్పందం లక్ష్యమని మంత్రిత్వ శాఖ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ఈ ఒప్పందం సందర్భంగా మంత్రి మాండవీయ మాట్లాడుతూ ఎన్‌సిఎస్ పోర్టల్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందుబాటులో ఉన్న అనేక కెరీర్ అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ వద్ద నమోదు చేసుకున్న 500 కంటే ఎక్కువ క్రియాశీల నియామక ఏజెన్సీలను ఎన్‌సిఎస్ పోర్టల్‌తో అనుసంధానం చేసినట్లు మంత్రి తెలిపారు. ఎన్‌సిఎస్‌తో మైభారత్, ఎస్ఐడిహెచ్ పోర్టల్లను కూడా అనుసంధానం చేశామని చెప్పారు.

మహాకుంభమేళాకు భారీగా జనం

- 300 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్
- 48 గంటల పాటు నిలిచిన వాహనాలు

మహాకుంభ మేళాలో స్నానమాచరిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రయాగ్‌రాజ్ : మహాకుంభమేళాకు జనం పోటెత్తుతున్నారు. ఇందుకు తగినట్లుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేయకపోవడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. భారీగా వస్తున్న వాహనాలతో ప్రయాగ్ రాజ్‌కు వెళ్లే మార్గాలన్నీ ట్రాఫిక్ జామ్‌లతో నిండిపోయాయి. ఏకంగా 300 కిలోమీటర్ల మేర వాహనాలు వరసలో చిక్కుకుపోయాయి. 48 గంటల నుంచి ట్రాఫిక్‌లో చిక్కుకొన్నామని, 50 కిలోమీటర్లు ప్రయాణించడానికి 12 గంటల సమయం పడుతోందని ట్రాఫిక్‌లో చిక్కుబడిన ఓ వ్యక్తి మీడియాకు తెలిపారు.

భారీ ట్రాఫిక్ జామ్‌తో ఉత్తరప్రదేశ్‌తో పాటు మధ్యప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోనూ ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పోలీసులు అష్టకష్టాలు పడుతున్నారు. చేసేదేమీ లేక ప్రయాగరాజ్ వెళ్లే వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేస్తున్నారు. 'ఈ ట్రాఫిక్ రద్దీలో ప్రయాగరాజ్ వెళ్లడం అసంభవం. 300 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది' అని పోలీసులు తెలిపారు. వారాంతపు రద్దీ కారణంగా ట్రాఫిక్ జామ్ అవుతోందని పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ (రేవా జోన్) సాకేత్ ప్రకాష్ పాండే చెప్పారు. పరిస్థితి సరిదిద్దడానికి రెండు మూడు రోజులు పడుతుందని తెలిపారు. ప్రయాగరాజ్ సంగమ్ రైల్వే స్టేషన్‌ను ముందు జాగ్రత్త చర్యగా ఇప్పటికే మూసేశారు. గంటల కొద్ది ట్రాఫిక్ జామ్, రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల చాలామంది యాత్రికులు ముందుకు వెళ్లలేక, వెనక్కు తిరగలేక ఆ వాహనాల్లోనే అవస్థలు పడుతున్నారు.

ఏర్పాట్లలో యోగి ప్రభుత్వం విఫలం : అఖిలేష్

ట్రాఫిక్ నియంత్రణలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం విఫలమైందని, నగరంలో నిత్యావసరాలకు కొరత ఏర్పడిందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విమర్శించారు. వాహనాలకు టోల్ (పన్ను) రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కుంభమేళాకు వచ్చిన వారు ఆకలి, దాహంతో ఇబ్బందిపడుతున్నారని, వారి పట్ల మానవత్వంతో స్పందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస సదుపాయాలు కల్పించాలని, అత్యవసర ఏర్పాట్లు చేయాలని కోరారు. భారీ ట్రాఫిక్ జామ్ వల్ల జనజీవనం స్తంభించిందని, ఉత్తర ప్రదేశ్‌లో వాహనాలకు టోల్ ఛార్జీల నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు.

త్రివేణీ సంగమంలో స్నానమాచరించిన ద్రౌపది ముర్ము

మహా కుంభమేళాలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం పాల్గొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద ద్రౌపది ముర్ము స్నానం ఆచరించారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కుంభమేళాలో భద్రత కట్టుదిట్టం చేశారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం ప్రయాగ్‌రాజ్ చేరుకున్న రాష్ట్రపతికి ఉత్తర్‌ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. తర్వాత వారితో కలిసి ద్రౌపదీ ముర్ము బోటులో పర్యటించారు. మార్గంమధ్యలో వలస పక్షులకు ఆమె ఆహారం అందించారు. అనంతరం త్రివేణి సంగమం వద్దకు చేరుకొని స్నానమాచరించి, పూజలు చేశారు.

పుట్టెడు దు:ఖంలోనూ అవయవదానం

- బాలుడు బ్రెయిన్ డెడ్
- 'జీవన్‌దాన్'కు ముందుకొచ్చిన తల్లిదండ్రులు

ప్రజాశక్తి- సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా)

జబ్బు పడిన తమ చిన్నారిని బతికించుకునేందుకు ఆ తల్లిదండ్రులు చేయని ప్రయత్నం లేదు. ఎలాగైనా కాపాడుకోవాలని అన్ని ఆస్పత్రులకూ తీసుకెళ్లారు. వైద్యుల ప్రయత్నాలు ఫలించకపోవడంతో చివరకు ఆ బాలుడు బ్రెయిన్‌డెడ్ అయ్యాడు. అవయవాలు దానం చేస్తే మరో నలుగురికి ప్రాణం పోస్తామని వైద్యులు చెప్పిన మాటలతో ఆ తల్లిదండ్రులు పుట్టెడు దు:ఖంలోనూ 'జీవన్‌దాన్'కు అంగీకరించి మానవత్వం చాటుకున్నారు. సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలసకు చెందిన వాతాడ చిరంజీవులు, రోజా కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. వారికి దుర్గాప్రసాద్, యువంత్ ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు యువంత్ ఆరో తరగతి చదువుతున్నాడు. ఎంతో సరదాగా, ఆనందంగా గత నెల 29న పుట్టిన రోజు జరపాలని అనుకున్నారు. ఉదయాన్నే ఆ బాలుడికి అకస్మాత్తుగా గొంతు నొప్పి రావడంతో ఒక ప్రైవేట్ వైద్యుని వద్దకు తీసుకెళ్లారు. తగ్గకపోవడంతో మరో డాక్టర్‌ను సంప్రదించగా కాల్షియం తక్కువగా ఉందని, శ్రీకాకుళం తీసుకెళ్లాలని సూచించారు. దీంతో, వారు డే నైట్ జంక్షన్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి మరింత విషమించడంతో విశాఖపట్నంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ సిపిఆర్ చేశారు. కొన్ని పరీక్షలు చేసిన తర్వాత రోగాన్ని నిర్ధారించారు. కొన్ని రోజుల తర్వాత రాగోలులోని జెమ్స్‌కు తీసుకొచ్చారు. ఆరోగ్యం మరింత క్షీణించి సోమవారం బాలుడు బ్రెయిన్ డెడ్ అయ్యాడు. జెమ్స్ వైద్యులు తల్లిదండ్రులకు విషయం చెప్పి అవయవదానంపై అవగాహన కల్పించారు. దీంతో, వారు తమ చిన్నారి అవయవాలను దానం చేసేందుకు అంగీకరించారు. తమ బాబు మరో నలుగురి ప్రాణాలు కాపాడుతున్నందుకు గర్విస్తున్నామని, వారి రూపంలో తమ బాబు బతుకుతాడని అనుకుంటున్నామని తల్లిదండ్రులు కన్నీరు పెడుతూ చెప్పారు.

కలెక్టరేట్ ఎదుట రైతు ఆత్మహత్యాయత్నం

- తన పొలం రికార్డులు తారుమారు చేశారని ఆవేదన
- పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని అధికారుల హామీ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

తన సమస్య పరిష్కరించడం లేదని కలత చెందిన ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం అనంతపురం కలెక్టరేట్ ఆవరణంలో చోటు చేసుకుంది. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి బాధిత ఫిర్యాదు దారులతో కలెక్టరేట్ సోమవారం కిక్కిరిసింది. రెవెన్యూ భవన్ వద్ద అర్జీ ఇవ్వడానికి శింగనమల మండలం సలకం చెరువు గ్రామానికి చెందిన రైతు ముత్యాల శివయ్య వచ్చారు. తమ సమస్యతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశాడు. అనంతరం రెవెన్యూ భవన్ నుంచి కిందకు వచ్చిన ముత్యాల శివయ్య అక్కడున్న విలేకరులతో తన సమస్య చెప్పారు. మాట్లాడుతూనే తన వెంట తెచ్చుకున్న నిద్ర మాత్రలు నోట్లో వేసుకున్నారు. పక్కనే ఉన్న పోలీసులు వెంటనే రైతు చేయి పట్టుకుని లాగేశారు. సమాచారం తెలుసుకున్న కలెక్టరేట్ ఎఓ అలెగ్జాండర్, తహశీల్దార్ వాణిశ్రీ.. రైతు ముత్యాల శివయ్య వద్దకు వచ్చి సమస్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో తనకు చెందిన భూముల రికార్డులు తారుమారు చేశారని, జరిగిన పొరపాట్లు సరిచేయాలని రెవెన్యూ అధికారులకు విన్నవించినా ఫలితం కన్పించలేదని వాపోయారు. ఒక భూమికి సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడం లేదన్నారు. మరొక భూమికి సంబంధించి వెబ్‌ల్యాండ్ నుంచి తొలగించేశారని తెలిపారు. సాగు చేసుకుంటున్న భూమి తనది కాదని దబాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ ఇచ్చానని, తహశీల్దార్‌కు విన్నవించిన ఫలితం కన్పించలేదని అన్నారు. చివరకు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు చేసినా న్యాయం చేయని పరిస్థితి నెలకొందన్నారు. తాను బతికుండగా న్యాయం జరిగేలా లేదని తన మరణంతోనైనా ప్రభుత్వం, అధికారులు స్పందిస్తారని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని చెప్పారు. తనకు అనారోగ్య సమస్యలు ఉన్నాయని, సర్జరీలు కూడా జరిగాయని తెలిపారు. స్పందించిన అధికారులు సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో పోలీసుల రైతు ముత్యాల శివయ్యను ఆసుపత్రికి తరలించారు. కలెక్టరేట్ కార్యాలయం లోపలికి వస్తున్న ఫిర్యాదుదారులను గేటు వద్ద పోలీసులు తనిఖీ చేసి పంపిస్తున్నారు.

'అదాని'పై రైతుల ఆగ్రహం

- మట్టి తరలింపును అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - తాడిమర్రి

సత్యసాయి జిల్లా తాడిమర్రి మండల పరిధిలోని దాడితోట, పెద్దకోట్ల, చిల్ల కొండయ్య పల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న విద్యుత్ కర్మాగారం వల్ల తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్మాగారం వద్ద నుంచి తరలించే మట్టి ట్రాక్టర్లను సోమవారం అడ్డుకున్నారు. దీంతో వందలాది ట్రాక్టర్లు, వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ.. కర్మాగారం నిర్మాణంలో భాగంగా కొండపైన నీటి నిల్వ కోసం డ్యామ్ నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఆ నిర్మాణ పనుల్లో తవ్వకాల సందర్భంగా వచ్చిన మట్టిని ఒకచోట గుట్టలుగా టిప్పర్ల ద్వారా వదులుతున్నారని ఆ మట్టిలోని దుమ్ము ధూళి సరిహద్దు ప్రాంతాల్లో గల అరటి పంటల పైన చీనీ పంటలపైన పేరుకుపోతోందని రైతులు వాపోయారు. దీంతో తమ పంటలను ఏ ఒక్క వ్యాపారి కొనడానికి ముందుకు రావడం లేదన్నారు. దీంతో కర్మాగార నిర్మాణం చేపడుతున్న ప్రతినిధులు రైతులతో మాట్లాడారు. రైతుల సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం చేయడానికి పది రోజుల గడువు ఇవ్వాలని కోరారు.

'వీరస్థలి తెనాలి'కి ఉత్తమ పురస్కారం

హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్-టాలెంట్ అవార్డ్స్-2025లో 'వీరస్థలి తెనాలి' చిత్ర యూనిట్‌కు ఉత్తమ పురస్కారం లభించింది. మోర్ల ఫౌండేషన్, సౌమిత్ మీడియా ప్రెజెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సహజకవి అయినాల మల్లేశ్వరరావు కథ అందించగా, గల్లా జ్ఞానేశ్వర్ సుజాత ఆర్ట్స్ బ్యానర్‌పై 'వీరస్థలి తెనాలి' చిత్రాన్ని నిర్మించారు. కనపర్తి రత్నాకర్ దర్శకత్వం వహించారు. ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, మాజీ కేంద్ర మంత్రి ఎస్.వేణుగోపాలాచారి, డాక్టర్ వంశీకృష్ణ, ఫణీంద్రప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్, పుష్ప ఫేం జగదీష్, నిర్మాత రాం సత్యనారాయణ, మిస్ తెలంగాణా ప్రియాంక తదితరుల చేతుల మీదుగా అవార్డుల ప్రదానం జరిగింది. దర్శకుడు రత్నాకర్, నటుడు బెల్లంకొండ వెంకట్, ప్రొడక్షన్ ఇన్‌ఛార్జి ఎం.శ్రీకాంత్ అవార్డును అందుకున్నారు.

'అనగనగా..' ఓటీటీలో ఫస్ట్

సుమంత్ నటించిన తాజా చిత్రం 'అనగనగా..' నేరుగా ఓటీటీలో విడుదల కానుంది. ఈ సినిమాలో వ్యాస్ అనే టీచర్‌గా సుమంత్ నటిస్తున్నారు. సన్నీ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా స్కూల్ నేపథ్యంలో సాగుతుంది. తాజాగా ఈ చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానున్న ఈ చిత్రంలో కాజల్ రాణి హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే, చైల్డ్ ఆర్టిస్ట్ విహర్ష్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని కృషి ఎంటర్టైన్మెంట్స్ నిర్మించింది. ఓటీటీ విడుదల తేదీ త్వరలో ప్రకటించనున్నారు.

'విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్' ప్రారంభం

హైదరాబాద్‌లో విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ (విఎఫ్‌సి) ఫిల్మ్ ప్రొడక్షన్ హౌస్ ప్రారంభమైంది. విఎఫ్‌సి ద్వారా శివకృష్ణ మందలపు నిర్మాతగా తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. ఈ కార్యక్రమానికి నిర్మాతలు, దర్శకులు సాహూ గారపాటి, రాందాస్ ముత్యాల, వ్యాపారవేత్త నర్సింహారెడ్డి, మందలపు ప్రవళిక, స్వప్నచౌదరి అమ్మినేని హాజరయ్యారు. ఈ సందర్భంగా శివకృష్ణ మందలపు మాట్లాడుతూ, తమ విక్రాంత్ ఫిల్మ్ క్రియేషన్స్ బ్యానర్‌పై త్వరలో ఒక పెద్ద సినిమాను ప్రారంభించబోతున్నామన్నారు. దీనికి అందరి ఆదరణ కావాలని కోరారు.

డాక్టర్ భ్రమరంగా వెన్నెల కిషోర్

విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా 'సంతాన ప్రాప్తిరస్తు' చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రం నుంచి వెన్నెల కిషోర్ నటించిన డాక్టర్ భ్రమరం క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. 'గర్భగుడి వెల్‌నెస్ సెంటర్ నిర్వహించే డాక్టర్ భ్రమరం తన దగ్గరకు సంతాన లేమి సమస్యలతో వచ్చే వారిని ఆయుర్వేద వైద్యాన్ని మోడరన్ మందులతో కలిపి ఎలా ట్రీట్ చేశారనేది హిలేరియస్‌గా ఉండబోతోంది. డాక్టర్ భ్రమరం పాత్రలో వెన్నెల కిషోర్ చెప్పే డైలాగ్స్, కామెడీ టైమింగ్ ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తుతాయి.." అని చిత్రబృందం పేర్కొంది. మధుర ఎంటర్‌టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్‌పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి ఈ సినిమాని నిర్మిస్తున్నారు. సంజీవ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. షేక్ దావూద్ ఈ సినిమాకు స్క్రీన్ ప్లే అందిస్తున్నారు.

ధనుష్ డైరెక్షన్‌లో 3వ సినిమా

ధనుష్ డైరెక్షన్‌లో వస్తున్న మూడో సినిమా 'జాబిలమ్మ నీకు అంత కోపమా'. ఈ చిత్రం ఫిబ్రవరి 21న తెలుగు, తమిళ భాషల్లో విడుదల చేయనున్నారు. తాజాగా, మూవీ తెలుగు ట్రైలర్ ట్విట్టర్ వేదికగా రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో పవీష్, అనిఖ సురేంద్రన్, ప్రియా ప్రకాశ్ వారియర్, తదితర నటీ నటులు నటించారు. ప్రియాంక మోహన్ 'గోల్డెన్ స్పారో' పాటలో గెస్ట్ రోల్ చేశారు. టీనేజ్ ప్రేమకథగా రూపొందిన ఈ చిత్రాన్ని కలైపులి ఎస్. థాను 'వి' క్రియేషన్స్ పతాకంపై నిర్మించారు.

త్వరలో 'స్పిరిట్' మూవీ సాంగ్ విడుదల

సరాచారాలను ఎండగడుతూ తీసిన 'స్పిరిట్' మూవీని అందరూ ఆదరించాలని శ్రీ రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి.దస్తగిరిరెడ్డి కోరారు. హర్రర్ జోనర్‌లో చెన్నెబోయిన చిన్న వెంకటస్వామి సమర్పణలో 8త్ వండర్ సినిమాస్ బ్యానర్‌పై స్పిరిట్ (ఈజ్ నాట్ వన్)' త్వరలో విడుదల కానుంది. ఇందులో రవిబాబు, సత్యప్రకాష్, చిత్రం శ్రీను, రమ్య, ప్రియ, పింకీ తదితరులు ప్రధాన తారాగణం. ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం కర్నూలు జిల్లా నంద్యాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన చిత్ర నిర్మాతలు చెన్నెబోయిన వెంకట నర్సమ్మ, చెన్నెబోయిన వెంకటేశ్వర్లుతో కలిసి మీడియాతో మాట్లాడారు. త్వరలోనే ఈ సినిమాలోని ఓ పాటను నంద్యాలలో ఆవిష్కరిస్తామని చెప్పారు. నిర్మాత వెంకట నర్సమ్మ మాట్లాడుతూ, ఈ సినిమాలో మొత్తం మూడు పాటలు, రెండు ఫైట్లు ఉన్నాయని అన్నారు. ఈ చిత్రానికి సిహెచ్. వెంకట రవీంద్రనాథ్ దర్శకత్వం వహిస్తున్నారు.



यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

విజయవాడ మెయిన్ బ్రాంచ్ (32970)
డి.నెం.12-10-47, 1వ అంతస్తు, రిషబ్ టవర్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ, ఏపి-520001. ఈ-మెయిల్: ubin0532975@unionbankofindia.bank

ఈ వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ మెయిన్ బ్రాంచ్ (32970).

అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూల్ 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి అమ్మకం **"ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన బకాయి మొత్తము, చెల్లించవలసిన బకాయి, **ది.17-01-2025** నాటికి బకాయి మొత్తం **రూ. 13,09,541.26 పై** (అక్షరాలా పదమూడు లక్షల తొమ్మిది వేల ఐదు వందల నలభై ఒక్క రూపాయల ఇరవై ఆరు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, ఖర్చులు/ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ మెయిన్ బ్రాంచ్ (32970), వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా **ది.11-03-2025** న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరు తేది: ఈ-వేలం ప్రారంభానికి ముందు వరకు.

ఇ వేలం తేది మరియు సమయం : 11-03-2025, ఉ॥ 11.00 గం. నుండి సా॥ 05.00 గం. వరకు (10 ని॥ల అపరిమిత స్వీయ పొడిగింపులతో)

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: 1) శ్రీ అచ్చుత చిన్న సుబ్బా రావు, ఎం.ఐ.జి 1/7, న్యూ హెచ్.బి కాలనీ, భవానీపురం, కామకోటినగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, పిన్-520012. **2) శ్రీమతి అచ్యుత పల్లవి రాణి,** ఎం.ఐ.జి 1/7, న్యూ హెచ్.బి కాలనీ, భవానీపురం, కామకోటినగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, పిన్-520012.

స్థిరాస్తి వివరములు

సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం: 7143/2013, తేదీ: 18.11.2013: విజయవాడ జిల్లా రిజిస్ట్రార్, విజయవాడ, గొల్లపూడి గ్రామపంచాయితీ, చర్చ్ ఎదురుగా, 4వ క్రాస్ రోడ్డు, మైలురాయి సెంటర్, ఆర్.ఎస్.నెం.542/డి, అసెస్మెంట్ నెం.10269, డి.నెం.11-84/1లో "శ్రీ రాజధాని రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్‌లో ఆర్.సి.సి రూఫ్ రెండవ అంతస్తు 2 బెడ్‌రూమ్ నివాస ఫ్లాట్ నెం.302 (పడమర ఫేస్) యొక్క సమానమైన తనఖాతో రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.7143/2013, తేది:18-11-2013లో మొత్తం 244.00 చ.గ.లలో 30.5 చ.గ.ల అవిభక్త, పేర్కొనబడని వాటా, భూమి కోసం: **తూర్పు:** శ్రీ జుజ్జువరపు శామ్యూల్ రత్న కుమార్ గారి ఆస్తి, **దక్షిణం:** శ్రీ యడవల్లి యాకోబ్ గారి ఆస్తి, **పడమర:** పంచాయితీ రోడ్డు, **ఉత్తరం:** కొండపల్లి దేవదానం గారి ఆస్తి. ఫ్లాట్ కోసం: **తూర్పు:** కారిడార్, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము.

రిజర్వు ధర (రూ.) : రూ. 45,76,000/-, ధరావత్తు ధర (రూ.) : రూ. 4,57,600/- , బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://baanknet.com** మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: **https: //www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx** నందు చూడగలరు. అధీకృత అధికారి/చీఫ్ మేనేజర్ శ్రీ నరేష్ చంద్ర సాహు కి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేదీ నందు బ్రాంచి హెడ్ మొబైల్ నెం. 8584884267, మెయిల్ ఐడి: ubin0532975@unionbankofindia.bank లలో సంప్రదించవచ్చు.

తేది: 03-02-2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) / 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : ఋణగ్రహీత : 1) శ్రీ బుద్ధ లక్ష్మీ నారాయణ, తండ్రి : సత్యనారాయణ మూర్తి, డి.నెం. 24-15-14, అర్జావారి వీధి, గాంధీనగరం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520003. **2) శ్రీ బుద్ధ లక్ష్మీనారాయణ,** తండ్రి : సత్యనారాయణ మూర్తి, ఫ్లాట్ నెం. 302, 2వ ఫ్లోర్, వరలక్ష్మీ నివాస్, నందమూరి నగర్, న్యూ రాజరాజేశ్వరిపేట రోడ్డు, విజయవాడ అర్బన్, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520015. **సహ -ఋణగ్రహీత : 1) శ్రీమతి బుద్ధ వెంకట లక్ష్మీ తాయారు,** భర్త : బుధ లక్ష్మీనారాయణ, డి.నెం. 24-15-14, అర్జావారి వీధి, గాంధీనగరం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520003. **2) శ్రీమతి బుద్ధ వెంకట లక్ష్మీతాయారు,** భర్త : బుధ లక్ష్మీనారాయణ, ఫ్లాట్ నెం. 302, 2వ ఫ్లోర్, వరలక్ష్మీ నివాస్, నందమూరి నగర్, న్యూ రాజరాజేశ్వరి రోడ్డు, విజయవాడ అర్బన్, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి - 520015

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ బుద్ధ లక్ష్మీ నారాయణ ప్రొడక్ట్స్ కి చెందిన బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 09-05-2024** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 06-01-2025** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచ్ కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి పక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 09-05-2024** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

షెడ్యూల్-ఎ : కృష్ణా జిల్లా, విజయవాడ గ్రామం, విజయవాడ రిజిస్ట్రార్ ఆఫీస్, ఆర్.ఎస్.నెం. 29 పార్ట్ వద్ద మొత్తం 429 చ॥గ॥ల ఆస్తి నందు 214.50 చ॥గ॥ ఆస్తిలో అవిభక్త వాటా 38 చ॥గ॥ల స్థలము. **హద్దులు : తూర్పు :** 33 అ॥ రోడ్డు - 71.60 చ॥అ॥, **దక్షిణం :** 1వ ఆస్తికి చెందిన మిగిలిన ఆస్తి - 54.0 అ॥, **పడమర :** వాజేడ నాయిమ్ గారి ఆస్తి - 71.60 అ॥, **ఉత్తరం :** ఆళ్ళ కోటిరెడ్డి గారి ఆస్తి - 54.0 అ॥.

షెడ్యూల్-బి : పై ఆస్తి నందు నిర్మించిన వరలక్ష్మి నివాస్ నందు ప్లింత్ ఏరియా 821.48 చ॥అ॥ లు, కామన్ ఏరియా 107 చ॥అ॥లు మరియు పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥ల విస్తీర్ణం తో రెండవ అంతస్తు నందు ఫ్లాట్ నెం. 302 కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** కారిడార్ & మెట్లు, **పడమర :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 01-02-2025 **చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఒత్తిడి అధిగమిస్తేనే విజయం

● పరీక్షా పే చర్చలో విద్యార్థులకు ప్రధాని మోదీ సూచన

న్యూఢిల్లీ : ఒత్తిడిని అధిగమించి పరీక్షలను బాగా రాయాలని, ఒత్తిడిని అధిగమిస్తేనే పరీక్షల్లో విజయం సాధించగలమని ప్రధాని నరేంద్ర మోడీ విద్యార్థులకు సూచించారు. ఢిల్లీ సుందర్ నర్సరీలో వివిధ రాష్ట్రాలకు చెందిన 35 మంది విద్యార్థులతో ఆయన సోమవారం 'పరీక్షా పే చర్చ' కార్యక్రమం నిర్వహించారు. సవాళ్లను ఎదుర్కోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని ప్రధాని సూచించారు. సరైన పోషకాహారం, నిద్ర కూడా చాలా ముఖ్యమని మోడీ వివరించారు. వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని తెలిపారు. పరీక్షా పే చర్చ కార్యక్రమాన్ని మోడీ నిర్వహించడం ఇది 8వసారి. ఇప్పటి వరకూ టౌన్ హాల్ ఫార్మాట్‌లో ఈ కార్యక్రమం నిర్వహించిన మోడీ ఈసారి ఢిల్లీలోని సుందర్ నర్సరీలో నిర్వహించారు. ఒత్తిడికి గురికాకుండా చదువుపై దృష్టి పెట్టాలని, పరీక్షలే అన్నీ అనే ఆలోచనతో జీవించకూడదని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇతరులతో పోల్చకూడదని, పిల్లలకు మద్దతు ఇవ్వాలని కోరారు.

అప్పు వినియోగంపై స్పష్టత ఉండాలి

● టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అప్పు చేయడం తప్పు కాదని, కానీ దానిని ఎలా వినియోగించాలనే దానిపై స్పష్టత ఉండాలని నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. సోమవారం నాడిక్కడ ఎపి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి ఎంపిలతో కలిసి మాట్లాడారు. 2019-2024 మధ్య రూ.100 అప్పు తీసుకుంటే రూ.24 మాత్రమే మౌలిక సదుపాయాలకు ఖర్చు చేశారని నీతి ఆయోగ్ నివేదికలో స్పష్టం చేసిందన్నారు. 2,369 పిఎంఎస్ స్కూల్స్ కావాలని అడిగామని, కానీ 530 స్కూల్స్ మాత్రమే ఇచ్చారని అన్నారు. జలశక్తికి కేంద్రం కేటాయించిన నిధులు గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. గోదావరి నుంచి పెన్నా నది వరకు కావాల్సిన నిధులు ఇవ్వాలని ఇప్పటికే కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందని చెప్పారు. విశాఖపట్నం, విజయవాడకు మెట్రో వెసులుబాటు కల్పించాలని విభజన చట్టంలో ఉందని ఆయన పేర్కొన్నారు.

సామాజిక బాధ్యత పేరుతో రూ.1000 కోట్లకు టోకరా

(మొదటిపేజీ తరువాయి)

పేరుతో సభ్యులను రిక్రూట్ చేసుకోవడానికి తన అవినీతి కార్యకలాపాలను విస్తరించుకోవడానికి ఆనందు ఆ సంస్థను ఉపయోగించుకున్నాడు.

బిజెపి నేతృత్వంలోని కోపరేటివ్ బ్యాంక్ నుంచి రూ.3 కోట్ల ఉపసంహరణ

మోసం చేసిన వ్యక్తులు దాదాపు రూ.3 కోట్లు ఎర్నాకులంలో బిజెపి నేతృత్వంలోని సహకార బ్యాంక్ నుండి విత్ డ్రా చేసుకోవడంతో మొత్తంగా ఈ ఆర్థిక లావాదేవీలన్నింటిపై నిశితంగా పరిశీలన జరపాల్సి వచ్చింది. పైగా ఈ నిధులను కొట్టేయడంలో బ్యాంక్ పాత్ర గురించి కూడా తీవ్రమైన ప్రశ్నలు తలెత్తాయి. ఈ కుంభకోణం ఎర్నాకులానికే పరిమితం కాలేదు. ఇదే తరహాలో వివిధ జిల్లాల్లో స్థానిక పోలీసులు కేసులు నమోదు చేశారు. కమ్యూనిటీ గ్రూపులు, చారిటీ సంస్థలను కూడా లక్ష్యంగా చేసుకున్నారు. ఒక చారిటీ సంస్థ అయితే ఏకంగా రూ.75 లక్షలు కోల్పోయింది. వంద మందికి పైగా ప్రజలకు పంపిణీ చేసేందుకు ఉద్దేశించిన ద్విచక్ర వాహనాల కోసం ఈ నిధులను బదిలీ చేసింది. వారిలో అతి కొద్ది మందికి మాత్రమే ఆ వాహనాలు అందాయి.

ఇక హార్టికల్చర్...!

(మొదటిపేజీ తరువాయి)

విజయానంద్ మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ రంగాల్లో బ్యాంకులు మరింత సహకారాన్ని అందించాలని సూచించారు. బలహీనవర్గాలకు రుణాలు అందించేందుకు మరింత తోడ్పాటును అందించాలని జాతీయ ఎస్‌టి కమిషన్ సభ్యులు సునీల్‌కుమార్‌బాబు కోరారు. ఈ సమావేశంలో నాబార్డు సిజిఎం ఎంఆర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎమ్‌డి ఎ.మణిమేఖలై స్వాగతోపన్యాసం చేస్తూ ఎపి ప్రభుత్వం చేపట్టే అన్ని కార్యక్రమాలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని తెలిపారు. 2024-25 బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళిక అమలుకు సంబంధించి గత డిసెంబరు నెలాఖరు నాటికి రూ.5.40 లక్షల కోట్ల రుణాలు అందించాలని లక్ష్యం కాగా 5.34 లక్షల కోట్లు రుణాలిచ్చి 99 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు బ్యాంకర్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో రూ.2.64 లక్షల కోట్లకుగాను రూ.2.37 లక్షల కోట్లు, ప్రాధాన్యతా రంగంలో రూ.3.37 లక్షల కోట్లకుగాను రూ.3.26 లక్షల కోట్ల రుణాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎంఎస్ఎంఈ రంగంలో రూ.87 వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకోగా రూ.79,905 కోట్లు, ప్రాధాన్యేతర రంగంలో రూ.1.65 లక్షల కోట్లు రుణాలు లక్ష్యంగా పెట్టుకోగా రూ.2.08 లక్షల కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.

కేరళతోపాటు దక్షిణాదిని విస్మరించారు

● పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్ష సభ్యుల నిలదీత

● గ్రామీణ భారతం నిర్లక్ష్యం : వి శివదాసన్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటు ఉభయ సభల్లో ప్రతిపక్ష సభ్యులు కేంద్ర బడ్జెట్ దేశంలోని సామాన్యులకు, రైతులకు హాని కలిగిస్తోందని విమర్శించారు. ఉభయ సభల్లో బడ్జెట్ చర్చ సందర్భంగా బీహార్, ఇతర రాష్ట్రాలకు ప్రోత్సాహం ఇచ్చినప్పటికీ, కేరళతో సహా దక్షిణ భారత రాష్ట్రాలను విస్మరించారని విమర్శలు వచ్చాయి. రాజ్యసభలో జరిగిన చర్చలో సిపిఎం ఎంపి వి శివదాసన్ మాట్లాడుతూ.. వయనాడ్ విపత్తుకు కేరళకు కనీస ధరగా మిగిలిపోయిందని, బడ్జెట్‌లో కూడా కేంద్ర ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేస్తూనే ఉందని అన్నారు. వయనాడ్ భారత గణతంత్రంలో భాగం కాదన్నట్టుగా కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉందని విమర్శించారు. గ్రామీణ భారతదేశం నిర్లక్ష్యం చేయబడిందని అన్నారు. ప్రకటించిన ప్రాజెక్టుల్లో దేనికీ నిధులు కేటాయించలేదని, ఉపాధి హామీ పథకంలో ఎలాంటి పెరుగుదల ఉండటం లేదని అన్నారు. 2020-21లో కేటాయించిన ప్రాజెక్టుల ప్రస్తుతం రూ.86,000 కోట్లు మాత్రమే అందిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూపాయి విలువ పతనమవుతోందని, ప్రభుత్వ రంగ సంస్థలు పెద్దయెత్తున అమ్మేందుకు సిద్ధమవుతున్నాయని అన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి ఇక డబ్బులు లేవని, పంటల బీమాకు కేటాయింపు తగ్గిందని అన్నారు. ఎరువుల సబ్సిడీ తగ్గించారని, దళిత, ఆదివాసీ స్కాలర్‌షిప్ పథకాలను తగ్గించారని పేర్కొన్నారు. సంక్షేమ పెన్షన్లలో ఎటువంటి పెరుగుదల లేదని శివదాసన్ అన్నారు. మంగళవారం బడ్జెట్ చర్చకు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమాధానం ఇస్తారు. బడ్జెట్ సమావేశాల మొదటి దశ గురువారం వరకు కొనసాగాల్సి ఉన్నప్పటికీ, మంగళవారం బడ్జెట్ సమాధానంతో ఇది ముగిసే అవకాశం ఉంది.

జనాభా లెక్కలు నిర్వహించాలి

● రాజ్యసభలో సోనియాగాంధీ డిమాండ్



జనాభా లెక్కలు వీలైనంత త్వరగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. రాజ్యసభలో సోమవారం ఆమె మాట్లాడుతూ.. దేశంలో దాదాపు 14 కోట్ల మంది ప్రజలు ఆహార భద్రతా చట్టం (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ) కింద ప్రయోజనాలను కోల్పోతున్నారని పేర్కొన్నారు. జనాభా గణనను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద లబ్ధిదారులను 2011 జనాభా లెక్కల ప్రకారం గుర్తిస్తున్నామని, తాజా జనాభా సంఖ్యల ప్రకారం కాదని అన్నారు. 2013 సెప్టెంబర్‌లో యుపిఎ ప్రవేశపెట్టిన ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ 140 కోట్ల భారతీయులకు ఆహార, పోషక భద్రతను నిర్ధారించే లక్ష్యంతో చేపట్టిన చర్యల్లో ఒక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ఆధారంగానే లబ్ధిదారుల కోటా ఇప్పటికీ నిర్ణయించబడుతుందని తెలిపారు. ఈ ఏడాది జనాభా గణన నిర్వహించే అవకాశం లేదని బడ్జెట్ కేటాయింపులు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. వెంటనే జనాభా లెక్కలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ శాఖల మధ్య

డేటా అనుసంధానం వేగవంతం

● వాట్సాప్ గవర్నెన్స్‌లో మరిన్ని సేవలు

● ఆర్‌టిజిఎస్ సమీక్షలో సిఎం చంద్రబాబు



ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వ శాఖల మధ్య డేటా అనుసంధాన ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు. సచివాలయంలో సోమవారం రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టిజిఎస్)పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. అన్ని శాఖల మధ్య డేటాను ఆర్‌టిజిఎస్‌తో అనుసంధానం చేసే పనుల్లో మరింత వేగం పెరగాలని సూచించారు. డేటా మొత్తం ఒకచోటకు చేర్చి డేటాలేక్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రభుత్వ సేవలు మరింత మెరుగ్గా అందించేందుకు వీలుంటుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్నాలజీ వంటి సాంకేతికతను ఉపయోగించుకుని డేటాను విశ్లేషించడం ద్వారా శాఖల పనితీరు మెరుగుపరచుకోవడానికి దోహదపడేలా ఆర్‌టిజిఎస్ సాంకేతిక సహకారం అందించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సులభంగా సేవలు అందించగలమని, ప్రస్తుతం అందిస్తున్న సేవలతో పాటు అదనంగా ఏమేమి సేవలు అందించగలమో పరిశీలించాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ వినియోగించేవారికి సాంకేతిక అవరోధాలు లేకుండా చూడాలన్నారు.

శాంతి భద్రతల పర్యవేక్షణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

శాంతి భద్రతల పర్యవేక్షణకు సిసి కెమెరాలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించుకోవాలని సిఎం పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 14,770 సిసి కెమెరాలు వినియోగంలో ఉన్నాయన్నారు. నేరస్తులను గుర్తించేందుకు సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నేరం జరిగిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ ఉన్నతాధికారికి అలర్ట్ మెసేజ్ వెళ్లి, నేరస్తులను పట్టుకునేందుకు సిసి కెమెరాలు సహాయపడేలా రూపకల్పన చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపైనా ముందుగానే నిఘా పెట్టి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌టిజిఎస్ సిఇఒ దినేష్‌కుమార్ మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను విస్తృతంగా వినియోగించుకోవడానికి గుగూల్ సంస్థ సహకారం అందిస్తోందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, సిఎం కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న, సమాచార, పౌరసంబంధాలశాఖ సంచాలకులు హిమాన్షుశుక్లా, జిఎస్‌డబ్ల్యుఎస్‌శాఖ డైరెక్టర్ శివప్రసాద్ పాల్గొన్నారు.

తప్పుదారి పట్టించే వాణిజ్య ప్రకటనలపై చర్యలేవీ ?

● ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్ సహా పలు రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులను ప్రశ్నించిన సుప్రీం

న్యూఢిల్లీ : ఆయుర్వేదిక్, సిద్ధ, యునానీ ఔషధాల గురించి చట్టవిరుద్ధమైన రీతిలో వాణిజ్య ప్రకటనలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమైనందుకు ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, జమ్ము కాశ్మీర్‌తో సహా పలు రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులను సోమవారం పిలిపించిన సుప్రీంకోర్టు వారిని మందలించింది. తమ ఆదేశాలను అమలు చేయడానికి వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని జస్టిస్ అభయ్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ పేర్కొంది. ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో వివరించడానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరు కావాల్సిందిగా బెంచ్ ఆయా రాష్ట్రాల ముఖ్య కార్యదర్శులను ఆదేశించింది. అమికస్ క్యూరీగా హాజరైన సీనియర్ న్యాయవాది షాదన్ ఫరాసత్ వాదనలు వినిపిస్తూ, చాలా రాష్ట్రాలు క్షమాపణలను ఆమోదించాయని, ఉల్లంఘించిన వారిని నిర్దోషులుగా విడుదల చేస్తూ చర్యలు తీసుకున్నాయని తెలిపారు. డ్రగ్స్ అండ్ కాస్మొటిక్స్ రూల్స్, 1945లోని 170వ నిబంధనను రాష్ట్రాలు సంపూర్ణంగా అమలు చేయడం ఆరంభిస్తే అమికస్ క్యూరీ చెప్పినట్లుగా ఆయుర్వేదం, సిద్ధం, యునాని ఔషధాల అక్రమ వాణిజ్య ప్రకటనల సమస్య గణనీయంగా పరిష్కరించబడుతుందని బెంచ్ పేర్కొంది. ఈ కోర్టు ఇందుకు సంబంధించి అనేక ఆదేశాలను జారీ చేసినా రాష్ట్రాలు వాటిని అమలు చేయడం లేదని బెంచ్ వ్యాఖ్యానించింది. 170వ నిబంధన అమలుపై స్పందనతో సహా అఫిడవిట్లు దాఖలు చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, గోవా, గుజరాత్, జమ్ముకాశ్మీర్‌లను సుప్రీం ఆదేశించింది. ఇందుకు ఈ నెలాఖరు వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపింది. మార్చి 7వ తేదీకి విచారణను వాయిదా వేసింది. తప్పుదారి పట్టించే వాణిజ్య ప్రకటనలు నిషేధించే 170వ నిబంధనను తొలగిస్తూ ఆయుష్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్‌పై గతేడాది ఆగస్టు 27న సుప్రీం స్టే విధించింది.

అపరంజి @ 88,500

బంగారం రూ.2,430 ప్రియం

న్యూఢిల్లీ : బంగారం ధర భగ్గుమంటోంది. పేద, సామాన్యులు కొనలేని స్థాయికి చేరింది. ఒక్క రోజులోనే రూ.2,430 పెరిగింది. మునుపెన్నడూ లేని స్థాయిలో 10 గ్రాములు అపరంజి రూ.88,000 మార్కును దాటేసింది. ట్రంప్ టారీఫ్ యుద్ధ భయాలు, రూపాయి పతనం పసిడి ధరలను ఎగిసిపడేలా చేస్తోన్నాయి. సోమవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.88,500గా పలికిందని ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. గత వారం ముగింపు నాటికి అపరంజి ధర రూ.86,070గా నమోదయ్యింది. కిలో వెండిపై రూ.1,000 పెరిగి రూ.97,500గా పలికింది. అపరంజి ఒక్క పూటలోనే రూ.2వేల పైగా పెరగడం ఆందోళనకరం. ప్రపంచ మార్కెట్‌లోనూ స్పాట్‌గోల్డ్ ఔన్స్ ధర రూ.2,900 డాలర్లను దాటేసింది. ఔన్స్ ధర 3,000కే చేరొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ పరిణమాలు, వరుసగా పడిపోతున్న రూపాయి విలువ బంగారం ధర పెరుగుదలకు కారణమని ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. అమెరికా దిగుమతి చేసుకునే అల్యూమినియం, స్టీల్‌పై 25 శాతం సుంకం విధిస్తామని అధ్యక్షుడు డొనల్డ్ ట్రంప్ పేర్కొనడంతో బంగారం ధర భగ్గుమంది. ట్రంప్ వాణిజ్య యుద్ధ భయాలతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే బంగారానికి డిమాండ్‌ను పెంచింది. టారిఫ్‌లు పెరిగితే ద్రవ్యోల్బణం పెరిగి, ఆర్థిక వృద్ధి మందగిస్తుందన్న భయాలు బంగారానికి డిమాండ్ పెంచుతున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

పేదలకు నీళ్లు లేవు.. నివాసాల్లేవు..

సైకిల్ ట్రాక్‌లు అవసరమా? : సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ: పేదలకు ఇళ్లు సమకూర్చేందుకు, శుద్ధమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వాల వద్ద డబ్బుల్లేవని, సైకిళ్ల కోసం ప్రత్యేకంగా ట్రాక్‌లు ఏర్పాటు చేయడం అవసరమా? అని సుప్రీంకోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది. దేశంలో సైకిళ్ల కోసం ప్రత్యేకంగా ట్రాక్‌లు ఏర్పాటు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై అత్యున్నత ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. అనేక రాష్ట్రాల్లో రోడ్లపై సైకిళ్ల కోసం ప్రత్యేక ట్రాక్‌లు ఉన్నాయని.. దేశవ్యాప్తంగా ఈ సౌకర్యాన్ని కల్పించాలంటూ ఒక వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. దీనిని పరిశీలించిన న్యాయస్థానం.. "ఒకసారి మురికివాడకు వెళ్లి చూడండి. వారి పరిస్థితి ఎలా ఉందో తెలుసుకోండి. కనీస సౌకర్యాలు ఉన్నాయో లేవో చూడండి. ప్రజలకు ఇళ్లు సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాల వద్ద డబ్బు లేదు. తాగేందుకు శుద్ధ జలాలు లేవు. అలాంటిది సైకిల్ ట్రాక్‌ల గురించి పగటి కలలు కంటున్నారు" అని జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం పిటిషనర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించింది. "మనం ఎలాంటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. వాటిపై ఒకసారి పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఉద్దేశాన్ని గుర్తు చేసుకోండి. తాగేందుకు సరైన నీటి సౌకర్యం లేదు. ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయి. కానీ, మీకు మాత్రం సైకిల్ ట్రాక్‌లు కావాలా..?" అంటూ సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

క్రిమినల్ కేసులుంటే ఉద్యోగాలకే అనర్హులు..

ప్రజాప్రతినిధులుగా ఎలా ఎన్నికవుతారు?

● సుప్రీం కోర్టు వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: 'క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరడానికే అనర్హులు, అలాంటిది ప్రజాప్రతినిధులుగా ఎలా అర్హులవుతారు ?' అని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టిన సందర్భంగా పై వ్యాఖ్యలు చేసింది. ఒకసారి దోషులుగా తేలిన తర్వాత, మళ్లీ వారు పార్లమెంట్‌కు, శాసనసభలకు ఎలా తిరిగివస్తారు ? ఇందులో పరస్పర విరుద్ధ ప్రయోజనాలు వున్నట్లు కనిపిస్తోందని జస్టిస్ దీపంకర్ దత్తా వ్యాఖ్యానించారు. ప్రజాప్రతినిధులపై నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కూడా కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులున్నాయని, కొన్నిచోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవని తెలిపారు. నిందితులు ఏళ్ల తరబడి విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం ఈ జాప్యానికి మరో కారణమని నివేదికలో పేర్కొన్నారు. నేరస్తులను ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకునే విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అందుకు అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని సూచించింది. సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని రాష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. అనంతరం కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 4వ తేదీకి వాయిదా వేసింది.

బర్డ్ ఫ్లూతోనే కోళ్లు మృత్యువాత

కానూరు అగ్రహారంలో రెడ్ జోన్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కోళ్ల మృత్యువాతకు బర్డ్‌ఫ్లూ వైరస్ కారణమని ధ్రువీకరణ అయ్యింది. తూర్పు గోదావరి జిల్లాలో 15 రోజులుగా అంతుచిక్కని వ్యాధితో కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. కోళ్ల నమూనాలను పూణేలో ల్యాబ్‌కు పంపించారు. ఈ వైరస్ బర్డ్ ఫ్లూగా నిర్ధారిస్తూ ల్యాబ్ నివేదికను సోమవారం పంపించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యింది. తూర్పు గోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు అగ్రహారంలోని గుర్తించిన పౌల్ట్రీకి ఒక కిలో మీటర్ పరిధిలో రెడ్ జోన్‌గా, మరో పది కిలో మీటర్ల వరకూ సర్వేలైన్స్ జోన్‌గా ప్రకటించారు. జిల్లాలో అనపర్తి, బిక్కవోలు, పెరవలి, ఉండ్రాజవరం, రాజానగరం, రంగంపేట మండలాల్లో అధికంగా పౌల్ట్రీలు ఉన్నాయి. గతేడాది డిసెంబరు నుంచి వైరస్ కారణంగా కోళ్లు మృత్యువాత పడుతున్నాయి. ఇటీవల 15 రోజులుగా సమస్య తీవ్ర రూపం దాల్చింది. జిల్లాలోని పౌల్ట్రీల్లో 2.13 కోట్ల కోళ్లు ఉంటే రోజుకు 80 లక్షల గుడ్లు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రస్తుతం రోజుకు 60 లక్షల నుంచి 65 లక్షల గుడ్లు వస్తున్నాయి. గతంలో బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం రాష్ట్రాలకు 20 లారీల గుడ్లు ఎగుమతి అయ్యేవి. ప్రస్తుతం 10 నుంచి 12 లారీలు మాత్రమే ఎగుమతి అవుతున్నాయి. బర్డ్ ఫ్లూగా నిర్ధారణ కావడంతో వైరస్ ప్రబలకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తూర్పుగోదావరి పశుసంవర్థక శాఖ జెడి శ్రీనివాసరావు తెలిపారు.

పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యేందుకు

ఇంజినీర్ రషీద్‌కు పెరోల్

న్యూఢిల్లీ : జైలు శిక్ష అనుభవిస్తున్న జమ్ముకాశ్మీర్ ఎంపి అబ్దుల్ రషీద్ షేక్ అలియాస్ ఇంజనీర్ రషీద్‌కు ఢిల్లీ హైకోర్టు సోమవారం రెండో రోజుల పెరోల్ మంజారు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం కోసం ఈ నెల 11, 13 తేదీల్లో ఈ పెరోల్ మంజారు చేసింది. జమ్ముకాశ్మీర్‌లో ఏర్పాటువాదులకు, తీవ్రవాద గ్రూపులకు నిధులు సమకూర్చారనే కేసులో బారాముల్లా స్థానం ఎంపి రషీద్ జైలు శిక్ష అనుభవిస్తున్నారు. ఎన్ఐఎ కోర్టులో బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురికావడంతో హైకోర్టును రషీద్ ఆశ్రయించారు. హైకోర్టు తాత్కాలిక ఉపశమనంగా కస్టడీ పెరోల్‌ను మంజారు చేసింది. పార్లమెంట్ సమావేశాలకు ఒక సభ్యుడు పెరోల్ మీద హాజరుకావడం ఇదే మొదటిసారి కాదు. 2009లో పప్పు యాదవ్ కూడా పెరోల్ మీద పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు.

దలాల్ స్ట్రీట్‌కు ట్రంప్ టారిఫ్ సెగ

● సెన్సెక్స్ 548 పాయింట్ల పతనం

● రూ.6 లక్షల కోట్ల సంపద ఆవిరి

ముంబయి : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజా టారిఫ్ హెచ్చరికలు భారత మార్కెట్లను మరింత ఒత్తిడికి గురి చేశాయి. దీనికి తోడు ఎఫ్ఐఐలు తరలిపోవడం, రూపాయిపై ఒత్తిడి నేపథ్యంలో సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 548 పాయింట్లు లేదా 0.70 శాతం క్షీణించి 77,312కు పరిమితమయ్యింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 178 పాయింట్లు లేదా 0.76 శాతం కోల్పోయి 23,382 వద్ద ముగిసింది. దీంతో వరుసగా నాలుగో సెషన్‌లోనూ దలాల్ స్ట్రీట్ నష్టాలు చవి చూసినట్లయ్యింది. మోడీ సర్కార్ ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్, ఢిల్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు మార్కెట్లలో విశ్వాసాన్ని నింపలేకపోవడం విశేషం. సోమవారం సెషన్‌లో బ్లూ చిప్ స్టాక్స్ బ్యాంకింగ్, మెటల్, ఆయిల్ షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. 'అమెరికా టారిఫ్ ముప్పు ఇన్వెస్టర్లు, మార్కెట్ల సెంటిమెంట్‌పై ప్రభావం చూపింది. రిస్క్ అసెట్స్‌లో పెట్టుబడులు పెట్టడం కంటే సురక్షిత పెట్టుబడి మార్గం బంగారంలో పెట్టుబడులకు ఇన్వెస్టర్లు ప్రాధాన్యం ఇస్తున్నారు' అని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ పేర్కొన్నారు. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.6 లక్షల కోట్లు ఆవిరి కావడంతో రూ.418 లక్షల కోట్ల వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, జొమాటో, టైటాన్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు అధిక నష్టాలు చవి చూశాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, ఐసిఐసిఐ బ్యాంక్, టెక్ మహీంద్రా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. దేశీయ మార్కెట్‌లో విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. అమెరికన్ డాలర్ బలపడడం, అక్కడి పదేళ్ల బాండ్ల రాబడులు 4.4 శాతం పైనే ఉండటంతో ఎఫ్ఐఐలు తరలిపోతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.



పిడిఎఫ్ ప్రజలపక్షం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే శాసనమండలిలో నిలదీశామని వివరించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మండలిలో ఉండబట్టే గత ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు రాజదానుల బిల్లును ఓడించామన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇంగ్లీష్ మీడియం విద్య బిల్లును తాము వ్యతిరేకించడం వల్లే వీగిపోయిందని గుర్తు చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల మనుగడ మరింత దిగజారిందన్నారు. 15 వేల ప్రభుత్వ పాఠశాలలు రద్దు కాబోతున్నాయని తెలిపారు. ఉంటే ఆదర్శ పాఠశాలల ఉండాలి లేదా సింగిల్ టీచర్లతో అనాథ పాఠశాలలే ఉంటాలనే ప్రభుత్వ ధోరణి ఉందని వివరించారు. గత ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రావడానికి మూడేళ్లు పడితే, టిడిపి కూటమి ప్రభుత్వంపై ఎనిమిది నెలలకే వ్యతిరేకత వచ్చిందన్నారు. రాష్ట్రం చాలా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న నేపథ్యంలో మండలిలో లక్ష్మణరావు లాంటి నిజాయితీపరుడైన ఎమ్మెల్సీ అవసరం ఎంతైనా ఉందన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాన ప్రతిపక్షం ఉన్నా, లేకున్నా ప్రజల తరపున పోరాడడానికి నైతిక విలువలతో కట్టుబడి పని చేసే కెఎస్.లక్ష్మణరావు లాంటి వ్యక్తులు అవసరమన్నారు. ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి ఎమ్మెల్యేలు శాసనసభకు వెళ్లడం లేదని, అధికార పక్షం ఏకపక్షంగా తీర్మానాలు చేసుకుంటోందని, ఇలాంటి సమయంలో ప్రజల కోసం మాట్లాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీల గెలుపు ఎంతో అవసరమని తెలిపారు. గత ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులను తీవ్రంగా ఇబ్బంది పెట్టిందని, వైసిపిపై కోపంతో టిడిపి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, అయితే, ఈ ప్రభుత్వం కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ శాసనమండలిలో ప్రజాసమస్యలపై మాట్లాడే కెఎస్.లక్ష్మణరావు లాంటి నేతలు అవసరమన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో తనకు ఊహించని ఆదరణ ఉందని తెలిపారు. రాజ్యాంగ నిర్మాతలు పట్టభద్రులు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా మండలిలో కొన్ని స్థానాలు కేటాయిస్తే, వీటికి రాజకీయ పార్టీలు పోటీ చేయడం వల్ల ప్రజలకు మేలు జరగదన్నారు. మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కె.రాములు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టి, ఐలు రాష్ట్ర నాయకులు నర్రా శ్రీనివాసరావు, రమేష్, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు నాగయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావమ్మ, ధనలక్ష్మి, కుమార్, స్వాతి, యుటిఎఫ్ నాయకులు తదితరులు ప్రసంగించారు.

బ్రిటన్‌లో ఇమ్మిగ్రెంట్లపై దాడులు

● 609మంది అరెస్టు

● గతేడాదితో పోలిస్తే 48శాతం పెరిగాయన్న ప్రభుత్వం

లండన్ : అమెరికాలో మాదిరిగా బ్రిటన్‌లో కూడా చట్టవిరుద్ధంగా నివసిస్తూ, పనిచేస్తున్న వారిపై బ్రిటన్ ప్రభుత్వం కొరడా ఝుళిపిస్తోంది. దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ ఆకస్మిక ఆపరేషన్‌కు లక్ష్యాలుగా మారిన వాటిలో భారతీయ రెస్టారెంట్లు, నెయిల్ బార్‌లు, స్టోర్లు, కార్ వాష్‌లు వంటి సంస్థలు వున్నాయి. హోం కార్యదర్శి యెవెట్టె కూపర్ మాట్లాడుతూ, ఇమ్మిగ్రేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు రికార్డు స్థాయిలో 828 ప్రాంతాల్లో దాడులు జరిపాయని, 609మందిని అరెస్టు చేశారని తెలిపారు. గతేడాది జనవరితో పోల్చుకుంటే వీరి సంఖ్య 48శాతం పెరిగిందన్నారు. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఏకంగా 73శాతం పెరిగిందన్నారు. దాదాపు అన్ని రంగాల్లో ఇలా సరైన పత్రాలు లేకుండా చట్టవిరుద్ధంగా పనిచేస్తున్న వారు వున్నారని, జనవరిలో ప్రధానంగా రెస్టారెంట్లు, టేక్ అవేలు, కేఫ్‌లు వంటి వాటిల్లో ఇటువంటి వారు పనిచేశారని తెలిపారు. ఆహారం, డ్రింక్స్, పొగాకు పరిశ్రమల్లో ఈ తరహాలో పనిచేసేవారు వుంటారన్నారు. ఉత్తర ఇంగ్లండ్‌లోని హంబర్‌సైడ్‌లో భారతీయ రెస్టారెంట్‌ను సందర్శిస్తే అక్కడ 11మంది వున్నారని, వారిలో ఏడుగురిని అరెస్టు చేశామని చెప్పారు. మరో నలుగురిని నిర్బంధ శిబిరాలకు పంపామన్నారు. ఏ దేశంలోనైనా ఇమ్మిగ్రేషన్ నిబంధనలు గౌరవించాలని, పాటించాలని హోం శాఖ కార్యాలయం వ్యాఖ్యానించింది.

పెన్షన్ చట్టబద్ధమైన హక్కు

(మొదటిపేజీ తరువాయి)

వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను గుర్తించాలని, వాటిని భర్తీ చేసేందుకు ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం వికలాంగులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ మార్చ్‌లో సిపిఎం ఎంపిలు జాన్ బ్రిట్టాస్, శివదాసన్, ఎఎ రహీమ్, బికాస్ రంజన్ భట్టాచార్య, డిఎంకె ఎంపి తిరుచ్చి శివ, సిపిఐ ఎంపి పి సంతోష్ కుమార్, టిఎంసి ఎంపి మౌషన్ నూర్, ఎస్‌పి ఎంపి జావిద్ అలీ ఖాన్, ఎన్‌సిపి ఎంపి ఫౌజియా ఖాన్, కేరళ కాంగ్రెస్ ఎంపి జోస్ కె మణి, జెఎంఎం ఎంపి మహువా మాంఝీ, ఐయుఎంఎల్ ఎంపి హరీష్ బీరెన్, స్వతంత్ర ఎంపి అజిత్ కుమార్ భూయాన్ పాల్గొని సంఘీభావం తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల సమస్యలను పరిష్కరించకుంటే పార్లమెంట్‌లో ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఎంపిలు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి వర్కింగ్ ప్రెసిడెంట్ నంబు రాజన్, ఉపాధ్యక్షులు ఎం అడివయ్య, జాతీయ మాజీ అధ్యక్షులు క్రాంతి గంగూలీ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పిఆర్‌డి ఉపాధ్యక్షులు ఝాన్సీరాణి, శ్యామ్య గంగూలీ, కోశాధికారి చక్రవర్తి, సహాయ కార్యదర్శి రిషికేష్, కేంద్ర కమిటీ సభ్యులు కె వెంకట్, ఆర్ వెంకటేష్, జె రాజు పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే, ఇన్నేళ్ల మౌనమేల?

(మొదటిపేజీ తరువాయి)

న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఆయన అభ్యంతరాలు ఏమిటో అసెంబ్లీకి తెలియాల్సి వుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. అలా అయితే ఆమోదం తెలియజేయకుండా, రాష్ట్రపతి పరిశీలనకు పంపడం ద్వారా గవర్నర్ తన పరిధి దాటి వ్యవహరించారా? అని అటార్నీ జనరల్ వెంకటరమణి ప్రశ్నించారు. ఈ దశలో తమిళనాడు ప్రభుత్వం తరపున వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది ఎఎం సింఘ్వి మాట్లాడుతూ, బిల్లులను తొక్కిపెట్టడానికి గల కారణాలను గవర్నర్ ప్రభుత్వానికి తెలియజేయడమనేది సుపరిపాలన లక్షణమని అన్నారు. ఈ దశలో బెంచ్‌లోని మరో న్యాయమూర్తి జస్టిస్ మహదేవన్ మాట్లాడుతూ, గవర్నర్ నవంబరు 13న బిల్లులను వెనక్కి పంపిస్తే 18నే అసెంబ్లీ తిరిగి ఆమోదించిందని, అంటే ప్రభుత్వం ఎందుకు కేవలం ఐదురోజులే సమయం తీసుకుందని ప్రశ్నించారు. దానిపై సింఘ్వి స్పందిస్తూ, 200వ అధికరణ కింద రాజ్యాంగపరమైన భావనలో అసెంబ్లీకి సర్వాధికారాలు వున్నాయని, గవర్నర్‌కు లేవని చెప్పారు. గవర్నర్ కారణాలు చెప్పినా, చెప్పకపోయినా 200వ అధికరణ కింద నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరించాల్సిందేనని, అది తప్ప మరే ఇతర భాష్యం చెప్పినా అది రాజ్యాంగ ప్రాథమిక స్ఫూర్తికి విరుద్ధమవుతుందని సింఘ్వి పేర్కొన్నారు.

మీకోసం

కారం ఎక్కువ కాలం తాజాగా ఉండాలంటే అందులో ఇంగువ కలుపుకోవాలి.

జీవన సౌరభం

లక్ష్యాన్ని సాధించలేని జ్ఞానం నిరుపయోగమైనది.

పిల్లి - ఎలుక

చెరువు పక్క చెట్టున్నది
చెట్టు కింద బొరియున్నది .
ఆ చిన్న కన్నమందు
చిట్టెలుక నివాసముంది.

చుట్టు పక్క దొరికేటి
ఆహారం తింటుందది.
చెరువులో నీరు తాగి
హాయిగా బతుకుతోంది!

యాడ నుంచి వచ్చిందో
గండుపిల్లి మ్యావ్ మంది
చిన్న ఎలుక చిట్టి గుండె
దడ దడమని కొట్టుకుంది!

"చక్కగా బతుకుతుంటే
నాకేటి ఈ పిల్లి బాధ.
చూసిందంటే చాలు
ఆహారం అవుతాను కదా!"

ఎదురుపడ్డ పిల్లినికని
కంట నీరు పెట్టుకుని
ఒక్కమారు నా బాధను
వినమని ప్రార్థించింది.

"ఓ పిల్లీ, నా మొర విను
నేను నీకు ఆహారం
బలవంతులు బలహీనుల
కొట్టుట ఆటవిక న్యాయం.

నన్ను నువ్వు తిన్నగాని
నీ ఆకలి తీరదు సరి.
ఊరిలో పాలో, పెరుగో
దొరుకుతుంది నీకు మరి.

నన్నుమాత్రం విడిచి పెట్టు
అల్పజీవిని నీ ముందు
ఎవరి జోలికి పోక
బతికే చిరు ముషికాన్ని."

అప్పుడే అటుగా వచ్చెను
ఆకలితో పెద్ద కుక్క
మ్యావ్ మ్యావ్ అన్న పిల్లి
వెంటబడెను మరిచూడక.

"అమ్మబాబోయ్ ఇదెక్కడిది
దొరికితే వదలదు మరి.
పీక కొరికి ఆరగించు
పారిపోవు టొకటె దారి."

అనుకుంటూ పరుగుతీసే
ఆ నల్లని బిడాలము
దాన్ని చూసి వెంటబడెను
భౌభౌ అంటూ శునకము.

పిల్లి ముందు పరుగు పెట్ట
కుక్క దాన్ని తరము చుండె
ఇంతవరకు ఎలుక కూడా
ఇలా బాధ పడెను కదా!

"ప్రాణమన్న ఎవరికైనా
తీపన్నది లేకుండున,
తెలిసి కూడా చిరు జీవుల
చంపుట ఏ తప్పు కదా!"

అని ఆ పిల్లి తలచే
అప్పుడే ఎలుక పిలిచే
పిల్లి మామా ఇటుగా రా
ఇక్కడ దాగుందువులే.

శత్రు భేదమును మరచి
పిల్లికి దారి చూపి
చెట్టు తొర్రలోన దాచే
చిన్నారి చిట్టి ఎలుక.

నల్ల పిల్లి కానరాక
విసుగెత్తిన వీధి కుక్క
ఆహారం పోయిననుచు
ఉరిలోకి సాగిపోయే.

శత్రువుకైన సహాయం
చేసే నీ మంచి చూసా!
ఇకపై నీ వైపు రాను
అంటు పిల్లి వెడలిపోయే!

- కూచిమంచి నాగేంద్ర,
91821 27880.

నేను గీసిన బొమ్మ

ఆరిపాక సూర్య ప్రకాష్,
2వ తరగతి,
ఎంపిపిఎస్,
గొంపవానిపాలెం,
కె. కోటపాడు మండలం,
అనకాపల్లి జిల్లా.

తేడాలు గుర్తించండి

పిల్లలూ! ఈ చిత్రంలో ఆరు తేడాలు ఉన్నాయి. అవి ఏమిటో గుర్తించండి.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఆత్మ విశ్వాసంతో సాగితే అంతా మంచే ..!

ప్రపంచంలో ఎవ్వరికైనా రోజులో ఉండేది 24 గంటల సమయమే! కొందరు ఆ సమయాన్నే ప్రణాళికా బద్ధంగా ఉపయోగించుకొని, అనుకున్నవి సాధిస్తారు. మరికొందరు అలసత్వం, అశ్రద్ధ వల్ల కెరీర్‌గానీ, ఇతరత్రా వృత్తులు, ఉద్యోగాల్లో వెనుకబడి ఉంటారు. ఇతరత్రా కారణాలేమైనా ఆత్మవిశ్వాసం లేకపోవటం కూడా ఎంచుకున్న రంగంలో వెనుకబడిపోవటానికి ఒక కారణం. ఇదిగో.. ఇలా సాగితే మంచి ఫలితాలు సాధించవొచ్చు.

ఆత్మవిశ్వాసం ... సాధించగలమన్న నమ్మకాన్ని ఇస్తుది. ముందుకు నడిచేలా దన్నుగా నిలుస్తుంది. వ్యక్తిగత విషయాల్లోనూ, వృత్తిలోనూ ఆత్మవిశ్వాసంతో తీసుకునే నిర్ణయాలు, చేసే పనుల్లో మంచి ఫలితాలు వస్తాయి. ఆత్మవిశ్వాసం ఉన్నప్పుడే ఇతరులతో సత్సంబంధాలు కొనసాగించగలరు. కొత్త విషయాలను నేర్చుకోవటానికి, సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండగలరు. కానీ, కొంతమంది ఎలాంటి ప్రయత్నమూ చేయకుండానే ముందుగానే బెంబేలెత్తిపోతుంటారు. దాంతో, పనిని సరిగా చేయలేకపోతారు. మరి అలాంటి వారు ఆత్మవిశ్వాసం పెంచుకోవటానికి కొన్ని మార్గాలు, పద్ధతులు ఉన్నాయి.

ఫెయిల్యూర్‌ను ఆహ్వానించండి : ఆటల్లోనూ, జీవితంలోనూ గెలుపు, ఓటములు సహజం. గెలుపు వచ్చినప్పుడు ఆడంబరాలకు పోయి, ఓటమి వచ్చినప్పుడు కృంగిపోతే జీవితంలో నైరాశ్యం ఏర్పడుతుంది. అందుకే గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి. ఓటమికి కారణాలను విశ్లేషించుకోవాలి. వాటిని పునరావృతం కాకుండా ముందుకు సాగితే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చు.

నైపుణ్యం పెంచుకోవాలి : ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యాలను పెంచుకోవటానికి ప్రయత్నించాలి. ఉన్న సామర్థ్యాలకు పదును పెట్టుకోవటం, టెక్నాలజీ పరంగా వస్తున్న సరికొత్త అంశాలను నేర్చుకోవటం ద్వారా సామర్థ్యాలను పెంచుకోవాలి. గతంలో ఉన్న స్కిల్స్‌ను అప్‌డేట్ చేసుకోవటం ద్వారా కొత్త నైపుణ్యాలు అలవడతాయి.

ఆత్మవిశ్వాసంతో ఉండాలి : చిన్న చిన్న విషయాలకు కూడా భయపడితే జీవితంలో ఎదగటం కష్టం. ఏదైనా పని లేదా ప్రాజెక్టుకి మిమ్మల్ని నాయకత్వం వహించమని అడిగినప్పుడు ధైర్యంగా ముందుకెళ్లాలి. ఆచితూచి మసలటం అవసరమే! కానీ, భయపడి బాధ్యతలు స్వీకరించకపోవటం ఎదగటానికి అడ్డంకి అవుతుంది. భయం కొంతమేరకు ఉండటం అనేది సామర్థ్యాన్ని పెంచుకోవటానికి కొంతవరకూ దోహదపడుతుంది. వరుస ఫెయిల్యూర్స్ ఉన్నా మనపై మనకు విశ్వాసం ఉండదు. ఒక్కసారి మనలో విశ్వాసం పెరిగితే చేయలేమన్న భావన తుడిచిపెట్టుకుపోతుంది.

ఆశావక దృక్పథం అవసరం : మనపై మనకు ముందుగా నమ్మకం ఉడాలి. ప్రతి దానికీ ఇది చేయగలనా? లేదా? అనే అనుమానం, భయం, ఆందోళన వంటివి మనల్ని వెనక్కి నెట్టేస్తాయి. నేను చేయగలను. చేస్తాను అనే ఆశావహ దృక్పథంతో ఉంటే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. భయాల స్థానంలో చేయాలన్న ఆశ, ఆనందం, సానుకూలతలను నింపితే మీలో కాన్ఫిడెన్స్ పెరుగుతుంది.

మార్చుకుంటేనే విజయం : ముందుగా అపనమ్మకం వీడాలి. అందరం ఏదో ఒక సందర్భంలో తప్పులు చేస్తుంటాం. అలా చేయటం వల్లే చాలా విషయాలను నేర్చుకోగలుగుతాం. కొన్ని మార్చుకోలేని వాటిని అంగీకరించి వాటిని ఎలా పాజిటివ్‌గా మార్చుకుంటే సక్సెస్‌ను అందుకోగలం. తెలిసిన లోపాలను సమీక్షించుకుని ముందుకు సాగితే విజయాన్ని సాధించగలం.



పోలిక వద్దు : ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రతిభ దాగే ఉంటుంది. ఎవరి ప్రత్యేకత వారిది. ఉన్న ప్రతిభకు మరింత పదును పెట్టడం ద్వారా మనం పనిచేసే రంగంలో నిపుణత సాధించొచ్చు. మనల్ని మనం పూర్తిగా, మరింత లోతుగా అర్థం చేసుకోవాలి. అప్పుడే మన బలాలు, బలహీనతలు, కలలు, అవసరాలు, కోరికలు, లక్ష్యాలన్నీ తెలుస్తాయి. ఇతరుల్లో మంచిని మాత్రమే తీసుకుని చెడును వదిలేయాలి. ప్రతి విషయానికి ఇతరులతో పోల్చుకోవటం మంచిది కాదు.

సామాజిక స్పృహ ఉండాలి : ఎవ్వరికి వారే తమ వ్యక్తిగత జీవితం, అభివృద్ధి గురించి ఆలోచించటం మాని కొంతమేరకైనా సామాజిక అంశాలపై దృష్టి సారించాలి. తద్వారా పౌరుడిగా తన బాధ్యతను నెరవేర్చిన వారం అవుతాం. మన వృత్తి, ఉద్యోగం, వ్యాపారం ఇలా ఏ రంగంలో ఉంటే ఆ రంగంలో తన బాధ్యతను నెరవేరుస్తూ సమాజం పట్ల బాధ్యత ఉండటం ఎంతైనా మంచిది.

విజయాలను రాయండి : ఊరకే కబుర్లతో కాలక్షేపం చేయకుండా, సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా ప్రతిఒక్కరూ తమ పట్ల కొంత అవగాహన పెంపొందించుకోవాలి. ఉదయం నిద్ర లేచిన దగ్గర నుంచి ఆనందంగా ఉండాలి. ఇప్పటివరకూ సాధించిన విజయాలను ఒక చోట రాసుకోవటం మేలు. దీనివల్ల సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెరుగుతుందని కొన్ని సైన్స్ పరిశోధనల్లో వెల్లడైంది. మీరు బాధలో ఉన్నప్పుడు ఇలా సాధించినవి చదువుతూ ఉండండి.

లక్ష్యాల సాధనపై గురి : ప్రతి ఒక్కరూ తాము ఎంచుకున్న లక్ష్యాల సాధనకు ప్రణాళికా బద్ధమైన కృషి చేయాలి. నిరంతర శ్రమ, లక్ష్యసాధనకు అవసరమైన ప్రయత్నాలు లక్ష్యం చేరే వరకూ కొనసాగించాలి. ప్రయత్నం లేకుండా విజయం రాదు. లక్ష్యం పెద్దదని భావించకుండా నిరంతర ప్రయత్నంతో దానిని సాధించొచ్చు.

మంచి అలవాట్లూ ముఖ్యమే : ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే అనారోగ్యం పాలవ్వకుండా ఉంటాం. మంచి నిద్ర కూడా శరీరాన్ని అలసట నుంచి కాపాడుతుంది. వ్యాయామం శరీరం పటిష్టంగా, చురుగ్గా ఉండటానికి దోహదపడుతుంది. రోజంతా హడ్రీ బడ్రీగా గడపటం కంటే కాస్త ప్రశాంతంగా కొద్ది సమయమైనా గడిపేలా చూసుకోవాలి. అస్తమానం సోషల్ మీడియాలో ఉండకుండా కంటికి ప్రశాంతత ఇవ్వాలి. నిద్రకు ఉపక్రమించేముందు ఎలాంటి ఒత్తిడి, టెన్షన్లు లేకుండా చూసుకోవాలి.

మంచి స్నేహితులు ఉండాలి : సానుకూల దృక్పథంతోనూ, మన మంచి కోరే వారితోనూ స్నేహం ఉపయోగం. వారి స్ఫూర్తిదాయకమైన మాటలు, చర్యలు మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయి. ఎవరైనా చెడువైపు లాగాలని ప్రయత్నిస్తే వారితో స్నేహానికి గుడ్‌బై చెప్పేయండి.

- రమేష్‌బాబు చారుగుండ్ల
వ్యక్తిత్వ వికాస నిపుణులు,
విజయవాడ,
98495 42456.

ఆదుకున్న రహానె

- భారీ ఆధిక్యత దిశగా ముంబయి
- హోరాహోరీగా రంజీట్రోఫీ క్వార్టర్‌ఫైనల్స్

కోల్‌కతా: ఈడెన్ గార్డెన్స్ వేదికగా ముంబయి-హర్యానా జట్ల మధ్య జరుగుతున్న రంజీట్రోఫీ క్వార్టర్‌ఫైనల్ హోరాహోరీగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 315పరుగులు చేయగా.. హర్యానా జట్టు 301 పరుగులకే కుప్పకూలింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబయి జట్టు మూడోరోజు ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 278పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్యా రహానె(88నాటౌట్; సూర్యకుమార్(70), దూబే(30నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించారు. హర్యానా బౌలర్లు టంక్రాల్‌కు రెండు, సుమిత్, జయంత్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ముంబయి జట్టు ఇప్పటికే 292పరుగుల ఆధిక్యతను సంపాదించింది.

మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌లో జమ్ము-కాశ్మీర్, కేరళ జట్ల మధ్య జరుగుతున్న మరో క్వార్టర్స్‌లో జమ్ము జట్టు 179పరుగుల ఆధిక్యతను సంపాదించింది. తొలి ఇన్నింగ్స్‌లో జమ్ము 280పరుగులు చేయగా.. కేరళ 281పరుగులు చేసి ఒక్క పరుగు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యతను సంపాదించింది. మూడోరోజు ఆట ముగిసే సరికి జమ్ము కెప్టెన్ పరాగ్ డోగ్రా(73), కన్హయ్య(42) క్రీజ్‌లో ఉన్నారు.

రాజ్‌కోట్ వేదికగా సౌరాష్ట్ర-గుజరాత్ జట్ల మధ్య జరుగుతున్న మరో క్వార్టర్‌ఫైనల్లో గుజరాత్ జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. ఆ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 511 పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేయగా.. అంతకుముందు సౌరాష్ట్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 216పరుగులకే పరిమితమైంది. మూడోరోజు ఆట ముగిసే సమయానికి సౌరాష్ట్ర జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 33పరుగులు చేసింది. క్రీజ్‌లో హర్విక్(18), చిరాగ్ జాని(11) ఉన్నారు.

నాగ్‌పూర్ వేదికగా తమిళనాడుతో జరుగుతున్న మరో క్వార్టర్‌ఫైనల్లో విదర్భ జట్టు పట్టు బిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 128పరుగుల ఆధిక్యతను సంపాదించిన విదర్భ జట్టు సోమవారం మూడోరోజు ఆట ముగిసే సమయానికి 5వికెట్ల నష్టానికి 169పరుగులు చేసింది. దీంతో ఆ జట్టు ఇప్పటికే 297పరుగుల భారీ ఆధిక్యతను సంపాదించి పట్టు బిగిస్తోంది.

విలియమ్సన్ సెంచరీ

అరంగేట్రం వన్డేలో శతకంతో బ్రిట్జ్‌కే రికార్డు పుటల్లోకి
ట్రయాంగులర్ సిరీస్ ఫైనల్‌కు న్యూజిలాండ్

బ్రీట్జ్‌కే (150 పరుగులు)

లాహోర్: ట్రయాంగులర్ సిరీస్ ఫైనల్లోకి న్యూజిలాండ్ జట్టు దూసుకెళ్లింది. సోమవారం జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టు ఆరు వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాను చిత్తుచేసింది. టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ స్నాంటర్ తొలుత దక్షిణాఫ్రికాను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. దక్షిణాఫ్రికా అరంగేట్రం ఆటగాడు బ్రీట్జ్‌కే (150; 148బంతుల్లో 11ఫోర్లు, 5సిక్సర్లు) రాణించడంతో ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 304పరుగుల భారీస్కోర్ చేసింది. ఆ లక్ష్యాన్ని న్యూజిలాండ్ జట్టు సీనియర్ బ్యాటర్ కేన్ విలియమ్సన్(133నాటౌట్; 113బంతుల్లో 13ఫోర్లు, 2సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌కి తోడు కాన్వే(97) రాణించడంతో 48.4ఓవర్లలో కేవలం 4వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీంతో వరుసగా రెండో గెలుపుతో న్యూజిలాండ్ జట్టు ట్రయాంగులర్ సిరీస్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ కేన్ విలియమ్సన్‌కు దక్కింది. దక్షిణాఫ్రికా-పాకిస్తాన్ జట్ల మధ్య బుధవారం జరిగే చివరి లీగ్ మ్యాచ్ విజేత ఫైనల్‌కు చేరనుంది.

దక్షిణాఫ్రికా బ్యాటర్ బ్రిట్జ్‌కే ప్రపంచ రికార్డు

దక్షిణాఫ్రికా బ్యాటర్ మాథ్యూ బ్రీట్జ్‌కే అరంగేట్రం చేశాడు. 26ఏళ్ల బ్రీట్జ్‌కే అరంగేట్రం వన్డేలోనే 150 పరుగులు కొట్టిన తొలి బ్యాటర్‌గా రికార్డుపుటల్లో కెక్కాడు. ఈ క్రమంలో డెస్మండ్ హేన్స్(వెస్టిండీస్) 148పరుగులు పేరిట ఉన్న రికార్డును తుడిచేశాడు. ట్రయాంగులర్ సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో సోమవారం జరిగిన వన్డేలో బ్రీట్జ్‌కే ఈ ఫీట్‌ను సాధించాడు. ఐపిఎల్ 2025 సీజన్‌లో బ్రీట్జ్‌కే లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ తరఫున ఆడనున్నాడు. అతడిని ఎల్‌ఎస్‌జీ రూ.75 లక్షలకు కొనుగోలు చేసింది.

వన్డేల్లో అరంగేట్రంలోనే అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లు

1. మాథ్యూ బ్రీట్జ్‌కే (సౌతాఫ్రికా)- 150: న్యూజిలాండ్‌పై 2025
2. డెస్మండ్ హేన్స్ (వెస్టిండీస్)-148: ఆస్ట్రేలియాపై 1978
3. రెహ్మనుల్లా గుర్బాజ్ (అఫ్ఘనిస్థాన్)-127: ఐర్లాండ్‌పై 2021

జావెలిన్ త్రోలో జ్యోతి, కరిష్మాకు స్వర్ణాలు

38వ జాతీయ క్రీడలు

డెహ్రాడూన్: మహిళల జావెలిన్ త్రోలో జ్యోతి రాకేశ్(హర్యానా), కరిష్మా ఎస్. సానిల్(కర్ణాటక) అద్భుత ప్రదర్శనలతో అదరగొట్టారు. వీరిద్దరూ 55.55మీ. జావెలిన్ విసిరి స్వర్ణ పతకాలను చేజిక్కించుకున్నారు. ఒకే విభాగంలో ఇద్దరికీ స్వర్ణ పతకాలు దక్కడం ఇదే తొలిసారి. ఇక కర్ణాటకకు చెందిన రమ్యశ్రీ జైన్ 54.54 కాంస్య పతకాన్ని చేజిక్కించుకుంది. ఆదివారం జరిగిన 110హర్డిల్స్ ఫైనల్లో తేజాస్ అశోక్ స్వర్ణ పతకాన్ని చేజిక్కించుకోగా.. 100మీ. హర్డిల్స్ ఫైనల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జ్యోతి యర్రాజి 13.10సెకన్లలో గమ్యానికి చేరి బంగారు పతకాన్ని చేజిక్కించుకుంది.

పతకాల పట్టిక

రాష్ట్రం	స్వ	ర	కా	మొ
1. సర్వీసెస్	45	18	17	80
2. మహారాష్ట్ర	33	46	48	127
3. కర్ణాటక	32	15	19	66
4. హర్యానా	24	33	35	92
5. మధ్యప్రదేశ్	24	16	18	58
6. తమిళనాడు	19	23	23	65
7. మణిపూర్	12	13	16	41
8. ఉత్తరాఖండ్	12	12	14	38
9. ఢిల్లీ	11	12	21	44
10. కేరళ	12	12	19	43
19. ఆంధ్రప్రదేశ్	**5**	**1**	**6**	**12**
29. తెలంగాణ	**1**	**2**	**6**	**9**



Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68